ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002

# జనంసాక్షి

www.janamsakshi.org

మంగళవారం 10.09.2024 | సంపుటి : 11 సంచిక : 61 | పేజీలు : 12 వెల: రూ. 4/-

RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్

## నిందితుల తొలిలక్ష్యం భాజపా కార్యాలయమే

**రామేశ్వరం కేఫ్‌లో ఘటనలో ఎన్‌ఐఏ తొలి ఛార్జిషీట్**

ఢిల్లీ(జనంసాక్షి): బెంగళూరులోని రామేశ్వరం కేఫ్‌లో బాంబు పేలుడు ఘటనపై ఎన్‌ఐఏ ఛార్జిషీట్‌లో సంచలన విషయాలు వెల్లడయ్యాయి. నలుగురిని నిందితులుగా పేర్కొన్న ఎన్‌ఐఏ.. ఈ ముష్కరుల తొలి టార్గెట్ బెంగళూరులోని మల్లేశ్వరంలో ఉన్న

మిగతా 2లో..




## త్వరలో అదానీ ట్రిలియనీర్

- 2028లో ఘనత అందుకోనున్న భారత కుబేరుడు
- అందరకన్నా ముందు మస్క్..

ఢిల్లీ(జనంసాక్షి): ప్రపంచంలో ఎంతోమంది కుబేరులు ఉన్నా అందరూ ప్రస్తుతానికి బిలియనీర్లే తప్ప

మిగతా 7లో..



**నేతన్నలకు శుభవార్త..**




# రూ.30కోట్ల రుణమాఫీ

## తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు

- వారు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా వెసులుబాటు
- ఇన్‌స్టిట్యూట్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు
- నాంపల్లిలో ఐఐహెచ్‌టీని ప్రారంభించిన ముఖ్యమంత్రి

హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణ విద్యార్థులకు హ్యాండ్లూమ్ కోర్సులు అందుబాటులోకి వచ్చాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. సోమవారం నాంపల్లిలో ఐఐహెచ్‌టీ ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ని వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐఐహెచ్‌టీని ప్రారంభించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ విద్యార్థులు ఏపీ, ఒడిశా రాష్ట్రాలకు వెళ్లి హ్యాండ్లూమ్ కోర్సులు చదవాల్సి వస్తోందని అన్నారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్‌తో మాట్లాడి ఐఐహెచ్‌టీకి అనుమతులు తెచ్చుకున్నామని ఈ సందర్భంగా వెల్లడించారు.

మిగతా 2లో..




## త్వరితగతిన గ్రీన్‌ఫార్మాసిటీ

**పనులు వేగవంతం చేయాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం**

హైదరాబాద్(జనంసాక్షి): హైదరాబాద్ శివార్లలో గ్రీన్ ఫార్మా సిటీ అభివృద్ధిని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు గ్రీన్ ఫార్మా సిటీ ప్రణాళికలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, పరిశ్రమల శాఖ ముఖ్య కార్యదర్శి జయేష్ రంజన్, టీజీఐఐసీ ఎండీ విష్ణువర్ధన్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, సీఎం ముఖ్య కార్యదర్శి శేషాద్రి, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా

మిగతా 2లో..

**వరదల్లో ఇళ్లు కోల్పోయిన వారికి**

# ఇందిరమ్మ ఇళ్లు

## నష్టపోయిన వారికి రూ.16500

**రేపు రాష్ట్రానికి రానున్న కేంద్ర బృందం**

- వరద నష్టంపై అంచనా వేయనున్న అధికారులు
- మృతుల కుటుంబానికి ఇంటితో పాటు రూ. 5 లక్షలు
- ముంపునకు గురైన ప్రతి ఎకరానికి రూ. 10 వేలు
- తడిచిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం
- చివరి బాధితుని వరకు సహాయం అందిస్తాం
- యుద్ధప్రతిపాదికన రహదారుల మరమ్మతులు
- డాక్యుమెంట్స్ కొట్టుకుపోయాయని ఆందోళనవద్దు
- పోలీసు స్టేషన్లో ఫిర్యాదుల కోసం ప్రత్యేక కౌంటర్
- వరదలపై మంత్రి పొంగులేటి ఉన్నతస్థాయి సమీక్ష



హైదరాబాద్(జనంసాక్షి):వరద ప్రభావిత ప్రాంతాలలో యుద్ధ ప్రతిపాదికన బాధితులకు సహాయం అందించాలని మంత్రి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బాధితులకు ఈ ప్రభుత్వం పూర్తిగా అండగా ఉంటుందని ఎవరూ ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చివరి బాధితుని వరకు సహాయం అందిస్తామని ప్రకటించారు. భారీ వర్షాలు, వరదలకు రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని 33 జిల్లాలను వర్షాప్రభావిత జిల్లాలుగా ప్రకటించామని తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల ప్రభావంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సోమవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్, వ్యవసాయ, పంచాయితీరాజ్, విద్యుత్, విద్య, రోడ్లు, హౌసింగ్, ఇరిగేషన్ అధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఆయా శాఖలకు సంబంధించి ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు కావల్సిన అంశాలపై పకడ్బంధిగా అంచనా వేయాలని సూచించారు. కేంద్రానికి ప్రతిపాదించే నివేదికలలో పొందుపరచవలసిన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తయారు చేయాలని అధికారులకు సూచించారు.

మిగతా 2లో..

## పార్టీ ఫిరాయింపులపై నాలుగు వారాల్లో తేల్చండి

**స్పీకర్‌కు హైకోర్టు హుకుం • స్వాగతించిన పాలక, ప్రతిపక్షపార్టీలు**



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హతపై హైకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. 4 వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశించింది. అప్పటిలోగా నిర్ణయం తీసుకోకపోతే సుమోటో కేసుగా విచారిస్తామని పేర్కొంది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని హైకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. భారాస, భాజపా నేతలు ఈ పిటిషన్లు దాఖలు చేశారు. పార్టీ మారిన దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావుపై వేటు వేయాలని భారాస నేతలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందగౌడ్ పిటిషన్ వేశారు. దానంపై అనర్హత వేటు వేయాలని భాజపా ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. వీటన్నింటిని కలిపి హైకోర్టు విచారించగా.. సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను స్పీకర్ పట్టించుకోవడం లేదంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇరు పక్షాల వాదనలు విన్న కోర్టు.. నాలుగు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయాన్ని ఆదేశిస్తూ తీర్పు వెలువరించింది. ఇది లాఉంటే.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. పార్టీ దానం నాగేందర్, తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్ రెడ్డి, కేపీ వివేకానందగౌడ్ తో పాటు.. బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డిలు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టు తీర్పుతో పాటు పలు రాష్ట్రాల్లోని

మిగతా 2లో..

## నిధుల కేటాయింపులో తెలంగాణపై వివక్ష

**నిధుల విభజనలో కొలమానాలు మారాలి • 16వ ఆర్థిక సంఘం ఎదుట హరీశ్ వాదనలు**

హైదరాబాద్(జనంసాక్షి): తలసరి ఆదాయం ఉన్న తెలంగాణకు అన్యాయం జరుగుతున్నదని మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రాలకు నిధుల విభజనలో ప్రస్తుత కొలమానాలు మారాలని 16వ ఆర్థిక సంఘానికి సూచించినట్లు ఆయన తెలిపారు. కేంద్ర ఆర్థిక సంఘం చైర్మన్ బనగారియా నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం సోమవారం ప్రజా

మిగతా 2లో..



## 'ఆప్' ఒంటరిపోరు

**20 మంది అభ్యర్థులతో తొలి జాబితా విడుదల**

చండీగఢ్(జనంసాక్షి): హరియాణా అసెంబ్లీ ఎన్నికల వేళ అక్కడ కీలక రాజకీయ పరిణామాలు చోటుచేసుకొంటున్నాయి. భాజపాను ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్-ఆప్ కలిసి పోటీ చేసేందుకు పలుమార్లు చర్చలు జరగ్గా..సీట్ల సర్దుబాటు వ్యవహారంలో నెలకొన్న ప్రతిష్టంభన ఆ ప్రక్రియకు

మిగతా 2లో..

## మంకీపాక్స్ డేంజర్‌బెల్స్

**భారత్‌లో తొలికేసు నిర్ధారణ**

- క్లేడ్-2 రకంగా గుర్తింపు
- ఆందోళన చెందాల్సిన అవసరం లేదు
- అనుమానితులకు పరీక్షలు చేయండి
- కాంటాక్టులను గుర్తించండి
- కేంద్రం నుంచి రాష్ట్రాలకు సూచన




న్యూఢిల్లీ(జనంసాక్షి): భారత్‌లో మంకీపాక్స్ కేసు నిర్ధరణ అయ్యింది. విదేశాల నుంచి వచ్చిన ఓ యువకుడి నమూనాలను పరీక్షించగా.. అది పశ్చిమ ఆఫ్రికాలో వ్యాప్తిలో ఉన్న క్లేడ్-2 రకంగా తేలింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ ఇటీవల ప్రకటించి అత్యయిక స్థితికి కారణమైన క్లేడ్-1 కాదని.. ప్రస్తుతానికి ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. బాధితుడి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగానే ఉందని తెలిపింది.విదేశాల నుంచి భారత్‌కు వచ్చిన ఓ యువకుడిలో మంకీపాక్స్ లక్షణాలు గుర్తించారు. దీంతో వెంటనే ఐసోలేషన్‌లో ఉంచి నమూనాలను లేబొరేటరీకి పంపించారు. అది మంకీపాక్స్ అని నిర్ధరణ అయ్యింది. అయితే, గతంలో భారత్‌లో వెలుగు చూసిన (జులై 2022 నుంచి) 30 కేసుల మాదిరిగానే ఈ కేసు ఉందని కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించింది. డబ్ల్యూహెచ్‌వో ఇటీవల ప్రకటించిన ఆందోళనకర క్లేడ్-1 రకం కాదని స్పష్టం చేసింది.మంకీపాక్స్ 1958లో డెన్మార్క్‌లో తొలిసారి కోతుల్లో వెలుగు చూసింది. వీటిని పరిశోధన కోసం తెప్పించడం గమనార్హం. 1970లో మానవుల్లో తొలిసారి గుర్తించారు. 2005లో కాంగోలో వేల సంఖ్యలో ఈ కేసులు నమోదయ్యాయి. 2017 తర్వాత నైజీరియా సహా అనేక దేశాలకు వ్యాపించింది. 2022 నుంచి మళ్లీ విస్తృతంగా వ్యాప్తి చెందుతూ అనేక దేశాలకు పాకింది. 2022 నుంచి ఆగస్టు 2024 వరకు 120 దేశాల్లో వెలుగుచూడగా.. సుమారు లక్ష

మిగతా 2లో..

## రాష్ట్రంలో మిషన్‌మోడ్‌లో రైల్వేరంగం అభివృద్ధి

**సికింద్రాబాద్, చర్లపల్లి రైల్వేస్టేషన్‌లకు వెళ్లే రోడ్ల విస్తరణకు సహకారమందించండి**

**సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖ**

హైదరాబాద్(జనంసాక్షి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బహిరంగ లేఖ రాశారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, చర్లపల్లి రైల్వే టర్మినల్స్‌కు వెళ్లే రోడ్ల విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వ సంపూర్ణ సహకారం అందించాలని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధిపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి.. పదేళ్లుగా ఈ దిశగా చర్యలు తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో రైల్వే రంగం అభివృద్ధి మిషన్ మోడ్‌లో పూర్తవుతోందన్నారు. కొత్త రైల్వే లైన్లు, డబ్లింగ్, ట్రిప్లింగ్, క్వాడ్రప్లింగ్ తో పాటు లైన్ల ఎలక్ట్రిఫికేషన్ పనులు, 40కి పైగా స్టేషన్ల అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని లేఖలో వివరించారు. ఇందులో భాగంగానే.. నగరంలో ఉన్న సికింద్రాబాద్,

మిగతా 2లో..

## భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక భారత్



**భాషలు, సంప్రదాయాల పేరుతో వేరు చేయడం సరికాదు**

- భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది.
- దేశ రాజకీయాల్లో ఇప్పుడు ప్రేమ, గౌరవం, వినయం లోపించాయి
- భాజపా, ప్రధాని అంటే ఇప్పుడు ఎవరూ భయపడట్లేదు
- అది ఎన్నికల ఫలితాలతోనే స్పష్టమైంది.
- రాజ్యాంగంపై దాడిని తాము ఎన్నటికీ అంగీకరించబోమని ప్రజలు స్పష్టంగా చెప్పారు
- అమెరికాలో రాహుల్ కీలక వ్యాఖ్యలు

వాషింగ్టన్(జనంసాక్షి): అమెరికా పర్యటనలో ఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ డాలస్‌లోని ప్రవాస భారతీయులతో ముచ్చటించారు. మన దేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీకగా నిలుస్తుందన్న ఆయన.. భాషలు, సంప్రదాయాల పేరుతో ఎవర్నీ వేరు చేసి చూడొద్దని అన్నారు. ఈసందర్భంగా తెలుగు భాష గురించి ఆయన ప్రత్యేకంగా ప్రస్తావించడం విశేషం. భారత జాతీయగీతం అన్ని రాష్ట్రాలను ప్రతిబింబిస్తుంది. సమానంగా చూపిస్తుంది. అంతేగానీ ఒక రాష్ట్రం బెస్ట్.. మరో రాష్ట్రం సెకండ్ బెస్ట్ అని అందులో ఎక్కడా ఉండదు. ఈ గీతం మన దేశాన్ని రాష్ట్రాల సమాఖ్యగా చెబుతుంది. అప్పుడు ఒక రాష్ట్రం కంటే ఇంకో రాష్ట్రం ఎక్కువా కాదు.. తక్కువా కాదు. అలాగే భాష, సంప్రదాయాలు కూడా. తమిళం మాట్లాడేవారు మాకు నచ్చరు అని.. హిందీ మాట్లాడేవారే ఇష్టమని మనం చెప్పడం సరికాదు" అని రాహుల్ వ్యాఖ్యానించారు."తెలుగునే తీసుకోండి.. మనం తెలుగు అని చెబుతున్నప్పుడు అది కేవలం భాష కాదు.. ఒక చరిత్ర, ఒక సంప్రదాయం, సంస్కృతి. హిందీతో పోలిస్తే తెలుగు భాష అంత ముఖ్యం కాదని ఒకవేళ ఆ రాష్ట్ర ప్రజలకు మీరు

మిగతా 2లో..

## బీమాపై జీఎస్టీ తగ్గింపుకు ఎదురుచూపులే..

**ఏకాభిప్రాయం కుదిరినా నిర్ణయం తదుపరి భేటీలోనే!**



ఢిల్లీ(జనంసాక్షి): జీవిత, ఆరోగ్య బీమాపై జీఎస్టీ తగ్గింపుపై జీఎస్టీ కౌన్సిల్‌లో నిర్ణయం వాయిదా పడింది. ప్రస్తుతం ఉన్న 18 శాతం జీఎస్టీని తగ్గించేందుకు మండలిలో ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ. .తదుపరి భేటీలో దీనిపై నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేతృత్వంలో జరిగిన 54వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో దీనిపై విస్తృత చర్చ జరిగింది.జీవిత, ఆరోగ్య, రీ ఇన్సూరెన్స్ ప్రీమియంలపై జీఎస్టీ తగ్గింపు వల్ల కలిగే లాభనష్టాలను ఫిట్‌మెంట్ కమిటీ కౌన్సిల్ ముందుంచింది. ఈ క్రమంలో సమావేశంలో ఏకాభిప్రాయం కుదిరినప్పటికీ.. తదుపరి భేటీలో

మిగతా 2లో..

**బెంగాల్ హత్యాచార ఘటన..**

## కేసు సవాల్‌గా మారింది

**ఆధారాలు చెరిపివేయడం వల్ల దర్యాప్తుపై ప్రభావం: సీబీఐ** 2లో

**వైద్యురాలి తల్లిదండ్రులకు లంచం ఆరోపణలు.. తోసిపుచ్చిన సీఎం మమత**



## భారత్‌కు జెలెన్‌స్కీ

**ఏడాది చివరి నాటికి పర్యటించే అవకాశం**

కీవ్(జనంసాక్షి): ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ త్వరలోనే భారత్‌కు రానున్నట్లు తెలుస్తోంది. పర్యటన తేదీలు ఖరారు కానప్పటికీ.. ఈ ఏడాది చివరి నాటికి భారత్‌లో పర్యటించే అవకాశం ఉందని ఉక్రెయిన్ రాయబారి వెల్లడించారు. ఇటీవల ఉక్రెయిన్‌లో పర్యటించిన ప్రధాని మోదీ భారత్‌కు రావాలని జెలెన్‌స్కీని ఆహ్వానించిన సంగతి తెలిసిందే."ప్రధాని మోదీ ఆహ్వానం మేరకు అధ్యక్షుడు జెలెన్‌స్కీ ఈ ఏడాది

మిగతా 2లో..

# ఈ పాపం ఎవరిది?

- ముంపు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ చేసిన వ్యాపారులదా?
- తక్కువ ధరకు వస్తుందని కొనుక్కున్న ప్రజలదా?
- అక్రమ సంపాదన కోసం అనుమతులిచ్చిన అధికారులదా ?
- పరోక్షంగా అక్రమార్కులకు సహకరిస్తున్న రాజకీయ నాయకులదా?





**ఖమ్మం జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి) :** 50 ఏళ్లలో ఖమ్మం నగరాన్ని ఇంతలా వరదలు ముంచెత్తలేదు. వారం రోజులుగా మున్నేరు ముంపు ప్రాంతవాసులు, ఖమ్మంలోని లకారం చెరువు సమీప ప్రాంత వాసులు వరద ముంపుకు గురై అష్ట కష్టాలు పడుతున్నారు. వారి వేదన వర్ణనాతీతం. తినడానికి సరైన తిండి లేదు. కట్టుకోవడానికి బట్ట లేదు. రాత్రిళ్ళు నిద్రించేందుకు కనీస సౌకర్యాలు, ప్రశాంత వాతావరణం లేదు. ఈ క్షణం ఏం జరుగుతుందో అనే భయం వెంటాడుతోంది. ప్రభుత్వం, దాతలు, స్వచ్ఛంద సంస్థలు చేసే సహాయం మీదనే వీరిలో ఎక్కువమంది ఆధారపడుతున్నారు. ఈ పరిస్థితి ఎక్కువగా మున్నేరు పరివాహక ప్రాంతంలో ముంపుకు గురైన ప్రజలపై అధికంగా ఉంది. ఈ ఒక్క సంవత్సరంతో సమస్య పరిష్కారం అయిపోయింది అనుకుంటే పొరపాటే. ఈ పరిస్థితి భవిష్యత్తులోనూ ఉత్పన్నమయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. భారీ వరదలకు ఖమ్మంలో మొత్తం 19 డివిజన్లో సుమారు 9500 నివాస గృహాలు పూర్తిగా వరదల్లో చిక్కుకొని దెబ్బతిన్నాయి. జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆధ్వర్యంలో 14 బృందాలు సర్వే చేయగా నష్ట తీవ్రత తెలియ వచ్చింది. ఇదంతా బాగానే ఉన్నప్పటికీ, అసలు ఈ పరిస్థితికి కారణం ఎవరు..? ఈ దుస్థితికి పాపం ఎవరిది..?.. అనే ప్రశ్నలు ప్రస్తుతం ఖమ్మంలో చర్చనీయాంశంగా మారాయి.

**తిలాపాపం.. తలా పిడికెడు**

ఖమ్మం నగరానికి కష్టమొచ్చింది. ఆ కష్టానికి కారణం ఎవరిని చర్చ ప్రస్తుతం మొదలైంది. మొత్తంగా పరిశీలిస్తే తిలాపాపం తలా పిడికెడు అని అర్థమవుతుంది. ఇది ఏ ఒక్కరో చేసిన పాపం కాదు. స్వార్థం కోసం ధనార్జనే ధ్యేయంగా ముంపు ప్రాంతాల్లోనూ, చెరువు శిఖం భూముల్లోనూ తమ పలుకుబడిని అడ్డం పెట్టుకొని రియల్ ఎస్టేట్ చేసిన వ్యాపారులు... ప్రభుత్వ ఉద్యోగం వెలగబెడుతూ అక్రమ మార్గంలో లంచాలకు తెగబడి, మాది కాదు ప్రభుత్వ భూమి కదా, అనుమతులు ఇస్తే ఏమవుతుందిలే, నేను ఇక్కడి నుండి బదిలీ అయిన తర్వాత నాకేం సంబంధం, నష్టపోతే ప్రజలే కదా నష్టపోయేది అని ఆలోచించిన అధికారులు... ఏళ్ల తరబడి ఖమ్మం నగరాన్ని పాలిస్తూ, ఈ కబ్జాలను, ముంపు ప్రాంత ఆక్రమణలను చూసి చూడనట్లు వదిలేస్తూ, అక్రమణదారులకు పరోక్షంగా సపోర్ట్ చేసే రాజకీయ నాయకులు... అన్ని అనుమతులు ఉన్న వెంచర్లు, ప్రాంతాల్లో స్థలాలు కొనుగోలు చేయాలంటే ఎక్కువ మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తుందని, తక్కువ ధరలో ఖమ్మం లో స్థలం కొనుగోలు చేసి ఇంటి నిర్మాణం చేసుకున్న ప్రజలు.. ఇలా ప్రతి ఒక్కరూ ఈ పాపంలో భాగస్వాములయ్యారు. కొంతమంది ప్రజలు తెలిసి తప్పు చేశారు. మరి కొంతమంది తమకు తెలియకుండానే, కనీస అవగాహన లేకుండానే రియల్ ఎస్టేట్ వ్యాపారుల మాయమాటలు నమ్మి నిండా మునిగారు. ఖమ్మంలో 60 సంవత్సరాలు పైబడిన ఎవరిని పలకరించినా, నాటి ఖమ్మం ఎలా ఉండేదో చెబుతున్నారు. ప్రస్తుత నిర్మాణాల్లో ఎక్కువ శాతం చెరువులను, పంట కాలువలను, మున్నేరు పరివాహక ప్రాంతాన్ని ఆక్రమించి చేసినవే అని గుర్తు చేస్తున్నారు. కొన్ని విద్యాసంస్థలు, అపార్ట్మెంట్లు, ఖరీదైన విల్లాలు, కొంతమంది పేదల నివాస గృహాలు ఇలాంటి ప్రాంతాల్లోనే ఉన్నాయి. ప్రస్తుతం వారంతా వరద ముంపుతో అనుభవిస్తున్నారని వారు అంటున్నారు.

**ఇలానే వదిలేస్తారా.. అక్రమణాలను తొలగిస్తారా..?**

గత ఐదు దశాబ్దాలుగా జరుగుతున్న కబ్జాల పరంపర తో నేడు ఏర్పడిన అపార నష్టం నుండి ఇప్పటికైనా పాలకులు గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్నేరు లోపలికి చొచ్చుకొని పోయి చేసిన ఇళ్ల నిర్మాణాలను, ఇంకా జరుగుతున్న నిర్మాణాలను అలాగే వదిలేస్తే భవిష్యత్తులో అక్కడి ప్రాంతవాసులు మరింత ముంపును ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ దుస్థితికి కారణం అయిన రియల్ ఎస్టేట్ వ్యాపారులను, అడ్డగోలు అనుమతులు ఇచ్చి జేబులు నింపుకొని కోట్లకు పడగలెత్తిన నాటి ప్రభుత్వ అధికారులను గుర్తించి వారికి నోటీసులు అందించి, వరద ముంపుతూ జరిగిన నష్టాన్ని వారి నుండి వసూలు చేయాలి. వరద బాధితులను ఆదుకునే విధంగా చర్యలు చేపట్టాలి. అలా చేసినట్లయితే భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలంటే ప్రస్తుతం ఉన్న అధికారులు భయపడతారు. లేకుంటే వరదబుంపు గురించి కొన్ని రోజులు మాట్లాడుకొని యధావిధిగా అక్రమ నిర్మాణాల పరంపర సాగుతూనే ఉంటుంది. దీనిపై రాజకీయ నాయకులు, జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు దృష్టి సారించి ప్రశాంతమైన ఖమ్మాన్ని భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత వీరిపై ఉంది.

# రైతులు అధైర్య పడొద్దు.. అండగా ఉంటాను

- మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో అర్హత ఉన్న రైతులందరికీ రుణ మాఫీ అవుతుందని రాష్ట్ర ఐటీ, ఈ సీ, ఐ సి, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో పర్యటించిన అనంతరం విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడారు. కొంత మంది ప్రతి పక్ష నాయకులు సాంకేతిక పరంగా బ్యాంక్ లలో ఏర్పడిన సమస్యలను అనువుగా చేసుకొని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఒక వైపు పకృతి వైపరీత్యం తో ఏర్పడిన అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్ట జరిగిందని పేర్కొన్నారు. స్వయానా ముఖ్య మంత్రి , మంత్రులు, ఎంఎల్ఏ లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉంటూ సహాయక చర్యలు చేపట్టి వారిని ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారని వివరించారు. ఎప్పుడు లేని విధంగా వరద సహాయ చర్యలకు సంబంధించి పెద్ద ఎత్తున ప్రాణ నష్టం కానీ ఆస్తి నష్టం కాకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై ప్రభుత్వ సూచనల మేరకు యంత్రాంగం ప్రయత్నం చేస్తున్నామని అన్నారు. ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అప్పటి ప్రభుత్వ హయాం లో , గత పది సంవత్సరాలలో వరదలు వచ్చిన పంటనష్టం జరిగినా, ఇండ్లు కూలీ పోయినా ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందించలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్ట వచ్చిన జిల్లా యంత్రంగంతో పూర్తి స్థాయిలో సర్వే చేపించి, పంట నష్ట పరిహారం చెల్లిస్తామని పేర్కొన్నారు. రాబోయే కాలంలో ప్రతి రైతు కి అండగా ఉంటామని తెలిపారు. అదే విధంగా ఇలాంటి విపత్తు సమయం లో సహాయక చర్యల్లో పాల్గొనక పోవడమే కాకుండా, రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సంతకాని సమ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీమల సందీప్, తేప్పల ప్రభాకర్, తెప్పల దేవేందర్, కడారి విక్రమ్, కుంభం రమేష్ , ఓం సింగ్ , జాడి రమేష్, చిట్టూరి మహేష్ మండల కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర మంత్రి బండి సంజయ్ చేతుల మీదుగా వార్డ్ ప్రారంభం

**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** సోమవారం రోజు ఉదయం బండి సంజయ్ కుమార్ యూనియన్ మినిస్టర్ ఆఫ్ స్టేట్ హెూమ్ అఫైర్స్, మెంబర్ ఆఫ్ పార్లమెంట్, రేకుర్తి కంటి ఆసుపత్రిలో ఆధునకరించిన ఔట్ పేషెంట్ వార్డ్ ను ప్రారంభించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలోని ఏకైక చారిటబుల్ కంటి దవాఖాన, ఆ తరువాత ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించారు. ఆసుపత్రిలోని పుభ్రతను, ఆసుపత్రి సిబ్బంధిని, డాక్టర్లను వారు ఆసుపత్రికి క్రమశిక్షణ తో చేస్తున్న సేవలను అభినందించారు. ఆసుపత్రిలోని పలు ఆధునికమైన పరికరాలను చూసి అభినందించారు. కట్రాక్ సర్జరీస్ కాకుండా రెటీనా, గ్లకోమా, మెల్లకన్ను సేవలను తెలుసుకొని ఆస్పత్రి యాజమాన్యాన్ని అభినంచారు. ఆసుపత్రి గురుంచి తనవంతు సహకారం ఆందజేస్తానని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కొండ వేణు మూర్తి ఛైర్మన్, చిదుర సురేష్ వైస్ చైర్మన్, ప్రకాష్ హెూల్ల కార్యదర్శి, బొమ్మ పవన్ కుమార్, కోశాధికారి డా.మురళీధర్ రావు, ఇంజినీర్ కోల అన్నా రెడ్డి, ముక్క శరత్ కృష్ణ, మ్యడం శివకాంత్, లంబు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి బుధవారానికి వాయిదా

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** హైదరాబాద్ మహాత్మా జ్యోతిబా పూలే ప్రజా భవన్ లో మంగళవారం జరిగే ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేయడం జరిగిందని ప్రజావాణి ఇంచార్జీ, రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి, స్టేట్ నోడల్ అధికారి దివ్య తెలిపారు. ప్రజాభవన్ లో 16వ ఆర్థిక సంఘం సమావేశాలు జరుగుతున్నందున మంగళవారం నాడు నిర్వహించాల్సిన ప్రజావాణి కార్యక్రమం బుధవారానికి వాయిదా వేసినట్టు వారు తెలిపారు. ఈ మార్పును అనుసరించి అర్జీదారులు బుధవారం నాడు ప్రజావాణి కార్యక్రమానికి హాజరుకావాలని వారు ఒక ప్రకటనలో కోరారు

## అక్రమ నిర్మాణాలకు అనుమతులపై కేసులు

### అధికారుల ముందస్తు బెయిల్ ప్రయత్నాలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** అక్రమ నిర్మాణాల అనుమతులకు సంబంధించి పలువురు ప్రభుత్వ అధికారులపై సైబరాబాద్ ఆర్థిక నేరాల విభాగానికి హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఇటీవల ఫిర్యాదు చేశారు. అక్రమ నిర్మాణాల కూల్చివేత సందర్భంగా ఈ అక్రమ అనుమతుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. హైడ్రా ఫిర్యాదు మేరకు అధికారులపై సైబరాబాద్ ఆర్థిక విభాగం పోలీసులు కేసులు నమోదు చేశారు. చందానగర్, బాచుపల్లిలోని ప్రభుత్వ ఉద్యోగులపై ఈమేరకు చర్యలు తీసుకున్నారు. మరోవైపు కేసుల నమోదుతో ప్రభుత్వ అధికారులు తాజాగా ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. బాచుపల్లి ఎమ్మార్వో పూల్ సింగ్, లాండ్ అండ్ రికార్డ్ సర్వే అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాసులు, హెచ్ఎండీఏ అసిస్టెంట్ ఎ÷-లానింగ్ ఆఫీసర్ సుధీర్ కుమార్ ముందస్తు బెయిల్‌కు పిటిషన్ దాఖలు చేసుకున్నారు. ఈక్రమంలో ప్రభుత్వ అధికారులకు బెయిల్ ఇవ్వొద్దంటూ కోర్టును ఆర్థిక విభాగం పోలీసులు కోరారు.

## గ్రేటర్ హైదరాబాద్‌కు రూ.10,500 కోట్లు కేటాయించాలి

- మేయర్ గద్వాల్ విజయలక్ష్మి




**హైదరాబాద్ సిటీ, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** నగర అభివృద్ధికి 16వ ఆర్థిక సంఘం నుండి రూ.10,500 కోట్లు కేటాయించాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి విన్నవించారు. సోమవారం ప్రజా భవన్ లో 16వ కేంద్ర ఆర్థిక సంఘం రాజకీయ పార్టీల సమావేశంలో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి పాల్గొన్నారు. జిహెచ్ఎంసి భారత దేశంలోని ప్రధాన నగరాల్లో ఒకటని, వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరంలో పెరుగుతున్న జనాభా అనుగుణంగా మౌలిక సదుపాయాలు కల్పన, పౌర సేవలు కోసం పెరుగుతున్న డిమాండ్ తో జిహెచ్ఎంసి లో గత 10 సంవత్సరాల కాలంలో రూ.6 వేల కోట్ల రుణాలతో సుమారు రూ. 18,000 వేల కోట్ల మూలధన వ్యయంగా ఖర్చు చేసిందని తెలిపారు. రాబోయే సంవత్సరాలలో రూ. 18000 కోట్లు ఖర్చవుతుందని మేయర్ అన్నారు. జిహెచ్ఎంసి పరిధితో పాటుగా నగర ప్రజలకు అనేక విస్తృతమైన సేవలు అందించడం జరుగుతున్నదని, 16వ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా రెండు విభాగాలకు మాత్రమే మంజూరీ చేయాలని సిఫార్సు చేసారని, రూ. 7,500 కోట్లతో హైదరాబాద్ నగరంలో వినూత్నంగా ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలను అందించడం, ప్రధాన రహదారి మెరుగు పరచడం, రోడ్ల సమగ్ర నిర్వహణ, స్ట్రామ్ వాటర్ డ్రైన్ నాళాల బలోపేతం, ట్రాఫిక్ సమస్య, వాయు కాలుష్యంతో పాటుగా పట్టణంలో వరద ముంపును తగ్గిస్తుందని తెలిపారు. రూ. 1500 కోట్లతో డంప్ సైట్ లు బయోరీ మీడియేషన్, బయో మైనింగ్ నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ వాటర్ రిమెడేషన్ డంప్ సైట్ కొరకు రూ. 800 కోట్లు హైదరాబాద్ నగరంలో చెరువుల సంరక్షణతో వరదల నివారణకు జి ఐ ఎస్ అప్లికేషన్ జియోగ్రాఫిక్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ డిటైల్ మ్యాప్ సమగ్ర మాస్టర్ ప్లాన్, ప్రాపర్టీ అసెస్మెంట్ కొరకు 250 కోట్లు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ బేస్డ్ అప్లికేషన్, ట్రాఫిక్ మేనేజ్మెంట్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ కొరకు రూ. 250 కోట్లు, పురావస్తు, వారసత్వ సంపద కాపాడటం కొరకు రూ. 200 కోట్లు, స్వతహాగా రుణాలు తీసుకున్న నగరాలకు ప్రోత్సాహకం అందించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి 16వ ఆర్థిక కమిషన్ ఛైర్మన్ డాక్టర్ అరవింద్ పనగరియాను లిఖితపూర్వకంగా విన్నవించారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి!

- యాజమాన్యం గుర్తింపు సంఘంతో రెగ్యులర్‌గా సమావేశాలు నిర్వహించాలి
- కొత్తగూడెం ఎమ్మెల్యే, వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు

(ప్రత్యేక ప్రతినిధి / జనం సాక్షి)




సింగరేణి లో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్తింపు పత్రాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు మరియు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ లకు సింగరేణి సి అండ్ ఎం డి బలరాం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటియుసి కి గుర్తింపు పత్రం ఇవ్వడంతో భాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘం తో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. అదేవిధంగా గతంలో ఉన్న విధంగా గుర్తింపు కాలపరిమితి నాలుగు సంవత్సరాలు ఉండాలని ఏఐటియుసి కోరినా యాజమాన్యం రెండు సంవత్సరాల కాలపరిమితి తో గుర్తింపు పత్రం ఇవ్వడం వల్ల కార్మికుల సమస్యల పరిష్కారం పై ప్రభావం చూపుతుందని ఆయన అన్నారు. గుర్తింపు కాలపరిమితి నాలుగు సంవత్సరాల కోసం ఏఐటియుసి న్యాయ పోరాటం చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర నాయకులు అన్ని ఏరియాల సెంట్రల్ ఆఫీస్ బేరర్సుతోపాటు బ్రాంచి కార్యదర్శులు పాల్గొన్నారు.

## తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు

- ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్న కాంగ్రెస్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టు అద్భుతమైన తీర్పు ఇవ్వటాన్ని స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తెలిపారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. సోమవారం నాడు తెలంగాణ భవన్‌లో పాడి కౌశిక్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ డబుల్ స్టాండ్ ఏంటి అని ప్రశ్నించారు. హిమాచల్ ప్రదేశ్‌లో ఒకలా... తెలంగాణలో మరోలా కాంగ్రెస్ నేతలు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు చేశారు. తెలంగాణలో ఇన్సెంటివ్స్ ఇచ్చి పార్టీలో చేర్చుకున్నారని ఆరోపణలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి క్యారెక్టర్ లేదని సంచలన వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ సబ్ రీజనల్ పార్టీగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అవినీతి సొమ్ముతో పది మంది ఎమ్మెల్యేలను రూ.1000 కోట్లు పెట్టి కొన్నారని సంచలన ఆరోపణలు చేశారు. ఒక్క నెలలో హైదరాబాద్ రోడ్ల మీద ఖైరతాబాద్ కాంగ్రెస్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌ను ఉరికిస్తామని పాడి కౌశిక్‌రెడ్డి మాస్ వార్నింగ్ ఇచ్చారు. హైకోర్టు తీర్పు బీఆర్ఎస్ పార్టీకి విజయమని ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్‌పై హైకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద గౌడ్ అన్నారు. తెంగాణ అసెంబ్లీ స్పీకర్ స్వతంత్రంగా వ్యవహరించి.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని కోరారు. స్పీకర్ మీద తమకు పూర్తి విశ్వాసం ఉందని వివేకానంద గౌడ్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఢిల్లీలో ఒక విధానం తెలంగాణలో మరో విధానమా అని ప్రశ్నించారు.

## తెలంగాణ భాష, యాసకు చిరునామా నలిమెల భాస్కర్



- కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి

**కరీంనగర్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వ ప్రతిష్టాత్మక కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపికైన కరీంనగర్ ముద్దు బిడ్డ, పూర్వ ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ పిజీ కళాశాల ఉపన్యాసకులు, బహు భాషాకోవిదుడు, ప్రఖ్యాత కవి, రచయిత, అనువాదకులు, కేంద్ర సాహిత్య పురస్కార గ్రహీత నలిమెల భాస్కర్ సాతీ సేవలు అనన్య సామాన్యమని, తెలంగాణ తెలుగు యాసకు పర్యాయపదంగా నిలుస్తున్నారని తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం, లీడ్ ఇండియా నేషనల్ క్లబ్ అధ్యక్షులు కెప్టెన్ డా : బుర్ర మధుసూదన్ రెడ్డి కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ పురస్కారానికి ఎంపికైన తొలి కరీంనగర్ సాహితీకారుడిగా చరిత్రలో నిలిచిన నలిమెల భాస్కర్ సాహిత్య సేవలు రాబోయే తరానికి తెలుగు యాస దీప స్తంభంగా నిలుస్తాయని వినమ్రంగా కొనియాడారు. ఈ సందర్భంగా కాళోజీ సాహితీ పురస్కారానికి ఎంపికైన నలిమెల భాస్కర్ మాట్లాడుతూ తన అభిరుచికి తగినట్లుగా సాహిత్య కృషి చేశానని, ఏ అవార్డు లేదా పురస్కారం కోసం పని చేయలేదని అన్నారు. కాళోజీ పేరున అందుకోనున్న పురస్కారానికి తాను ఎంపిక కావడం చాలా సంతృప్తిని ఇస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ తెలుగు భాషా సంరక్షణ సంఘం కార్యదర్శి కవి బొమ్మకంటి కిషన్, కార్యవర్గ సభ్యురాలు కవయిత్రి అనిత, సభ్యులు తుమ్మల రమేష్ రెడ్డి, ఎం మహెందర్, పి సురెందర్, కె సత్యం, సాహితీ బంధువు అశోక్ తదితరులు నలిమెల భాస్కర్ దంపతులను ఘనంగా సన్మానించారు.

## టిపిసిసి అధ్యక్షుడిగా మహేష్ కుమార్ గౌడ్ నియామకం పట్ల హర్షం



**హైదరాబాద్, సెప్టెం బర్ 9 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియామిస్తూ ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉత్తర్వులను జారీ చేయడం పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థి దశ నుంచి క్రియాశీలక రాజకీయాల్లోకి ప్రవేశించి రాష్ట్ర ఎన్.ఎస్.యు.ఐ. అధ్యక్షుడిగా, యువజన కాంగ్రెస్ జాతీయ కార్యదర్శిగా , టిపిసిసి అధికార ప్రతినిధిగా, ప్రధాన కార్యదర్శిగా, టిపిసిసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గా కాంగ్రెస్ పార్టీ పటిష్ఠతకు కృషి చేస్తున్న బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సేవలను గుర్తించి అధిష్టానం టిపిసిసి అధ్యక్షుడిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల్లో నూతనోత్సాహం వెల్లువిరుస్తోందనీ శేర్ నర్సారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య వారధిగా పని చేస్తూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేస్తారనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ నియామకం జరిపిన ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ఎఐసిసి అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రధాన కార్యదర్శి కె.సి. వేణుగోపాల్, సిఎం రేవంత్ రెడ్డి గార్లకు టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

జనంసాక్షి www.janamsakshi.org
మంగళవారం
10 సెప్టెంబర్ 2024

# కాశ్మీర్‌లో కాంట్రాక్టు లెక్చరర్ల ఘోష

**జమ్మూ కాశ్మీర్ చాలా అందంగా ఉంటుంది. కొండలు, గుట్టలు, మొత్తం చల్లటి వాతావరణం వాటి మధ్య కళాశాలలు వహ్ వహ్ అద్భుత జీవితాలు అనుకుంటాం, మనం ఎప్పుడో ఒకసారి అక్కడి వాతావరణం,, అందాలు ఆస్వాదించడానికి వెళ్లి అక్కడి కాలేజ్ లను దూరం నుంచి చూసి సంతోషపడి పోతాం! కాని ఆ కళాశాలల లోపటి, అందులో చదివే విద్యార్థుల, లెక్చరర్ల పరిస్థితి మనకు తెలియదు!ఆ అందమైన కళాశాలల్లో భావి భారతదేశం పౌరులను తీర్చిదిద్దే లెక్చరర్ల పరిస్థితి, వారి జీవితాలు చాలా దుర్భరంగా ఉన్నాయి.అక్కడికి పర్యాటకులుగా వెళ్లిన వారికి ఈ నేల మీద పరిస్థితి తెలిసే అవకాశం కూడ ఉండదు! లెక్చరర్ల నీడ్స్ ఫుల్ ఫిల్ కావడం లేదు! జీతాలే వారికి సరిపోవడం లేదు. ఎప్పుడో 2018 లో ఒక సారి 18000 నుంచి 28000 రూపాయల కు పెంచి వదిలేసారు.**







**సమాన పనికి సమాన జీతం ఏది?**

సమాన పనికి, సమాన వేతనం లేదు! అక్కడి కళాశాలల లో పని చేస్తున్న కాంట్రాక్టు లెక్చరర్ల జీవితాలతో పాలకులు ఆటాడుకుంటున్నారు. ఇటీవల హెూమ్ మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ కు వచ్చి తమ ఎన్నికల సంకల్ప పత్రం ను కూడ విడుదల చేసారు. విద్యార్థులకు లాప్ టాప్ ఇస్తామన్నారు. విద్యార్థుల కు యాత్ర భత్త ఇలా కొన్ని చెప్పి వెళ్లారు. అందులో కాంట్రాక్టు లెక్చరర్ ల విషయమే లేదు!యూపీ, బీహార్ మాదిరే విద్యావ్యవస్థ ఉన్నది, జమ్మూ కాశ్మీర్ లో కళాశాలలో చదువు చెప్పే వారి పరిస్థితే బాగాలేదు! ఇక విద్యార్థుల పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు!గత పది నుంచి 12 సంవత్సరాలు గా పని చేస్తున్న జమ్మూ కాశ్మీర్ లో కాంట్రాక్టు లెక్చరర్ ల ఘోష తీవ్రంగా ఉన్నది. ఒకవైపు లద్దాక్ లో యూజీసీ నిబంధనల ప్రకారం కాంట్రాక్టు లెక్చరర్ లకు 57,700 రూపాయలు వేతనం ఇస్తున్నప్పటికి , జమ్మూ కాశ్మీర్ లోని 3500 మంది లెక్చరర్ లకు మాత్రం 28,000 వేల రూపాయల చొప్పున వేతనమే ఇస్తున్నారు. ఇతర అలవెన్స్ లు, సౌకర్యాలు సున్నా.

**8 నెలల జీతమే చేతికి..**

ఇందులో మూడునెలలు సెలవుల్లో, ఒక నెల కాంట్రాక్టు ఎక్స్టెన్షన్ పేరిట ఇంటిలో కూర్చుండ బెట్టినందుకు ఇలా 12 నెలల్లో 4 నెలలు జీతమే ఉండదు.యూటీ ఎల్జీ ని కూడ పలు మార్లు కలిసి లెక్చరర్ లు విజ్ఞప్తులు చేసుకున్న దాఖలాలు ఉన్నాయి. ఆందోళనలు కూడ చేస్తూనే ఉన్నారు. ఉద్యోగాల పర్మనెంట్ విషయం అయితే పట్టించుకునే వారే లేరు! కాంట్రాక్టు లెక్చరర్ ల కు ప్రభుత్వ ఉద్యోగం వయసు కూడ దాటే పరిస్థితి వచ్చింది. కాంట్రాక్టు లేబర్ కన్నా అద్వాన్నం అయిన పరిస్థితి ఉన్నది అంటే అతిషయోక్తి కాదు. జమ్మూ కాశ్మీర్ లో ప్రస్తుతం అసెంబ్లీ ఎన్నికలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రచారానికి వస్తున్న వారు, ముఖ్యంగా హెూమ్ మంత్రి అమిత్ షా లాంటి వారు ఆర్టికల్ 370 కోసం మాట్లాడి వెళ్ళిపోతారు.దాని రద్దు గొప్ప పనిగా చెప్పుకుంటారు.

**గోడు వినే వారే లేరు**

తమగోడు వినే వారు లేరు. అంటున్నారు, కాంట్రాక్టు లెక్చరర్ లు!ప్రభుత్వ టీచర్స్ నియామకం కు సంబంధించి 2021 నుంచి ప్రక్రియ నడిచింది. షార్ట్ లిస్ట్ కూడ చేశారు.ఏమైందో తెలియదు, అంతా ఆగిపోయింది. యూజిసి ప్రకారం కాంట్రాక్టు లెక్చరర్ లకు జీతం ఇవ్వడం లేదు.ప్రతీ సంవత్సరం అపాన్మెంట్, పోలీస్ ఎంక్వయిరీ, సిఐడి ఎంక్వయిరీ చేస్తారు. అకాడమిక్ అరెయింజ్మెంట్ అని ఒకసారి అంటారు, ఒక సారి కాంట్రాక్టు లెక్చరర్ అంటారు, మాకు ఒక పర్మనెంట్ డిసిగ్నేషన్ లేదు అంటూ వారు వాపోయే పరిస్థితి ఉన్నది. కనీసం ఎన్నికల ముందు అయినా, ఓట్ల కోసం తమని పర్మనెంట్ చేస్తారని, లేకుంటే కనీసం యూజిసి నామ్స్ ప్రకారం జీతం అయినా ఇస్తారని భావించినా, అది కూడ జరిగేట్టు లేదని వారు పేర్కొంటున్నారు.తాము ఏడాదికి ఒకసారి రిటైర్ అయి, మళ్ళీ అప్పుయింట్ అవుతామని, వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**వివక్ష ఎందుకు?**

తాము దేశం నాగరికులం కాదా? మా పట్ల ఇంత వివక్ష ఎందుకు? మేము చదువు చెప్పేది ప్రభుత్వ కళాశాలల్లో నే కదా అంటున్నారు వారు, మరో వైపు మ్యాత్స్ టీచర్ ఫిలోసఫీ చెప్పాలి, సోషాలజీ చెప్పేవారు, మ్యాథ్స్ చెప్పాలి, బోటోనీ చెప్పాల్సిన వాళ్ళు ఇతర సబ్జెక్ట్ చెప్పాలి, ఇలా అయితే చదువులు ఎలా సాగుతాయి. ఇప్పటికైనా 370 రాజకీయం పక్కన బెట్టి, ఏది ప్రయోజనకరమో, ప్రజలు ఏది కోరుకుంటున్నారో అది చేయాలి!లెక్చరర్ల వేతనాలు యూజిసి నామ్స్ ప్రకారం ఇచ్చి, కొంతైనా వారు తృప్తి కరంగా చదువులు చెప్పే, జీవించే పరిస్థితులను కల్పించాలి.

**గుర్తింపు పత్రాల స్వీకరణ సంబురమేనా..!**

సింగరేణిలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల అధికార పత్రాలు స్వీకరణను ఒక సంబురం లాగా సింగరేణి ప్రధాన సీఎండీ కార్యాలయంలో చేశారు. ఇల్లు అలుకంగానే పండుగ కాదు సోదరులారా! ఇదో పెద్ద గురుతర భాద్యత!ఆశమాషి కాదు!సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరిగిన 8 నెలలకు అంటే ఎన్నికలు డిసెంబర్ 27, 2023 న జరిగితే ఈనెల 9 న సోమవారం గెలిచిన యూనియన్లకు కార్మిక శాఖ గుర్తింపు పత్రాలను అంద జేయడం జరిగింది. సెంట్రల్ డిప్యూటీ సిఎల్సి డి. శ్రీనివాసులు, సింగరేణి సీఎండీ ఎన్. బలరాం లు ఈ పత్రాలను అందజేశారు.

**గుర్తింపు సంఘంగా 4 వసారి ఏఐటీయూసీ**

సింగరేణిలో గుర్తింపు సంఘం గా ఏఐటీయూసీ అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ విజయం సాధించగా యూనియన్ గుర్తింపు పత్రాన్ని యూనియన్ సింగరేణి గుర్తింపు కార్మిక సంఘంగా కొత్తగూడెం శాసనసభ్యులు, సిపిఐ శాసన సభా పక్ష నేత,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తదితర నాయకులు అందుకున్నారు. ప్రతినిధ్య హెూదాతో పత్రాన్ని ఐఎన్ టీయుసి సెక్రటరీ జనరల్ బి. జనక్ ప్రసాద్ అందుకున్నారు. సింగరేణి యాజమాన్యం యూనియన్ కార్యకర్తలకు యూనియన్ శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తారు. ఐఎన్టీయుసి సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కాంపెల్లి సమ్మయ్య, ఉపాధ్యక్షులు నర్సింహారెడ్డి, ధర్మపురి, ప్రధాన కార్యదర్శి త్యాగరాజన్, అక్రం తదితరులు పాల్గొన్నారు.జనరల్ మేనేజర్ సీడిఎం సుభాని పాల్గొన్నారు.

**రెండు ఏండ్ల కాలపరిమితి**

యూనియన్ల గుర్తింపు, ప్రాతినిధ్య కాలపరిమితి రెండు ఏండ్లు ఉంటుంది. సింగరేణి లో ఇప్పటి వరకు 1998 నుంచి ఎన్నికలు జరుగడం ఇది ఏడో సారి, నాలుగు సార్లు ఏఐటీయూసి కి గుర్తింపు లభించిగా, బిఆర్ఎస్ అనుబంధ టీబీజీకెఎస్ కు రెండు సార్లు, ఐఎన్టీయుసికి ఒకసారి గుర్తింపు లభించించింది. ప్రస్తుతం నాలుగవ సారి గుర్తింపును ఏఐటీయూసీ పొందింది. సింగరేణి కాలరీస్ లో గుర్తింపు సంఘం యూనియన్ కు పవర్స్ బాగానే ఉంటాయి. ప్రోటోకాల్ ఉంటుంది. ప్రాతినిధ్య సంఘంకు కూడ తాను గెలిచిన ఏరియా లోనూ గుర్తింపు సంఘం తర్వాత స్థానమే ఉంటుంది. ఏది ఏమైనా సింగరేణి లో ఇప్పుడు గుర్తింపు



**ఎండి.మునీర్**
సీనియర్ జర్నలిస్ట్, విశ్లేషకులు
9951865223

సంఘం ముందు చాలా సమస్యలు ఉన్నాయి. అందులో ప్రధానమైంది బొగ్గు బ్లాక్ లు సాధించడం, సింగరేణి ఫ్యూచర్ కోసం ఆలోచించడం, ఖాళీల భర్తీ, కార్మికులకు స్వంత ఇంటి పథకం ను అమలు చేయించడం, మారు పేర్ల సమస్యను పరిష్కరించడం, వృధా గా పడి ఉన్న కంపెనీ పాత క్వార్టర్ లను తమకు కనీస ధరకు యాజమాన్యం ఇస్తే కొనుగోలు చేసుకుంటామని ముందుకు వస్తున్న, కోరుతున్న మాజీ కార్మికులు,సర్వీస్ లో ఉన్న కార్మికులకు ఇప్పించే ప్రయత్నం చేయడం, పెండింగ్ లో ఉన్న 2023/ 24 సంవత్సరపు లాభాల వాటా చెల్లింపులు, రిటైర్డ్, సర్వీస్ లో ఉన్న కార్మికుల వైద్య సౌకర్యం సమస్య తీవ్రంగా ఉంది. ఇలాంటి సమస్యలు ఉన్నాయి, ముందు స్ట్రక్చర్డ్ సమావేశం పెట్టి కొన్ని ప్రధాన సమస్యల మీద నిర్ణయాలు తీసుకోండి. అవినీతి, అక్రమాలు, అశ్రీత పక్షపాతం లేని, మోసం, దగా లేని, నీతి, నిజాయితీ గల యూనియన్‌గా గుర్తింపు యూనియన్, ప్రాతినిధ్య యూనియన్‌లు పని చేయాలి. కార్యకర్తలు, నేతలు ఉచిత మస్టర్ లకు, ప్రోటోకాల్ యావలో పడి ఆగమాగం కాకుండా, అన్ని రిజిస్టర్డ్, జాతీయ యూనియన్ లను కలుపుకుని ముందుకు వెళ్ళాలి. కార్మికులకు యూనియన్ల మీద ఉన్న నమ్మకంను వమ్ము చేయవద్దు. ఎందుకంటే నెత్తి మీద ఎక్కించుకున్నవారే నేలకేసి కొడతారు. సింగరేణి కార్మికులు అలా నేలకేసి కొట్టిన రాజకీయ నేతలు, పార్టీ లు కూడ ఉండడం తెలిసిందే. గతంను, గత ఓటములను గుణపాఠాలుగా తీసుకుని మసలాలి. సంస్థ వృద్ధి, కార్మికుల ప్రయోజనం ముఖ్యం అనేది గుర్తెరిగితే మంచిది. ఆల్ ది బెస్ట్ టూ ఎవరీబడీ.







# జర్నలిజంలో ముఖ్యమంత్రి నిజానిజాలు



గాంధీ విగ్రహం వద్ద పోలీసులతో ఉన్న గ్రామస్థుల సంఖ్యకంటే గ్రామపంచాయతి వద్ద మాతో(విలేకరులతో)ఉన్న స్థానికుల సంఖ్య ఎక్కువ. ఊరి ప్రవేశంలో జనశక్తి నక్సల్స్ దళంతో గల గ్రామ ప్రజలు ఇంకా అధికం. సిరిసిల్ల సెగ్మెంట్ లోని ఒక ఊరిలో 1990 దశకంలో ఒక రోజు విధి నిర్వహణలో ఏకకాలంలో గమనించిన ఆ సన్నివేశ సారం ఏమిటంటే..ప్రజలకు "అన్న"ల తర్వాత అంతటి నమ్మకం ఉండింది విలేకరులపైనే. తమ కష్టాలను లోకానికి తెలిపేది పత్రికలు, పాత్రికేయులేనని గాఢంగా విశ్వసించేవారు. ఆమేరకు ఎంతో గౌరవించే వారు. చాలా మర్యాద ఇచ్చేవారు.

కోర్టులే లేకుంటే మేము ఏమైపోయేవారిమో, మీడియానే లేకుంటే, వెలుగులోకి తెచ్చే విలేకరులే లేకుంటే మా బతుకులు ఏమైపోయేవో అనేవి వింటుంటాం. ప్రభుత్వమే లేకుంటే, ఫలానా డిపార్టుమెంటే లేకుంటే మా జీవితాలు ఏమైపోయేవో అనేవి మాత్రం విన్నామా! ఎపుడైనా? సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ కు గల అంతటి ఆదరణ రాను రాను వేగంగా సన్నగిల్లుతోంది. నిజాయతీ, నిబద్ధత మసకబారుతున్నది. ఇపుడు రిపోర్టరు అనగానే అదోలా చూస్తున్నారు! పచ్చిగా పేర్కొనాలంటే జర్నలిస్టులం అని చెప్పుకోడానికే ఇబ్బందిగా మారుతోంది.

జనంసాక్షి

**ఆ మార్పే "మార్పు" దిశగా..**


మరీ ముఖ్యంగా పాతికేళ్ళలో వచ్చిన ఈ అవాంఛనీయమైన మార్పే ప్రస్తుత ఇందిరమ్మ రాజ్యంలో "మార్పు" ట్యాగ్ లైన్ తో ఆశీనులైన పాలకులు ఎత్తిచూపేలా చేసింది. ఇపుడు నిజానిజాలతో పని లేదు. అంశాల వారీగా వాస్తవికతలతో అవసరం లేదు. ఎటొచ్చీ పేపర్లు, ఛానళ్ళ "లైన్" మాత్రమే ప్రామాణికం! అందుకు తగిన విధంగా ప్రజలను ట్యూన్ చేసి, సమాజాన్ని ప్రభావిత పరిచే ఎత్తుగడల యాజమాన్యాలు నిర్దేశించేదే వేదం. వారి గీత దాటి సత్యాలే గీటురాయిగా వృత్తి ధర్మానికి పోతే మూడినట్లే. ఆ మేరకు న్యూస్ కు వ్యూస్ కు మధ్య రేఖను సౌకర్యంగా చెరిపేశారు. సత్యాసత్యాలతో నిమిత్తం లేకుండా, విశాల దృక్పథంతో అక్కెర లేకుండా ఏది చదవినా కరెక్ట్ అనిపించే నాసిరకం ఎజెండానే మేనేజ్మెంట్లు ఇంజెక్ట్ చేస్తుండటమూ జర్నలిస్టుల ప్రభను తగ్గిస్తున్నది. అలాంటి చెత్త చాకిరి చేయలేక వైదొలగే అనుభవజ్ఞ పాత్రికేయులు సొంతంగా డిజిటల్ మీడియాలోకి ఎంటర్ అవుతున్నారు. నిజానికి జర్నలిజమే వృత్తిగా అంతకుమించి ప్రాణంగా భావించే వారిలో అనేకులు మరో వ్యాపకంలో ఇమడలేరు. అందుకే ఏదో ప్లాట్ ఫాం ద్వారా సమాజంతో అనుబంధాన్ని కొనసాగిస్తుంటారు. ఇదే లోకంగా బతకలేక బతుకుతుంటారు. ఎంతో మనసు నిలిపి, శ్రమ పడి, నిర్మొహమాటంగా, ధైర్యసాహసాలతో బాధ్యతలు నెరవేర్చే జర్నలిస్టులకు అయాచితంగా, తేలికగా దక్కే బిరుదు "బ్లాక్ మెయిలర్"! (అసలు బ్లాక్ మెయిలర్లు మాత్రం సురక్షితం)

వృత్తిగతంగా గిట్టని వ్యక్తులకు ఇదొక్కటే బ్రహ్మాస్త్రం. ఇలా ఎన్నో విధాలుగా నలిగిపోతూ దీర్ఘకాలిక జబ్బుల పాలైన జర్నలిస్టులెందరో. ఒకప్పుడు విలేకరులను మైనారిటీలుగా ట్రీట్ చేసే వారు. పిడికెడంత మంది ఉండే వీరితో ఏమవుతుందిలే అని దౌర్జన్యాలకు తెగబడేవారు. తెలంగాణలో ఇపుడు అక్రెడిటేషన్ జర్నలిస్టులే 24 వేల మంది! బ్రహ్మాండమైన బలగం. కానీ ఇదే సంఖ్య పెద్దలకు భారంగా తోస్తున్నట్లుంది! రాజకీయ రంగం సహా ఆయా సెక్టార్లలో అయోగ్యులు చొరబడినట్లే.. జర్నలిజాన్ని పలుచన చేసే వారు మోపయ్యారు. జర్నలిస్టు ముసుగు తొడిగిన ఎర్నలిస్టులను కనిపెట్టి అక్రెడిటేషన్ కు దూరం చేసే భావ సారూప్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి కుదిరింది. జీహెచ్ఎంసీ లోని పేట్ బషీరాబాద్ లో అపరిష్కృత భూమి పత్రాల పంపిణీకి మోక్షం తెచ్చిన ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి 1,105 సీనియర్ జర్నలిస్టు కుటుంబాల దృష్టిలో గొప్పగా నిలిచారు. ఫోర్త్ కమ్ ఫ్యూచర్ సిటీని ఉటంకిస్తూ తతిమ్మా పాత్రికేయుల్లో ఆశలు సజీవం చేశారు. ఆ సందర్భాన్నే దిన పత్రికలు-న్యూస్ టెలివిజన్ ఛానళ్లు-ఓనర్లు-పాత్రికేయులు అనే ఓవరాల్ అంశానికి యూట్యూబ్ ఛానెల్స్ పోకడనూ జోడించి స్థితిగతులను ఎత్తిచూపారు. హైడ్రాను ఫీల్డులోకి తోలినట్లే.. జర్నలిజంలోని నిజానిజాల తుట్టెను కదిపారు. ఎవరి చేయి వారి నెత్తినే పెట్టినట్లు..ప్రక్షాళన బరువునూ లౌక్యంగా, డిప్లొమాటిక్ గా మీడియా అకాడమీ, జర్నలిస్ట్ సంఘాల మీదే ఉంచారు. సాధనా సంపత్తి బాపతు రిచ్ ప్లాట్ ఫాంలతో అక్కెర లేకుండా జనాలకు రీచ్ అయ్యే, బాగా ఆకర్షించే మాధ్యమాల యుగంలో సత్యాన్వేషణే సవాలు. నిజమైన జర్నలిజం బతికి, వర్ధిల్లితే చాలు!



**ఇల్లెందుల దుర్గాప్రసాద్**
**సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు**
**హైదరాబాద్, 9440850384**

# ఆత్మహత్యలు వద్దు - నిండైన జీవితం ముద్దు



8 సెప్టెంబర్ 2024 నాడు మహారాష్ట్ర థానేలో 28 ఏళ్ల సివిల్ సర్వీసెస్ ఔత్సాహికుడు భవనంలోని ఎనిమిది అంతస్తుల నుండి దూకి ఆత్మహత్య చేసుకున్నాడనే వార్త మనసును కలచి వేసింది. నేడు భారతదేశం ఎదుర్కొం టున్న అతిపెద్ద ప్రజారోగ్య సంక్షోభం ఆత్మహత్య. యువతలో మరణానికి ఇది ప్రధాన కారణం. ఆత్మహత్య అనేది సంక్లిష్టమైన మానవ ప్రవర్తన. తమ జీవితాన్ని అంతం చేయాలనే లక్ష్యంతో తనకు తానుగా చనిపోవడాన్ని ఆత్మహత్య అంటారు. మన దేశంలో ప్రతీ యేడాది లక్షల మంది ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. దేశ చరిత్రలో 2022లో అత్యధికంగా 1,70,924 ఆత్మహత్యలు నమోదయ్యా యి. ఈ విషయాన్ని 4 డిసెంబర్ 2023న జాతీయ నేర గణాంక సంస్థ (నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో) విడుదల చేసిన తాజా నివేదిక తెలిపింది. 2021తో పోలిస్తే ఇది 4.2 శాతం అధికం. ఇదే కాలంలో ఆత్మహత్యల రేటు కూడా 3.3 శాతం పెరిగింది. సంవత్సరంలో ప్రతి లక్ష జనాభాకు ఆత్మహత్యలు చేసుకున్న వారి సంఖ్యను ఆత్మహత్యల రేటుగా పిలుస్తారు. ఇది 2022లో 12.4 గా ఉంది. ఆత్మహత్యలు చేసుకుంటున్న వారిలో విద్యార్థులు, రైతులు కూడా ఉంటున్నారు. 2022లో, వ్యవసాయ రంగంలో 5,207 మంది రైతులు, 6,083 మంది వ్యవసాయ కార్మికులు మన దేశంలో ఆత్మహత్య చేసుకున్నారు. దేశంలోని మొత్తం ఆత్మహత్య బాధితుల్లో వీరి శాతం 6.6% గా ఉంది.


**దేశంలో పరిస్థితి:** 22,746 (13.3%) ఆత్మహత్యలతో మహారాష్ట్ర మొదటి స్థానంలో ఉండగా తమిళనాడు 19,834 (11.6%), మధ్యప్రదేశ్ 15,386 (9.0%), కర్నాటక 13,606 (8.0%), పశ్చిమబెంగాల్ 12,669 (7.4%) లతో తరువాత నాలుగు స్థానాలలో నిలిచాయి. సగానికి పైగా ఈ ఐదు రాష్ట్రాలలో నమోదవ్వగా మిగిలిన సగం 23 రాష్ట్రాలతో పాటుగా కేంద్రపాలిత ప్రాంతాల ఖాతాల్లోకి వెళ్లాయి. మన తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ 9980 (5.8%)తో 7 వ స్థానములో ఉండగా, ఆంధ్రప్రదేశ్ 8908 (5.2%)తో 9 వ స్థానంలో ఉంది. ఆత్మహత్యల రేటులో 43.1 మంది మరణలతో సిక్కిం ప్రథమ స్థానంలో ఉండగా అండమాన్ నికోబార్ 42.8, పుదుచ్చేరి 29.7 రెండవ, మూడవ స్థానాలలోను, తెలంగాణ 26.3, ఆంధ్రప్రదేశ్ 16.8 మరణాలతో వరుసగా ఆరు, పద్నాలుగు స్థానాల్లో ఉన్నాయి. చివరి స్థానంలో బీహార్ 0.6 తో ఉంది. 2022లో జరిగిన మొత్తం ఆత్మహత్యలలో 18 నుండి 30 సంవత్సరాల వయస్సు గల యువకులు 35% ఉన్నారు. ఇది అత్యధిక వాటా. 30 నుండి 45 సంవత్సరాల వయస్సు గల పెద్దలు 32% ఉన్నారు. 2021 నుండి 2022 మధ్యకాలంలో ఆత్మహత్యలు మిజోరంలో 54.5% అత్యధికంగా పెరిగాయి. తరువాత జమ్మూ కాశ్మీర్‌లో 30.8%, జార?ండ్‌లో 19.5% పెరిగాయి. ఈశాన్య ప్రాంతంలోని పొరుగున ఉన్న మణిపూర్‌లో అత్యధికంగా 46.9% క్షీణత నమోదైంది. పెద్ద రాష్ట్రాలలో హిమాచల్ ప్రదేశ్‌లో నివేదించబడిన ఆత్మహత్యలలో గణనీయమైన తగ్గుదల ఉంది, 2021 నుండి 2022 మధ్య 28% తగ్గింది. బీహార్, పశ్చిమ బెంగాల్, పంజాబ్‌లలో ఆత్మహత్యలు వరుసగా 15%, 6.2%, 6.1% తగ్గాయి.

**విద్యార్థుల పరిస్థితి :** మొత్తం ఆత్మహత్యల సంఖ్య ఏటా 2% పెరిగితే, విద్యార్థుల ఆత్మహత్యలు 4% పెరిగాయని ప్రతిష్ఠాత్మక ఐసి3 సంస్థ తెలిపింది. 2022లో బలవంతంగా ప్రాణాలు తీసుకున్న విద్యార్థుల సంఖ్య 13,044 గా ఉంది. ఈ సంఖ్య ముందరి ఏడాది 6,654. అత్యధిక విద్యార్థుల ఆత్మహత్యలతో మహారాష్ట్ర 1764 అగ్రస్థానంలో ఉండగా, తమిళనాడు 1416, మధ్యప్రదేశ్ 1340, ఉత్తరప్రదేశ్ 1060, జార?ండ్ 824 తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. దేశంలో జరిగిన మొత్తం విద్యార్థుల ఆత్మహత్యల్లో ఏకంగా 49% ఈ ఐదు రాష్ట్రాలలో జరగడం గమనార్హం. అపఖ్యాతి పాలైన కోటా కోచింగ్ సిటీతో రాజస్థాన్ 571 మంది విద్యార్థుల ఆత్మహత్యలతో పదో స్థానంలో ఉంది.


**ఆత్మహత్య నిరోధక వ్యూహం:** భారతదేశం తన జాతీయ ఆత్మహత్య నిరోధక వ్యూహాన్ని కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ 21 నవంబర్ 2022న మొదటి ఆత్మహత్య నిరోధక విధానాన్ని ప్రారంభించింది. 2025 నాటికి సమర్థవంతమైన నిఘా యంత్రాంగాలను ఏర్పాటు చేయడం, 2027 నాటికి ప్రతీ జిల్లాలో మానసిక ఆరోగ్య కార్యక్రమం ద్వారా ఆత్మహత్య నిరోధక సేవలను ఏర్పాటు చేయడం, అన్ని విద్యా సంస్థలలో 2030 నాటికి మానసిక ఆరోగ్య పాఠ్యాంశాలను చేర్చడం ద్వారా 2030 నాటికి ఆత్మహత్య మరణాలను 10% తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంది.

జనక మోహన రావు దుంగ

# మనందరి గొడవే కాళోజీది



పండితులకు మాత్రమే అర్థం అయ్యేలా రచనలు చేసిన వాళ్లే చరిత్ర లో గొప్ప గొప్ప వాళ్లుగా కీర్తించే రోజులు. ప్రజా కవి కాళోజీ మాత్రం పేదల కష్టాలు, కన్నీళ్లు, గోసలను తన కవితలుగా అల్లాడు. సమాజంలో అన్యాయాన్ని ఎదిరించినవాడే నాకు ఆరాధ్యుడు అని గర్వంగా ప్రకటించి బతికినంత కాలం ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజా కవి కాళోజినారాయణ రావు. కాలాతీత కవితలే మన కాళోజివి. తెలంగాణ వేరైతే తెలుగు బాష మారు స్తారా? పండిన వరి కుంకుల గింజ రాలనంటుందా? కోర్టు అధికారం ఐపీసీ మారుతుందా? ప్రాజెక్టులు కట్టకున్నా నీరు ఆగనంటుందా? ఇలా తెలంగాణ కోసం తన గొంతును బతికినంత కాలం వినిపిస్తూ ఉండేవాడు. ఈ సందర్భంగా కాళోజీ మనల్ని తట్టిలేపుతున్న కవితలు. నీ బానిసను కానను నేను, తొత్తు కొడుకునసలే కాను ఇష్టం వచ్చినట్లు, నా మనస్సుకు నచ్చినట్లు, మాట్లాడుతా రాస్తా ప్రకటిస్తా. పుట్టక నీది చావు నీది, బతుకంతా దేశానది అంటూ ఎలుగెత్తి చాటిన మహాకవి. అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి.. అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అన్యాయాన్ని ఎదిరించినవాడే నాకు ఆరాధ్యుడు అంటూ ప్రకంటించిన ప్రజాకవి మన కాళోజీ నారాయణ రావు. అన్నపు రాసులు ఒక చోట, ఆకలి మంటలు ఒక చోట, సంపదలన్నీ ఒక చోట గంపెడు బలగం ఒక చోట, తనువులు ఉండేది ఒక చోట, తలపులు ఒక చోట అనుభవంతా ఒక చోట, అధికారం ఒక చోట. "మనిషి ఎంత మంచివాడు, చనిపోయిన వాని చెడును వెను వెంటనే మరిచిపోతాడు, కానీ మంచి తలుస్తాడు, మనిషి ఎంత చెడ్డవాడు బతికున్న వాని మంచిని గుర్తించడు, కానీ వాని చెడులను వెతికి మరీ గెలుకతాడు". ఇలా మనుషుల లోపటున్న మంచి చెడులను పామరులకు కూడా అర్థం అయ్యే రీతిలో చెప్పాడు. ప్రభుత్వాలు ప్రజలను పీడిస్తున్నడు తనదైన శైలిలో ఇలా విమర్శ చేసాడు. "నమ్మికొని అధికారము ఇస్తే నమ్మకము పోగొట్టుకుంటివి, పదవి అధికారము బూని, పదిలముగా తల బోడిజేస్తివి దాపునకు రాననుచు చనువుగా టోపి పెడితివి లాభపడితి". నామరూపాలు అనంతం, ఎవనిది వానికే వసంతం ఒక సిద్ధాంతం పూసినపుడు కసి, మరొక దాన్ని చేస్తుంది మసి ఊబిలో పడిన ప్రతివాడు, ఆనందాబ్ధి అంటాడు. ఏడు మారినా, ఈడు ముదిరినా, ఏమి మారినది లోకం, రాయి విసిరినా, రాకెట్టు విసిరినా గిట్టని వానిని కొట్టుటకే కదా, ఆకు కట్టిన, కోక చుట్టినా, తోచిన కాడికి దాచుటకే కదా, హారతిచ్చినా, అడ్రెసిచ్చినా, పొగిడి మన్ననలు పొందుటకే కదా. రఘుపతి రాఘవ రాజారాం, రామ్ తోవకు రానే రాం పతీత పావన సీతారాం, పతితుల మార్గాన్నే పోతాం ఆనకట్ట మట్టితో పోస్తాం, వాన మీద తప్పును తోస్తాం కష్టజీవులే నా దేవుళ్లు అని ప్రకటించిన కాళోజీ 1914 సెప్టెంబర్ 9న జన్మించాడు. విద్యార్థి దశ నుంచి పోరాటలు చేశాడు. నగర బహిష్కరణకు గురైనా...రాజ్యం వేధింపులు ఉన్నా ప్రజల పక్షానే ఉన్నాడు. కాళోజీ పుట్టిన రోజును తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించింది ప్రభుత్వం. ఇన్నేండ్లకు ఆయన జన్మదినం సందర్భంగా భాషా సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన నలిమెల భాస్కర్ గారికి కాళోజీ సాహిత్య పురస్కారం రావడం ఆ అవార్డుకే వన్నె తెచ్చింది అనడంలో ఎలాంటి సందేహం లేదు.



**మిడివెల్లి సంతోష్**
**సీనియర్ జర్నలిస్ట్, 9676036800**

# భాస్కర్ అన్నకు కాళోజి పురస్కారం



మొన్న జగన్నాథం అన్నకు దాశరథి పురస్కారం. నేడు నలిమెల భాస్కర్ అన్నకు కాళోజి పురస్కారం. ఈ ఇద్దరూ తెలంగాణ భాషకు, భావానికి నిలువెత్తు వారధులు. వారు మా 'మానేటి' పెన్నిధులు అయినందుకు గర్విస్తున్నాం. నిశ్శబ్ద నిఘంటువు, మా నారాయణపురం బిడ్డ భాస్కర్ అన్నకు ఈ సందర్భంగా హృదయ పూర్వక శు భాకాంక్షలు.

కవిత్వము, కథ, అనువాదము, భాష, బోధనా రంగాలకు వారు చేసిన నిర్విరామ కృషికి అభివాదాలు.

జనంసాక్షి

**కందుకూరి రమేష్ బాబు**

# అస్తిత్వ శిఖరం

కాళోజి అంటే
విప్లవ దుంధుభి
కాళోజి అంటే
ప్రజా కాహళం
కాళోజి అంటే
జనం వెంటనడిచే
రక్షణ కరవాలం
కాళోజి అంటే
యాస కూడా ప్రజల భాష
అతడి కవిత శ్వాస...

తెలంగాణ అస్తిత్వ నేత
పోరాటాల సంఘీభావ యోద్ధ
అతడి జయంతి
తెలంగాణ యువతకు స్ఫూర్తి
అనార్థుల వేదన వాదనల గీతి

జనంసాక్షి

**రేడియమ్**
**9291527757**

# అంగన్వాడీల సమస్యల పరిష్కారానికి కృషి

## మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**మల్కాజిగిరి,సెప్టెంబర్9(జనంసాక్షి)**

అంగన్వాడి టీచర్లకు మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేస్తానని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. అంగన్వాడీ టీచర్లు, సూపర్వైజర్లు, చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ స్వాతి ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని కలిసి తమ సమస్యలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. టీచర్లకు ప్రతి నెలా సమావేశం కోసం శాశ్వత భవన సముదాయాన్ని నిర్మించాలని, ఇప్పుడు తాత్కాలికంగా ప్రభుత్వ స్కూళ్ళలో సమావేశం నిర్వహిస్తున్నామని, సమావేశాలు ఉదయం నుండి సాయంత్రం వరకు జరగడంతో సరైన సదుపాయాలు లేక ఇబ్బంది పడుతున్నామని, అంగన్వాడీ సెంటర్లలో



కూడా సరైన టాయిలెట్స్ లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు. అంగన్వాడీ టీచర్ల సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని,పక్కా భవనం నిర్మించేంత వరకు ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సమావేశం ఏర్పాటు చేసుకుంటే దాని ఖర్చు తానే భరిస్తానని హామీ ఇచ్చారు. అంగన్వాడీ సెంటర్లలో తనకున్న పరిచయాల ద్వారా దాతల సహకారంతో అంగన్వాడీ టీచర్లు, పిల్లల కోసం సరైన సదుపాయాలను ఏర్పాటు చేయిస్తానని అన్నారు. నియోజకవర్గంలోని 77 అంగన్వాడీ కేంద్రాలను తానే స్వయంగా పరిశీలించి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ స్వాతి, సూపర్వైజర్లు జయశీల, వింధ్యావాహిని, అంగన్వాడీ టీచర్లు మీనాక్షి, రాణి, మమత, రాజ్యలక్ష్మి, శోభారాణి, రమాదేవి, విజయలక్ష్మి, సంధ్యా, భాగ్యరేఖ, వింధ్యా వాహిని తదితరులున్నారు.



# ఆలయ భూమిని పరిరక్షించాలి

**కేశంపేట్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :**

మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఆలయ గుడితో పాటు గ్రామకంఠం భూమిని పరిరక్షించాలని కోరుతూ అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు తహసిల్దార్ ఆజాం అలీ, ఇంచార్జ్ ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డిలకు ఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. గ్రామంలో సర్వేనెంబర్ 2లో ఉన్న ముత్యాలమ్మ గుడికి చెందిన 18 గుంటల భూమితో పాటు సర్వేనెంబర్ 1లో ఉన్న దాదాపు 500 గజాల గ్రామకంఠం భూమిని కొందరు వ్యక్తులు ఆక్రమించుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూమి ఆక్రమణపై గతంలో గ్రామ పంచాయతీ కార్యదర్శితో పాటు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఆలయ భూమితో పాటు, అన్యాక్రాంతమవుతున్న గ్రామకంఠ భూములను కాపాడాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో జంగయ్య, సాయిలు, కృష్ణ, గణేష్, నరేష్ ఉన్నారు.



# నిమ్స్ హాస్పిటల్లో ఘనంగా కాళోజి జయంతి

**ఖైరతాబాద్, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :**

కాళోజి జయంతిని నిమ్స్ మొదటి అంతస్థులోని లర్నింగ్ సెంటర్ లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిమ్స్ సంచాలకులు నగరి భీరప్ప కాళోజి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ఆశించినట్లు స్వయం పాలనలో రాష్టం ఎంతో అభివృద్ధి చెంది ముఖ్యంగా వైద్య రంగంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పేదలందరికి ఆరోగ్యశ్రీలో మెరుగైన వైద్యాన్ని అందించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ రిజిస్టర్ డా.శాంతి వీర్, మీడియా రిలేషన్ ఆఫీసర్ సత్యగౌడ్, శ్రీనివా సులు, తెలంగాణ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు రాజ్ కుమార్, శ్రీనివాస్ రావు, లైజ నింగ్ ఆఫీసర్ మార్త రమేష్, రాధిక పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

# ప్రజల్లో సామాజిక రాజకీయ చైతన్యాన్ని తెచ్చిన కాళోజీ



- **నిజాం నిషేధ ఆజ్ఞలపై పోరాడిన యోధుడు**
- **వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**

ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన కాళోజీ కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం తెలంగాణ భాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలను కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో నిర్వించడం జరిగింది. ముందుగా జ్యోతి ప్రజ్వలన గావించి కాళోజీ నారాయణరావు చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అదనపు కలెక్టర్‌లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..సామాజిక సమస్యలపై నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా స్పందించే వ్యక్తిత్వం కాళోజీది అన్నారు. సత్యాగ్రహ మహోద్యమంలో పాల్గొని పిన్న వయసులోనే జైలు జీవితం గడిపారని కలెక్టర్ తెలిపారు. విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వం నిషేదాజ్ఞలకు వ్యతిరేఖంగా పోరాటం సల్పిన గొప్ప నాయకులు కాళోజి అన్నారు. జయంతి వేడుకలో సామాజిక కార్యకర్తలు బందప్ప నర్సప్ప గౌడ్, సంగీతపు రాజలింగం లు కాళోజీ జీవన శైలి, కవిత్వంలో ఆయన వాడిన పదజాలంపై కవితా సంపుటితో వివరించారు. ఈ సందర్భంగా వీరిని జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ హనుమంతరావు, బీసీ, ఎస్సీ అభివృద్ధి అధికారులు ఉపేందర్, మల్లేశంలతో పాటు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గ్రామ పంచాయతీని మున్సిపాలిటీలో విలీనం కానివ్వం

## నేషనల్ హైవేపై ధర్నా నిర్వహించిన గ్రామస్తులు

**శంషాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**

మున్సిపాలిటీ వద్దు గ్రామ పంచాయతీ ముద్దు, తమ గ్రామ పంచాయతీని మున్సిపాలిటీలో విలీనం కానివ్వమంటూ సోమవారం ఘన్సిమియా గూడా గ్రామస్తులు రాజకీయలకు అతీతంగా గ్రామపంచాయతీ నుండి మెయిన్ రోడ్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ ఘన్సిమియగూడ గ్రామని గ్రామ పంచాయతీ గానే కొనసాగించాలన్ని, గ్రామ ప్రజలకు తీవ్ర అన్యాయం చేయొద్దని, గ్రామ కార్యదర్శి తప్పుడు తీర్మానన్ని పై అధికారులకు సమర్పించిది, తప్పుడు సమాచారం ఇచ్చినందుకు గ్రామ కార్యదర్శిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం రోడ్డుపై బైఠాయించారు, నేషనల్ హైవే పై భారీగా ట్రాఫిక్ జాం కావడంతో పోలీసులు వారిని వారించి ట్రాఫిక్‌ని నియంతించారు. కార్యక్రమంలో జిల్లా ఆనంద్, జగన్ గౌడ్, మల్లేష్ గౌడ్, రాంనాథ్, రవీందర్, వెంకటేష్, నందు, రాజు, ఇమ్రాన్, చంద్రయ్య, నర్సింహా, ప్రభావతి, మణెమ్మ, అనిత, రజియా, శ్రీకాంత్, రహీం, హబీబ్ గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యలు సత్వరమే పరిష్కరించాలి

## రుణమాఫీపై వచ్చే ఫిర్యాదులు వెంటనే పరిష్కరించండి

## జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్ జిల్లా బ్యూరో సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, ఆర్డిఓ వాసు చంద్రలతో కలిసి ప్రజల నుండి 199 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కార దిశగా అధికారులు పనిచేయాలన్నారు. భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు.రుణ మాఫీ మాఫీపై వస్తున్న ఫిర్యాదుల పట్ల వ్యవసాయ అధికారులు పరిశీలించి రుణ మాఫీ మాఫీ కాక పోవడానికి గల కారణాలను తెలుసుకొని సమస్య పరిష్కార దిశగా పని చేయాలని కలెక్టర్ సూచించారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను రైతుల పొలాల వద్దకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ భవనాలు, ఇండ్లు దెబ్బతిన్నట్లయితే వివరాలు ఇవ్వాలన్నారు.ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యం

## ట్రాఫిక్ సిబ్బందికి నూతన టోపీలు అందజేసిన కమీషనర్

**మల్కాజిగిరి, సెప్టెంబర్ 9(జనంసాక్షి)**

రాచకొండ పరిధిలో పోలీసు సిబ్బంది సంక్షేమ చర్యలలో భాగంగా రాచకొండ ట్రాఫిక్ వింగ్ సిబ్బందికి నేరెడ్ మెట్‌లోని రాచకొండ కమిషనర్ కార్యాలయంలో తెల్లటి టోపీలను రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ..సిబ్బంది శ్రేయస్సుకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామని, రాచకొండ పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ కోసం అహర్నిశలు కృషి చేస్తున్న సిబ్బందికి ఈ టోపీలు ఒక చిరు ప్రశంస అని, వారికి విధి నిర్వహణ మరింత సులభతరం అవుతుంది అని పేర్కొన్నారు.క్షేత్ర స్థాయి విధుల నిర్వహణలో ట్రాఫిక్ విభాగ సిబ్బంది రోజువారీ విధుల్లో పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్న కమిషనర్ తక్షణమే స్పందించి ఎండలు మరియు వర్షం నుండి సిబ్బందికి మరింత సౌకర్యాన్ని మరియు రక్షణను



అందించే ఉద్దేశంతో కొత్తగా రూపొందించిన టోపీలను ట్రాఫిక్ సిబ్బంది అందరికి అందించనున్నారు. గతంలో ట్రాఫిక్ సిబ్బందికి ఇవ్వబడ్డ వైట్ హెల్మెట్‌ల బరువు సుమారు 365 గ్రాములు కాగా కొత్త ట్రాఫిక్ టోపీల బరువు 165 గ్రాములు మాత్రమే అనగా 200 గ్రాములు తేలిక. తద్వారా రోజువారీ విధుల నిర్వహణలో ఈ టోపీలు సులభంగా ఉపయోగించడం మరియు మరింత సౌకర్యవంతంగా ఉంటాయి. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు డిసిపి,ట్రాఫిక్-2 ఇతర ట్రాఫిక్ అధికారులు పాల్గొన్నారు.

# విమానంలో ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన మళయాల నటుడు

**శంషాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**



విమానంలో ప్రయాణికుల పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని వచ్చిన ఫిర్యాదుతో మళయాల నటుడు వినాయకన్ ను విమానాశ్రయంలో పోలీసులు అరెస్టు చేశారు. కోచ్చి నుంచి వచ్చిన ఇండిగో విమానంలో మళయాల నటుడు వినాయకన్ తోటి ప్రయాణికులతో అసభ్యంగా ప్రవర్తిం చడానికి సిఐఎస్ఎఫ్ అధికారులు ఫిర్యాదు చేశారు. శంషాబాద్ ఎయిర్పోర్ట్ పోలీసులకు ఫిర్యాదు రావడంతో శంషాబాద్ విమానాశ్రయంలో మళయాల నటుడు విజయకన్ అరెస్టు చేసి సొంత పూచికతతో విడుదల చేశామని పోలీసులు తెలిపారు.

# నిర్ణీత గడువులోపు టీజీ ఐ పాస్ అనుమతులు ఇవ్వాలి



## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

నిర్ణీత గడువులోపు టీజీ ఐ పాస్ అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన టీజీఐ పాస్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ..నెల నెలా సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. చివరగా టీజీ ఐపాస్ సమావేశం ఎప్పుడు జరిగిందని సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. సమావేశపు ఎజెండాలోని వివిధ అంశాల గురించి పరిశ్రమల శాఖ జిఎం మహేశ్వర్ కలెక్టర్‌కు వివరించారు. టీజీ ఐపాస్ కింద 19 పరిశ్రమలు 58 అనుమతుల కోసం సంబంధిత శాఖలలో దరఖాస్తు చేసుకోగా వాటిలో 45 అనుమతులు మంజూరయ్యాయని, మిగతావి ప్రాసెస్ లో ఉన్నాయని జీఎం. తెలిపారు. అలాగే టీ ప్రైడ్ పథకం కింద ఎస్సీ, ఎస్టీ, పిహెచ్‌సిలకు చెందిన 79 దరఖాస్తుదారులకు సబ్సిడీ మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ట్రైనీ కలెక్టర్ గరిమా నరుల, ఆర్డీవో మేఘా గాంధీ, జిల్లా టౌన్ ప్లానింగ్ అధికారి కిరణ్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఖలీల్, ఎస్టీ కార్పొరేషన్ అధికారి కన్యాకుమారి, లీడ్ బ్యాంకు మేనేజర్, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధికారి, సబ్ రిజిస్టార్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయండి

## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ విజయేందిర భోయి



**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**

సోమవారం రాత్రికి లేదా మంగళవారం ఉదయం మనకు కొత్తచెరువు పూర్తిగా నిండే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ట్యాంకుబండు లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమృతం చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అధికారులు ఆదేశించారు. సోమవారం ఆమె మినీ ట్యాంక్బండ్ పరిసర లోతట్టు ప్రాంతాలైన రామయ్య భౌలీ, బికే రెడ్డి కాలనీ, శివశక్తి నగర్ తదితర కాలనీలను సందర్శించారు. ముఖ్యంగా ట్యాంక్బండ్ లోకి పెద్ద ఎత్తున వరద నీరు వస్తున్నందున ఎప్పుడైనా ట్యాంక్బండ్ నిండే అవకాశం ఉందని, అందువల్ల లోతట్టు ప్రాంతాలలో ఉండే ప్రజలను అప్రమత్తం చేయాలని, చెరువు నీరు ఆలుగు పారి కిందికి వెళ్లే సమయంలో కింది వైపు ఉన్న కాలనీల ప్రజలను అవసరమైతే పునరావాస కేంద్రంలోకి తరలించే విధంగా ముందుగానే ఫంక్షన్ హాల్ వంటివి సిద్ధం చేసి ఉంచుకోవాలని చెప్పారు. కొత్తచెరువులోకి వచ్చే ఫీడర్ ఛానల్ లను, రామయ్య బౌలి అలుగు ను ఆమె పరిశీలించారు. శివశక్తి నగర్‌లో పురోగతిలో ఉన్న మున్సిపల్ పనులను ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్‌డిఓ నవీన్, ఇరిగేషన్ డిఇ మనోహర్, అర్బన్ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల సేవలు వినియోగించుకోవాలి

## ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 9 (జనంసాక్షి):**

పోలీసు సేవలు స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డి ఉదయ్ కుమార్ రెడ్డి సూచించారు. మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పి డి.ఉదయ్ కుమార్ రెడ్డి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ మరియు సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని మరియు పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా



స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలు పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.



# తాండూరు హిందూ ఉత్సవ సమితికి రూ.3,51,000 వేల విరాళం

## ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి

**తాండూరు సెప్టెంబర్ 9(జనంసాక్షి)**

తాండూర్ హిందూ ఉత్సవ సమితి కి రూపాయలు మూడు లక్షల 51 వేల విరాళం అందజేసినట్లు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి తెలిపారు. సోమవారం తాండూర్ పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తాండూర్ హిందూ ఉత్సవ సమితికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి చేతుల మీదుగా ఉత్సవ కమిటీ సభ్యులకు రూ.3,51,000/- (మూడు లక్షల యాభై ఒక్క వేయి) రూపాయలు విరాళం అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. అదేవిధంగా నిమజ్జనం రోజు కూడా ఎలాంటి అగైత్యాలకు తాగకుండా ప్రశాంతమైన వాతావరణంలో నిమజ్జనం భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమల్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాలిరెడ్డి, పట్టణ అధ్యక్షులు అబిబ్ లాల, కౌన్సిలర్ ప్రభాకర్ గౌడ్ హిందూ ఉత్సవ సమితి కమిటీ అధ్యక్ష కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

# ముంపు బాధితులకు అండగా ప్రభుత్వం



- భవిష్యత్తులో ఇండ్లలోకి వరద నిరు చేరకుండా పకడ్బందీ చర్యలు
- సంగారెడ్డి రెవెన్యూ కాలనీ ,శ్రీ చక్ర కాలనిల సందర్శన
- మంత్రి దామోదర్ రాజనర్సింహ

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 9( జనం సాక్షి )**

భవిష్యత్తులో ఇళ్లలోకి వరద నీరు చేరకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. సోమవారం వర్షాల కారణంగా వరద నీరు ఇండ్లలోకి చేరిన సంగారెడ్డి పట్టణంలోని రెవెన్యూ కాలనీ, శ్రీ చక్ర కాలనీలను రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డితో కలిసి ముంపు ప్రాంతాలను పరిశీలించారు. పట్టణానికి అనుకొని ఉన్న ఎర్రకుంట, చంద్రయ్య కుంటలలో వరద కాలువలు పూడుకపోవడం, అధిక వర్షాలు పడడం, ఎర్రకుంట తూము చిన్నగా ఉండడం కారణంగా వరద నీరు బయటకు వెళ్లలేక, రెవెన్యూ కాలనీ శ్రీ చక్ర కాలనీల లోకి వచ్చింది. దీంతో రెండు కాలనీలలో సుమారు 130 ఇండ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. ఈ ప్రాంతాలను మంత్రి , మాజీ ఎమ్మెల్యేలు పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భవిష్యత్తులో ఇండ్లలోకి ఇలా వరద నీరు రాకుండా ఉండడం కోసం ఎర్రకుంట, చంద్రయ్య కుంటల వరద కాలువలు పూడిక తీయడంతో పాటు తూములు వెడల్పు చేసి ఇలాంటి సంఘటనలు మళ్లీ జరగకుండా చర్యలు చేపట్టాలని నీటిపారుదల శాఖ మున్సిపల్ శాఖ అధికారులను మంత్రి ఆదేశించారు. కాలనీల ప్రజలతో మంత్రి మాట్లాడారు ప్రజలు అధైర్య పడద్దని ప్రభుత్వం ముంపు బాధితులకు అండగా ఉంటుందని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ నీటిపారుదల శాఖ అధికారులు, మున్సిపల్ అధికారులు సంబంధిత పాల్గొన్నారు.

# సామాన్యుల కోసం పనిచేసిన మహనీయుడు కాళోజీ

**జిల్లా కలెక్టర్ విజయేదిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



తన రచనల ద్వారా ప్రజలలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని తీసుకురావడమే కాకుండా, స్వాతంత్ర్యోద్యమంలో తెలంగాణ ఉద్యమంలో పాల్గొని, సామాన్య ప్రజల కోసం పనిచేసిన మహా వ్యక్తి కాళోజి నారాయణరావు అని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. కాలేజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సోమవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర భాషా దినోత్సవ కార్యక్రమంలో కాళోజి నారాయణరావు చిత్రపటానికి పూలమాలవేసి ఆమె ఘనంగా నివాళులర్పించారు. కాలోజీ నారాయణరావు ఒక రచయితగానే కాకుండా, రాజకీయవేత్తగా, స్వాతంత్ర్య సమరయోధుడుగా ,తెలంగాణ ఉద్యమకారుడుగా ప్రజల గుండెల్లో నిలిచిపోయారని అన్నారు. ఆయన రచించిన "నా గొడవ" ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసిందని, సామాన్యుడే నా దేవుడు అనే నినాదం అయనదని పుట్టుక నీది, చావు నీది, బతకంతా దేశానిదన్న స్ఫూర్తితో జీవితమంతా తెలంగాణకు అంకితం చేశారని కొనియాడారు. అలాంటి మహనీయుని ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్ రావు, డిఆర్ఓ రవికుమార్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి మధుసూదన్ గౌడ్, డిఆర్డిఓ నరసింహులు, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి ఇందిర, జిల్లా సంక్షేమ అధికారి జరీనా బేగం, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సైకిలింగ్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే

**మక్తల్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి)**



తెలంగాణ రాష్ట్ర సైక్లింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పి. మల్లారెడ్డి, బి. విజయకాంతరావు ఆదేశాల మేరకు సోమవారం నారాయణపేట జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్ లో మహిళలకు, బాలికలకు ఖే లో ఇండియా సౌత్ జోన్ (జాతీయస్థాయి) రోడ్డు స్పీడ్ సైకిలింగ్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి హాజరయ్యారు. అనంతరం సైకిలింగ్ పోటీలను ప్రారంభించారు. రాష్ట్రస్థాయి సైకిల్ పోటీలకు ఎంపికైన 30 మంది బాలికలను ఎమ్మెల్యే శాలువలతో ఘనంగా సన్మానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్తల్ నియోజకవర్గం నుండి 30 మంది బాలికలు సౌత్ జోన్ జాతీయ స్థాయి సైకిల్ పోటీలలో పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. మీకు గోపాలం పిఈటి దొరకడము మీఅదృష్టం అని అన్నారు. ఈ నెల 14 నుండి 15 వరకు నిజామాబాద్‌లో జరుగు సౌత్ జోన్ జాతీయ స్థాయి సైకలింగ్ పోటీలలో ప్రతిభ చాటి రాణించి గెలిచి మన మక్తల్ కు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు. చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. క్రీడల వలన బంగారు భవిష్యత్తు ఉంటుందని అన్నారు. అనంతరం క్రీడాకారులను పిఈటిలను ఘనంగా సన్మానించారు. రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైన బాలికలు ఈ నెల 13 నుండి 15 వరకు నిజామాబాద్‌లో జరుగు రోడ్ స్పీడ్ సైకలింగ్ పోటీలకు పంపుతామని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు ఎం. రాజేశ్వరి, విష్ణువర్ధన్ రెడ్డి, స్వరూప, పీఈటీలు అమ్రేష్, రఘు, మధు, దామోదర్, రమేష్, రాజు, హనుమంతు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో విజ్ఞప్తులను సత్వరమే పరిష్కరించాలి



- అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్
- ప్రజావాణిలో ప్రజల నుండి 125 ఆర్జీలను స్వీకరించిన కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**

ప్రజావాణిలో వచ్చిన విజ్ఞప్తులు, వినతులు, ఆర్జీలు, సమస్యలను సంబంధిత శాఖల అధికారులు ప్రభుత్వ నిబంధనల మేరకు వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించగా కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా ప్రజల నుంచి మొత్తం 125 దరఖాస్తులు రాగా..అందులో రైతు రుణమాఫీకి సంబంధించి 40, ధరణికి సంబంధించి 30, పింఛన్లకు సంబంధించిన 04, రెండు పడకల గదుల ఇండ్ల కొరకు 08, ఇతరత్రా 43 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ మేరకు కలెక్టర్ రాహుల్ రాజ్ స్వయంగా ఒక్కోదానిని పరిశీలించి సంబంధిత అధికారులకు వాటిని అక్కడే అందచేసి ప్రభుత్వ నియమ నిబంధన మేరకు పరిష్కరించాల్సిందిగా సూచించారు. ప్రజావాణి సమస్యలను పరిష్కరించే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించాదని...ఆర్జీలు అందచేసిన వారు తిరిగి రెండోసారి రాకుండా సమస్యలను పరిష్కరించాల్సిందిగా తెలిపారు. దీంతో పాటు సమస్యల పరిష్కారానికి వీలులేనట్లయితే తదుపరి చర్యల కోసం వారికి అర్థమయ్యే విధంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్? అధికారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ ఎల్లయ్య, శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ అధికారి గోవింద్ ,సంబంధిత శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతు వివరాలు ప్రభుత్వానికి పంపాలి

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 9(జనంసాక్షి)**

భారీ వర్షాలకు పంట నష్టపోయిన పొట్టి పల్లి గ్రామాన్ని చెందిన బసవరాజ్ శశిధర్ రైతుల యొక్క పత్తి పంటను తెలంగాణ మంజీరా రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు తుమ్మలపల్లి ప్రతి రాజ్ పరిశీలించారు. ఎకరాకు 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి నష్టపోయామని ఆ రైతులు వాపోయారు. 15 రోజులు కుడుస్తున్న భారీ వర్షాలకు పత్తి మిరప మొక్కజొన్న సో మినుము వివిధ రకాలైన పంటలు నష్టపోయారన్నారు. ప్రభుత్వం ఇప్పటికే కలెక్టర్లకు నష్టపోయిన పంటల వివరాలు తెలపాలని ఆదేశించిందని, కలెక్టర్లు వ్యవసాయ అధికారులకు పంట నష్టాన్ని పంపాలని కోరిన ఇప్పటికీ ఇక్కడ కూడా అమలు కాలేదన్నారు. ప్రభుత్వం ఆదుకుంటామని చెప్పిన అధికారులు నిర్లక్ష్యం వల్ల పంట నష్ట వివరాలు ప్రభుత్వానికి అందలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా గ్రామ గ్రామాన తిరిగి పంటలను సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావ్, రామ్ రెడ్డి, జ్ఞానోబానాన్‌రెడ్డి, నరసింహారావు, విటల్ పాల్గొన్నారు.



## రుణమాఫీ జాప్యం చేస్తే ఆందోళనలు తీవ్రతరం చేస్తాం

**వనపర్తి,సెప్టెంబర్09 (జనంసాక్షి):**

రూ. రెండు లక్షల రుణమాఫీ కాక రైతులు మనస్తాపానికి గురవుతున్నారని, నిర్లక్ష్యం విడనాడకుంటే రైతుల సమీకరించి బ్యాంకుల్లో, సింగిల్ విండో కార్యాలయాల్లో ఆందళోనలు తీవ్రతరం చేస్తామని సిపిఐ వనపర్తి పట్టణ కార్యదర్శి, జిల్లా కార్యవర్గ సభ్యులు జే రమేష్ హెచ్చరించారు. వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం తెల్లరాళ్లపల్లిలో సిపిఐ ముఖ్య నాయకుల సమావేశంలో వారు మాట్లాడారు. రుణమాఫీ కానీ రైతులు ఆగస్టు ఏడో తేదీలోగా దరఖాస్తులు చేసుకుంటే పరిశీలించి మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించగా వ్యవసాయ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారని ఇంతవరకు విచారణ కూడా చేయలేదన్నారు. రుణమాఫీ కాక బ్యాంకులు, సింగిల్ విండోల చుట్టూ రుణమాఫీ కోసం రైతులు తిరుగుతున్నారని విమర్శించారు. ముఖ్యంగా జిల్లాలో 15 సింగిల్ విండోలు ఉండగా ఏడు సింగిల్ విండోలలో రుణమాఫీ లెక్కలు తప్పుడు తడకగా ఉన్నాయన్నారు. పానగల్ సింగిల్ విండోలో తెల్లరాళ్లపల్లికి చెందిన పరంధాములు అనే రైతు వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో రూ.50,000 రుణం తీసుకోగా మాఫీ అయిందని పాస్ బుక్కులు వాపసు ఇచ్చారన్నారు. ఆ రైతు తిరిగి రూ. 90000 రుణం తీసుకున్నారని, అయితే అతని రుణం రూ. మూడు లక్షలు ఉందని ఇప్పుడు చెప్పటంతో రైతు ఆందోళన చెందుతున్నారని విమర్శించారు. వనపర్తి సింగిల్ బిండలో రైతు మణెమ్మ రూ. 65,000 అప్పు తీసుకున్నారని ఇప్పుడు మూడు లక్షలు అప్పు ఉందని చెబుతున్నారన్నారు. రాజనగరం సింగిల్ విండోలో 184 మంది అప్పు అసలు మాత్రమే మాఫీ అయిందని, 52 మంది తీసుకున్న రుణం వివరాలు ఉన్నతాధికారులకు పంపలేదన్నారు. సెప్టెంబర్ 1 నుంచి 17వ తేదీ వరకు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు నిర్వహిస్తున్నామని విజయవంతం చేయాలని ప్రజలకు కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. జిల్లా కౌన్సిల్ సభ్యుడు మాజీ ఉపసర్పంచ్ కాకం బాలస్వామి, గ్రామ శాఖ కార్యదర్శి సహదేవ్, సీనియర్ నాయకులు లింగన్న, పరంధాములు, శంకరయ్య, ఏఐవైఎఫ్ జిల్లా నాయకులు హరీష్ పాల్గొన్నారు.

## జంతు కళేబారాలతో దుర్గంధం..!

### ప్రజావాణికి ఫిర్యాదు చేసిన యువకులు

**న్యాల్ కల్, సెప్టెంబర్ 09, (జనం సాక్షి) :**

తెలంగాణ-కర్ణాటక సరిహద్దు, సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, మల్గి గ్రామ శివారులో జంతు కళే బరాలతో.. ఓ వైపు పర్యావరణం, మరో వైపు ప్రజా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం నేను సవాలుగా మారిందని మండలంలోని మల్గి గ్రామాలకు చెందిన పలువురు యువకులు సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజావాణికి ఫిర్యాదు చేశారు. వివిధ ప్రాంతాల నుండి తీసుకువచ్చిన జంతు కళేబారాలను నిలువ చేయడంతో గ్రామస్తులతో పాటు అటు వైపుగా పంట పొలాలకు వెళ్లే రైతులు అనునిత్యం దుర్గంతో వివిధ రకాల జబ్బుల బారిన పడాల్సి వస్తుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. కొందరు అక్రమార్కులు ఆదాయమే లక్ష్యంగా ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టా రీతిగా వ్యాపారం చేస్తున్న అక్రమార్కుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రజానికంతో పాటు మూగజీవాలు మృత్యువాత పడకుండా జిల్లా రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులు వెంటనే దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## వరద బాధిత కుటుంబానికి 'సీఎం రేవంత్ ఆపన్న హస్తం'..!

**ఎంపీ చొరవతో రూ:5 లక్షల ఆర్థిక సాయం..!**

**న్యాల్ కల్, సెప్టెంబర్ 09, (జనం సాక్షి):**



సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, అమీరాబాద్ గ్రామానికి చెందిన బేగరి రవీందర్ (36) ఈ నెల 6న ప్రమాదవశాత్తు వరద నీటి ఉధృతితో మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు మృతుడి భార్య బేగరి లక్ష్మి కుటుంబానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అపన్న హస్తం అందించారు. బాధిత కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకోవాలని జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ ఆదివారం సీఎం దృష్టికి తీసుకుపోగా.. సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. బాధిత కుటుంబానికి ముఖ్య మంత్రి ఆర్థిక సహాయ నిధి రూ:5 లక్షల మేర అందజేయాలని సీఎం కార్యాలయం జిల్లా రెవెన్యూ అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారుల ఆదేశం మేరకు సోమవారం ఉదయం స్థానిక తహసిల్దార్ భూపాల్, ఆర్ ఐ శ్యామ్ రావు, ఏఎస్ఓ శ్రీనివాస్ రెడ్డి, సహకార సంఘం వైస్ చైర్మన్ దత్తారెడ్డిల చేతుల మీదుగా బాధిత కుటుంబానికి చెక్కును అందజేశారు. ఎంపీ సురేష్ కుమార్ షట్కార్ ఫోన్లో మాట్లాడి బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధ్యత కుటుంబానికి పరామర్శించిన వారిలో వైద్యనాథ్, అనిల్, అంబదాస్, తదితరులు ఉన్నారు.

# మంచి సోపతితోనే భవిష్యత్తు

- ఆపతిలో ఆదుకోవడం అలవర్చుకోవాలి
- ఘనంగా ప్రజా కవి కాళోజి 110వ జయంతి
- మోడల్ పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి



**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**

విద్యార్థులు మంచి సోపతి చేసినప్పుడే భవిష్యత్తులో ఎదగడానికి అవకాశం ఉంటుందని మునిపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. సోమవారం సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన మునిపల్లి తెలంగాణ మోడల్ పాఠశాలలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 110వ జయంతిని ఘనంగా నిర్వహించారు. కాళోజి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన వక్తృత్వ పోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులను ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. వ్యాసరచన పోటీ లో ఫిర్దోస్ ఫాతిమా ఆరవ తరగతి ,చందన 9వ తరగతి వక్తృత్వ పోటీల్లో గుణావతి 9వ తరగతి, స్రావ్య శ్రీ ఆరవ తరగతి ,చంద్రంపల్లి శివ బాలాజీ ఎనిమిదవ తరగతి, సుహాసిని ఏడవ తరగతి గెలుపొందారు. వారికి బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు తెలంగాణ మండలిక భాష గొప్పదనాన్ని నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు తమ నొసలిరాతను మార్చుకోవాలంటే మంచి సోపతితోనే భవిష్యత్తులో ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. మంచి తొవ్వలో నడచి ఆపతిలో ఉన్నవారికి ఆపన్న హస్తం అందించి సాయం చేయాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు మోహన్ రాజ్, బాబు యాదవ్, పద్మావతి, ఉష, వ్యాయామ ఉపాధ్యాయుడు మన్సూర్ అహ్మద్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# బీజేపీ బలోపేతానికి సైనికుల్లా పనిచేయాలి

**దేశంలో సంగారెడ్డిజిల్లాలో అత్యధిక సభ్యత్వం నమోదు కావాలి**

**మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బసవపురం లక్ష్మీ నరసయ్య**

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 9(జనంసాక్షి)**




సంగారెడ్డి పట్టణంలో భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు 2024 ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సంగారెడ్డి కొత్త బస్టాండ్ వద్ద కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ బసవపురం లక్ష్మీ నరసయ్య విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని దానిలో భాగంగానే మన తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 2 నాడు రాష్ట్రవ్యాప్తంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారని దానిలో భాగంగానే సంగారెడ్డి జిల్లాలో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున ప్రారంభించడం జరిగిందని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు కోటి పై బిజెపి సభ్యత్వం తీసుకున్నారని తెలంగాణలోనే సంగారెడ్డి జిల్లా అత్యధిక బిజెపి సభ్యత్వం చేయించాలని కార్యకర్తలకు నాయకులకు సూచించారు. సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి మాట్లాడుతూ సంగారెడ్డి జిల్లా అత్యధిక సభ్యత్వాన్ని ఇచ్చి ప్రధాని నరేంద్ర మోడీకి కానుక ఇవ్వాలని జిల్లా మొత్తం లక్ష పైన సభ్యత్వాన్ని లక్ష్యంగా పెట్టుకున్నామని కార్యకర్తలు అందరూ ప్రతి బూత్ స్థాయిలో వెళ్లి సభ్యత్వాన్ని చేయించాలన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ గారి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ బిజెపి యొక్క ఆవశ్యకతను తెలియజేస్తూ రానున్న రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారంలో రావాలంటే కార్యకర్తలు అందరూ కష్టపడి సభ్యత్వాన్ని పెంచి ప్రజల పక్షాన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక పాలన ఎండగడుతూ ప్రజల్లోకి వెళ్లాలని ఆమె సూచించారు. అనంతరం బైపాస్ లోని రెవెన్యూ కాలనీ వెనుక వైపు గల గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల వరద ద్వారా నీట మునిగిన ఇండ్లను పరిశీలించారు. వారికి తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించాలని వారిని ఆదుకోవాలని ఆమె కోరారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజిరెడ్డి, అదెల్లి రవీందర్, ఎడ్ల రమేష్, మాజీ ఎమ్మెల్యే విజయపాల్ రెడ్డి, రాజేశ్వరరావు దేశ్‌పాండే, జిల్లా ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలి

**బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు , మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ**

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి)**



క్షేత్ర స్థాయిలో బీజేపీ పార్టీ బలోపేతానికి, వికసిత్ భారత్ సంకల్పం సిద్ధించాలని, అందుకు పార్టీ సభ్యత్వ నమోదు పెరగాలని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. సోమవారం బిజేపీ మహబూబ్ నగర్ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే చింతల రామ్ చంద్రా రెడ్డి తో కలిసి సభ్యత్వ నమోదు డ్రైవ్ ను ఆమె ప్రారంభించారు. సభ్యత్వ నమోదు డ్రైవ్ విధి విధానాలపై కార్యకర్తసలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కంటే రెట్టింపుగా సభ్యత్వాలు పెరగాలి, అన్ని వర్గాల ప్రజలు బీజేపీలో చేర్పించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. ఈ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపే బిజెపిలో అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు తీసుకొని మరింత బలపర్చాలని ఆమె కోరారు.



## ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి

**జిల్లా రెవిన్యూ అధికారిణి పద్మజ రాణి**

**సంగారెడ్డిప్రతినిధి, సెప్టెంబర్ 9(జనంసాక్షి)**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారానికి అధికారులు కృషి చేయాలని జిల్లా రెవిన్యూ అధికారిణి పద్మజ రాణి తెలిపారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా సిపిఓ బాలశౌరి, కలెక్టరేట్ పరిపాలధికారి పరమేష్‌తో కలిసి ప్రజల నుండి 96 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి సమస్య పరిష్కారించాలని అన్నారు. భూమి సమస్యలు అధికంగా వస్తున్న క్రమంలో మండల స్థాయిలో పరిష్కరించే దిశగా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అధిక వర్షాల వల్ల దెబ్బతిన్న పంటల వివరాలను, రైతుల పొలాలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలు సమర్పించాలని డీఆర్వో పద్మజ రాణి తెలిపారు. ప్రజావాణిలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# మహిళలకు భద్రతకు కఠిన చట్టాలు రూపొందించాలి

- ఆడవారిపై నేరాల విషయంలో త్వరతగతిన శిక్ష అమలు చేయాలి
- పిల్లల విషయంలో తల్లిదండ్రులూ బాధ్యతగా వ్యవహరించాలి



భారతదేశంలో అతిపెద్ద సమస్యగా మారిపోయింది మహిళల రక్షణ బాధ్యత, రోజురోజుకు పెరుగుతున్న మహిళల పైన హత్యాచారాలు అవమానాలు అవమానుషాలు, దీని నుంచి మహిళలు ఎలా రక్షించుకోవాలి? ఎవరు రక్షిస్తారు?కన్న తల్లిదండ్రుల,సమాజమా, ప్రభుత్వము మరి ఎవరు ఎలా రక్షించాలి ఈ బాధ్యత ఎవరిది? ఒక అమ్మాయి అమ్మగా, చెల్లిగా, అక్కగా భార్యగా వదినగా చిన్నమ్మగా పెద్దమ్మగా అత్తమ్మగా నానమ్మగా అమ్మమ్మగా అన్ని బాధ్యతలతో తన జీవిత పర్యంతం సార్ధకం చేసుకోవడాని పోరాడి గెలుస్తుంది. ఇంతటి గొప్ప బాధ్యతలు మోస్తున్న మహిళలు కాపాడుకోవాల్సిన బాధ్యత ఎవరు తీసుకుంటారు.

**తల్లిదండ్రులూ బాధ్యత వహించాలి**

పిల్లల విషయంలో లింగ బేధం చూపకూడదు. చిన్నప్పటినుంచి ఆడపిల్లలకు ఎలా ఉండాలి ఎలా నడుచుకోవాలి అని చెప్తారు. అదే విషయం అబ్బాయిల కూడా నేర్పించాలి మన సంస్కృతి సాంప్రదాయం పట్ల అవగాహన కల్పించాలి అమ్మాయిలు తలవంచుకొని నడవడం కాదు తల ఎత్తుకొని నిలబడే ధైర్యాన్ని ఇవ్వాలి అమ్మాయి తనను తాను రక్షించుకునే సెల్ఫ్ డిఫెన్స్ నేర్పించాలి చట్టాల పట్ల అవగాహన కల్పించాలి ఎవరి దగ్గర ఆడపిల్ల గురించి చులకనగా మాట్లాడటం కానీ తక్కువ చేసి మాట్లాడటం చేయరాదు అబ్బాయిలకు ఆడపిల్లల యొక్క గొప్పతనం గురించి తెలియపరచాలి అబ్బాయిలకు చెప్పాలి ఆడపిల్లలను గౌరవించాలి అని అబ్బాయిలకు చెప్పాలి ఆడపిల్లలకు మీరు ఒక రక్షణ కవచంలా ఉండాలి అని అన్యాయం జరిగితే ఎదుర్కొనే ధైర్యాన్ని తల్లిదండ్రులు ఇవ్వాలి ఆడపిల్లలను అనిగిమనిగి ఉండాలి అని నేర్పకండి అన్యాయం జరుగుతే అగ్గిపుల్లలాగ మండాలి అని చెప్పండి. ఆధునిక టెక్నాలజీని మంచికు ఉపయోగించేలా చూడండి సమాజం:- సమాజంలో ఉండేవారు ఆడపిల్లను అబలగా భావించకండి శక్తి స్వరూపిణిగా చూడండి ఎక్కడ అమ్మాయికి అన్యాయం జరిగిన సపోర్టుగా ఉండండి అన్యాయం జరిగిన అమ్మాయిని హేళన చేయకండి అవమానించకండి ఎక్కడ అన్యాయం జరిగిన అమ్మాయినే ముందుగా డ్రెస్సింగ్ సరిగా లేదని, ఏ టైంలో పడితే ఆ టైంలో తిరుగుతున్నారని ఇలా వివిధ రకాల కారణాలతో అమ్మాయిల్ని బ్లేం చేస్తూ ఉంటారు ఇది సరైన పద్ధతి కాదు ఎవరైనా అమ్మాయిని అవమానిస్తున్నారంటే ఎదిరించండి పోరాడండి కనీసం పోలీసులకు తెలియపరచండి అనుకోకుండా అన్యాయం జరిగిన కుటుంబం ఉంటే సపోర్టు చేయండి ఆకతాయి అబ్బాయిలు ఉంటే వెంటనే వారి తల్లిదండ్రులకు తెలియపరచండి లేదా దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో తెలియపరచండి సమాజంలో ఆడవారి మీద జోకులు వేయకండి. ఎందుకంటే ప్రతి ఇంట్లో ఆడవారు ఉంటారు. సమాజంలో ప్రతి ఒక్కరు ఒక సైనికులుగా తయారవ్వండి అమ్మాయిని అంగట్లో ఆట వస్తువుల మార్చకండి ప్రకృతి అంటేనే శ్రీ అలాంటి స్త్రీని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి మీద ఉందని తెలుసుకోండి. మన పురాణాలు మనకు చాలా ఆదర్శం రామాయణ మహాభారతాలు ఆడవారికి అన్యాయం జరుగుతే యుద్ధాలు ఎంత భయంకరంగా ఉంటాయో తెలియజెప్పిన సంస్కృతి మనది. అంత గొప్ప సంస్కృతి సాంప్రదాయంలో ఉన్న మన దేశంలో ఒక స్త్రీని కాపాడుకోలేకపోతున్నాము అంటే అంతకన్నా దుస్థితి మరొకటి ఉండదు.

**ప్రభుత్వం**

మహిళలపై రక్షణ ఇంకా ఎక్కువగా పెంచాలి ఆకతాయి మృగాలను శిక్షించే పనిలో ఉండాలి కఠిన శిక్షలు అమలు చేయాలి ప్రజల్లో ఎప్పటికప్పుడు అవగాహన తరగతులు నిర్వహించాలి పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థుని విద్యార్థులకు తప్పకుండా అమ్మాయిల జోలికొచ్చిన ఏడిపించినా అఘైత్యాలు జరిగిన పడే శిక్షలు ఎంత కఠినంగా ఉంటాయో శిక్షణ తరగతులు నిర్వహించాలి ఆడపిల్లలు తమరు తాము ఎలా రక్షించుకోవాలో నేర్పించాలి మృగాలకు పడే శిక్షలు ఎంత కఠినంగా ఉండాలంటే ఒక్కసారి ఆడపిల్లను కన్నెత్తి చూడాలి అంటే ఒంట్లో వణుకు పుట్టాలి , అంత భయంకరమైన శిక్షలు విధిస్తే కానీ ప్రతి ఒక్క మృగాడు మనిషిగా ఆలోచించడం మొదలుపెట్టడు. పోలీస్ వ్యవస్థ ఇంకా కఠినంగా త్వరగా నిర్ణయాలు తీసుకోవాలి. ఇలా ఆడపిల్లల భద్రత పట్ల తల్లిదండ్రులు సమాజము పోలీసు వ్యవస్థ ప్రతి ఒక్కరు కూడా ఒక సైన్యంలో మారి మన ఇంటి ఆడపిల్లలను దేశ భవిష్యత్తును కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క భారతీయులు పైన ఉన్నది. స్త్రీ లేకపోతే జననం లేదు శ్రీ లేకపోతే గమనం లేదు శ్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు శ్రీ లేకపోతే ఈ సృష్టి లేదు ఇలా అన్నింటి నువ్వే సమస్తం నువ్వే ఇది శ్రీ యొక్క మనుగడ, ఇది ప్రశ్నార్థకంగా మారితే ముప్పు తప్పదు. ప్రకృతిని తో సమానమైన స్త్రీని అవమానిస్తే విలయ తాండవం తప్పదు తస్మాత్ జాగ్రత్త !



- వీరవెల్లి శ్రీలత
ఇంపాక్ట్ సర్టిఫైడ్ ట్రైనర్, నేరేడుచర్ల

# అర్హులందరికీ రుణమాఫీ

**వరద బాధితులను ఆదుకుంటాం.. అధైర్య పడొద్దు : మంత్రి శ్రీధర్ బాబు**



**మంథని(జనంసాక్షి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అర్హత ఉన్న రైతులందరికీ రుణ మాఫీ చేసి తీరుతామని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కొంత మంది ప్రతి పక్ష నాయకులు సాంకేతిక పరంగా బ్యాంక్‌లలో ఏర్పడిన సమస్యలను అనువుగా చేసుకొని రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. సోమవారం మంథని నియోజకవర్గ పరిధిలోని కాటారం లో పర్యటించిన మంత్రి శ్రీధర్ బాబు విలేకరులతో మాట్లాడారు. ఒక వైపు పకృతి వైపరీత్యం తో ఏర్పడిన అధిక వర్షాలతో వరదలు వచ్చి రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రాంతాలలో పెద్ద ఎత్తున నష్టం జరిగిందని, స్వయానా ముఖ్య మంత్రి, మంత్రులు, ఎంఎల్ఏ లు, తమ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలకు చేరువలో ఉంటూ ఉండి సహాయక చర్యలు చేపట్టి వారి ఆదుకునే కార్యక్రమం చేస్తున్నారని తెలిపారు. ఎప్పుడు లేని విధంగా పెద్ద ఎత్తున వరదలు ముంచెత్తడంతో ప్రభుత్వం అప్రమత్తమై అధికార యంత్రాంగాన్ని అలర్ట్ చేసి ప్రాణ, ఆస్తి నష్టం పెద్ద ఎత్తున జరగకుండా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ప్రాణ నష్టం,ఆస్తి నష్టం జరిగిన కుటుంబాలకి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయం లో గత పది సంవత్సరాలలో వరదలు వచ్చిన పంటనష్టం జరిగిన ఇండ్లు కూలీ పోయిన ఒక్కసారి కూడా నష్ట పరిహారం అందలేదని విమర్శించారు. తమ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా పంట నష్ట వచ్చిన జిల్లా యంత్రాంగం తో పూర్తి స్థాయిలో సర్వే చేపించి పంట నష్ట పరిహారం చెల్లిస్తామని, రాబోయే కాలంలో ప్రతి రైతు కి అండగా ఉంటామని తెలిపారు. అదే విధంగా ఇలాంటి విపత్తు సమయంలో బిఆర్ఎస్ నాయకులు సహాయక చర్యల్లో పాల్గొనక పోగా బురద రాజకీయాలు చేస్తున్నారని ఎప్పటికైనా వారి పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు.

**విద్యార్థులకు నాణ్యమైన విద్య, భోజనం**

గంగారం మోడల్ స్కూల్‌ను సందర్శించిన మంత్రి శ్రీధర్ బాబు



**మంథని, (జనంసాక్షి) :** మంథని నియోజకవర్గం పరిధిలోని కాటారం మండలంలోని గంగారం మోడల్ స్కూల్ ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం సబ్ కలెక్టర్ తో కలిసి సందర్శించారు. ఉపాధ్యాయులతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి పాఠశాలకు సంబంధించిన పలు మౌలిక వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. అలాగే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని, అలాగే మెను ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని సూచించారు. పాఠశాలకు సంబంధించిన ఏ చిన్న సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకవస్తే తక్షణమే సమస్యలు పరిష్కారం అయ్యేలా కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడుతూ.. అందరూ క్రమశిక్షణతో చదివి ఉన్నత శిఖరాలని అధిరోహించాలని తెలిపారు వారికి ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను ప్రైవేటు విద్యాసంస్థల కంటే మెరుగ్గా తీర్చిదిద్దేలా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు మెరుగుపరిచి ఉన్నతమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.

# త్వరలో అదానీ ట్రిలియనీర్

వ్యక్తిగతంగా ఏ ఒక్కరూ ట్రిలియనీర్ (కనీసం ఒక ట్రిలియన్ అమెరికన్ డాలర్లు) స్టేటస్‌ను అందుకోలేదు. ఈ కిరీటాన్ని అందుకోబోయే మొదటి వ్యక్తి మాత్రం స్పేస్ ఎక్స్, టెస్లా అధినేత ఎలాన్ మస్క్ కాబోతున్నారని ఓ నివేదిక వెల్లడించింది. 2027 నాటికి ఆ ఘనత సాధించబోతున్నారని పేర్కొంది. ఆ మరుసటి ఏడాది గౌతమ్ అదానీ ఆ జాబితాలో చోటు దక్కించుకునే అవకాశం ఉందని తెలిపింది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముకేశ్ అంబానీ మాత్రం 2033లో ఆ ఘనతను కైవశం చేసుకోనున్నారని ఇన్ఫార్మా కనెక్ట్ అకాడమీ తన నివేదికలో అంచనా వేసింది. ప్రస్తుతం ప్రపంచ కుబేరుల జాబితాలో ఎలాన్ మస్క్ 237 బిలియన్ డాలర్ల సంపదతో మొదటి స్థానంలో ఉన్నారు. ట్రిలియనీర్‌గా అవతరించాలంటే.. ఏడాదికి ఆయన సంపద సగటున 110 శాతం వృద్ధి చెందాల్సి ఉందని నివేదిక పేర్కొంది. అలాగే, ఈ జాబితాలో ప్రస్తుతం 13వ స్థానంలో ఉన్న అదానీ సంపద 100 బిలియన్ డాలర్లు కాగా.. ట్రిలియనీర్ జాబితాలో చేరే రెండో వ్యక్తిగా ఆయన నిలవనున్నారని నివేదిక అంచనా వేసింది. పోర్టులు, విద్యుత్ వంటి వివిధ వ్యాపార విభాగాల్లో కొనసాగుతున్న ఆయన.. సగటున 123 శాతం వార్షిక వృద్ధిని సాధించాల్సి ఉంటుందని పేర్కొంది. ఆసియాలోనే అత్యంత సంపన్నుడైన ముకేశ్ అంబానీ ప్రస్తుత సంపద 111 బిలియన్ డాలర్లు కాగా.. ట్రిలియనీర్ జాబితాలో చేరాలంటే మాత్రం 2033 వరకు వేచి చూడాల్సిందేనని నివేదిక తెలిపింది.



# అధికారుల నిర్లక్ష్యం.. ప్రజలకు ప్రాణసంకటం

**కెసిఆర్ కాలనీలో విద్యుత్‌ఘాతానికి గురైన గాయపడ్డ బాలిక లాస్య**

**కాపాడేందుకు ప్రయత్నించిన మరో ఇద్దరికీ విద్యుత్ ఘాతం**

**విద్యుత్ అధికారులు నిర్లక్ష్యం వీడాలని డిమాండ్**

**తంగళ్ళపల్లి సెప్టెంబర్ 09(జనంసాక్షి):** విద్యుత్ ఘాతానికి చిన్నారి విద్యార్థిని కోలిపాక లాస్య గురైంది. తంగళ్ళపల్లి మండలం, మండపల్లి గ్రామ శివారులోని,కేసీఆర్ నగర్ లోని 97వ బ్లాక్ లో నివాసముంటున్న కోలిపాక రాము, రూపలకు ఇద్దరు కుమార్తెలు, అందులో పెద్ద కుమార్తె లాస్య ఉన్నారు. ఆ బ్లాక్‌లోని విద్యుత్ మీటర్లన్నీ ఒక వద్ద గోడకు అమర్చి ఉన్నాయి. రోజువారిగా పాఠశాలకు వెళ్లే క్రమంలో తన చెప్పులను తీసుకునేందుకు గోడను ముట్టుకోగా భారీ వర్షాల నేపథ్యంలో తడిగా ఆ గోడ నుంచి ఒక్కసారిగా విద్యుత్ షాక్ తగిలి ఆ చిన్నారి అక్కడికక్కడే కుప్పకూలిపోయింది. ఇది గమనించిన మమత అనే మహిళ పాపను పట్టుకునేందుకు ప్రయత్నించగా ఆమెకు కూడా విద్యుత్ షాక్ తగిలింది. దీంతో పరుగున పరిగెత్తుకొచ్చిన ఆ చిన్నారి తల్లి రూపకు కూడా విద్యుత్ షాక్ తగలడంతో అసలు అక్కడ ఏం జరుగుతుందో బ్లాక్‌లో ఉన్న వారు తెలుసుకునేలోపే ఆ పాప స్పృహ కోల్పోయింది. హుటాహుటిన పాప తల్లిదండ్రులు ఆ చిన్నారిని కట్టె సహాయంతో లాగి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు మెరుగైన వైద్య చికిత్స అందించడంతో పాపకు పెను ప్రమాదం తప్పింది. ఇకనైనా విద్యుత్ అధికారులు స్పందించి ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలని కెసిఆర్ కాలనీవాసులు కోరుతున్నారు.



# రోగులకు సరైన వైద్యం అందించాలి

- ఆస్పత్రి అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తాం:మంత్రి పొన్నం ప్రభాకర్
- ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కరీంనగర్ లో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధిపై సమీక్ష

**కరీంనగర్ బ్యూరో(జనంసాక్షి):** హాస్పిటల్ లో రోగులకు ఇబ్బందులు లేకుండా సైరైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కరీంనగర్ ప్రభుత్వాసుపత్రికి అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్పిటల్‌కు అవసరమై న ఏసీలు ఏర్పాటు చేసేందుకు సిఎస్ ఆర్, ఎస్ డిఎఫ్ నిధుల నుండి తా ను, డ్రైనేజీ వ్యవస్థ మున్సిపల్ కమిషనర్, హాస్పిటల్ కు అవసరమైన పరికరాలు, మందులు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, అంబులెన్స్ రిపేర్‌కి తక్షణ అవసరం కింద రూ.9 లక్షలను కరీంనగర్ జిల్లా కలెక్టర్ విడుదల చేస్తారని తెలిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ , విజయ రమణ రావు, కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, హాస్పిటల్ సూపరిండెంట్ ,ఇతర అధికా రులు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణపై అవగాహన సదస్సు..



**గోదావరిఖని,జనంసాక్షి :** స్థానిక ఇల్లందు క్లబ్‌లో గనులలో భద్రతను మెరుగుపరచడానికి తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి సమీక్షా సమావేశాన్ని సోమవారం నిర్వహించారు .సమావేశానికి ముఖ్యఅతిథిగా జీఎం సేఫ్టీ (కార్పొరేట్) చింతల శ్రీనివాస్ పాల్గొన్నారు.సమావేశానికి అర్‌జీ-1 ఏరియా జీఎం డి. లలిత్‌కుమార్ అధ్యక్షతన వహించారు.జీఎం సేఫ్టీ (కార్పొరేట్) చింతల శ్రీనివాస్ మాట్లాడుతూ గనులలో రక్షణ చర్యలు పటిష్టంగా అమలుపరచటానికి,ప్రమాదాలు జరుగకుండా బొగ్గు ఉత్పత్తి చేయడానికి తీసుకోవలసిన జాగ్రత్త చర్యల గురించి వివరించారు.బొగ్గు ఉత్పత్తి అయిన దగ్గరి నుంచి బొగ్గు రవాణా అయ్యే వరకు ప్రతిచోటా తగిన రక్షణ సూత్రాలను పాటించాలని సూచించారు. ఉపరితల, భూగర్భ గనులలో ప్రమాదాల నివారణకు ఏ విధమైన రక్షణ చర్యలు చేపట్టాలో తెలిపారు. జీరో హార్మ్ దిశగా కంపెనీ ముందుకు పోవాలని, ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దడానికి మనవంతు కర్తవ్యాన్ని నెరవేర్చాలని కోరారు.ప్రమాదాలు లేని సింగరేణిగా తీర్చిదిద్దాడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ప్రమాదాల నివారణకు భూగర్భ గనులు, ఉపరితల గనుల చుట్టూ బౌండరీ పెన్సింగ్ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని సూచించారు.పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఏరియాల వారిగా గనులలో తీసుకుంటున్న రక్షణ చర్యలపై వివరించారు.జీఎం సేఫ్టీ అర్‌జీ రీజియన్ గుప్తా, జీఎం సేఫ్టీ కొత్తగూడెం రీజియన్ తివారీ, జీఎం సేఫ్టీ బెల్లంపల్లి రీజియన్ రఘుకుమార్, ఏరియా ఇంజనీర్ వెంకటేశ్వర్‌రావు, ఇంచార్జ్ ఏరియా సేఫ్టి అధికారి సాయి ప్రసాద్,అన్ని ఏరియాల ఇంజనీర్లు, సేఫ్టీ అధికారులు, రీజియన్ ఇంజనీర్లు, ఇతర అధికారులు, మైన్ సేఫ్టీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక నాయకులకు త్వరలోనే శిక్షణ

**జనక్‌ప్రసాద్‌కు ప్రాతినిధ్య గుర్తింపుపత్రం అందజేసిన అందించిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్**

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ప్రాతినిధ్య హోదా పత్రాన్ని ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్‌కు సంస్థ సీ అండ్ ఎండీ బలరాంనాయక్, డిప్యూటీ సీఎల్‌సీ (సీ) శ్రీనివాసులు అందించారు. సింగరేణిలో ఎన్నికలు డిసెంబర్ 27, 2023నన సీక్రెట్ బ్యాలెట్ ద్వారా పటిష్టాత్మకంగా జరిగాయి.గుర్తింపు సంఘం ఎన్నికల్లో 14,178 ఓట్లతో సింగరేణి వ్యాప్తంగా ఉన్న 11 ఏరియాల్లో మెజారిటీ 6 ఏరియాల్లో ఐఎన్‌టీయూసీ గెలిచింది.దానికి సంబంధించి 2ఏళ్లకు ప్రాతినిధ్య హోదా పత్రాన్ని గుర్తింపు పాత్రాలను సోమవారం సింగరేణి భవన్ హైదరాబాద్‌లో సింగరేణి సీఎండీ బలరాం నాయక్, డిప్యూటీ సీఎల్‌సీ (సీ) హైదరాబాద్ శ్రీనివాసులు చేతులమీదుగా ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ జనరల్ జనక్‌ప్ర సాద్‌కు ఇచ్చారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంతో పాటు ఉత్పత్తి..ఉత్పాదకత మీద దృష్టి సారించి సింగరేణి ఎదుగుదలలో పాలుపంచుకోవాలని కోరారు. సెక్రెటరీ జనరల్ జనక్‌ప్రసాద్ విజ్ఞప్తి మేరకు కార్మిక నాయకులకు త్వరలోనే శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సమ్మయ్య,జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, జనరల్ సెక్రెటరీ అక్రం, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ శంకర్‌రావు, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ రాజేందర్ , సెంట్రల్ క్యాంపెనింగ్ ఇంచార్జ్ వికాస్‌కుమార్‌యాదవ్, సెంట్రల్ చీఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ నరేందర్ , ఆర్‌జీ-1 వైస్ ప్రెసిడెంట్ సదానందం, ఆర్‌జీ-2 వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణరెడ్డి, ఆర్‌జీ-3 వైస్ ప్రెసిడెంట్ రవీందర్‌రెడ్డి, భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బుచ్చయ్య, మందమర్రి వైస్ ప్రెసిడెంట్ భూమయ్య, బెల్లంపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, కొత్తగూడెం వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ , కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, ఇల్లందు వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ఇతర నాయకులు బీంరావు, మధుకర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, రామారావు, మార్కండేయ, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# పుల్కల్ సొసైటీలో అవకతవకలు




**రైతుల ఆరోపణ**

**బిచ్కుంద (జనంసాక్షి)** జుక్కల్ నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి బిచ్కుంద మండలంలో మూడు సొసైటీ సహకార కేంద్రాలు కలవు. అందులో బిచ్కుంద సహకార సంఘం (సొసైటీ), పల్కల్ సహకార సంఘం (సొసైటీ), శాంతాపూర్ కొడబ్గల్ సహకార సంఘం ( సొసైటీ) లు కలవు. బిచ్కుంద మండలంలోని పూల్కల్ సొసైటీ ఆధ్వర్యంలో దేవాడ చిన్న, దేవాడా పెద్ద, దడ్గి చిన్న, దడ్గి పెద్ద, వాజిద్నగర్, పుల్కల్, మన్యాపూర్, గుండెనెమ్లి, బండరేంజల్, ఎల్లారం ,రాజాపూర్, తదితర గ్రామాలు కలవు. అయితే ఈ సహకార సంఘం ఆధ్వర్యంలో ఉన్న కొంత మంది డైరెక్టర్ లు, సహకార చైర్మన్, ఒక కాంగ్రెస్ బడా నాయకుడు కలిసి అక్రమాలకి పాల్పడ్డారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ బడా కాంగ్రెస్ నాయకుడు గతంలో తానే బినామీ ఎమ్మెల్యే గా చెప్పుకున్నారని, ఎలాంటి పైరవీ అయినా సరే తన ద్వారానే వెళ్ళాలని చెప్పుకుంటున్నారని ప్రజలు చెప్పడం ఆశ్చర్యాన్ని కల్గిస్తుంది. కాగా ఇది ప్రజల నుంచి వచ్చిన స్పందన మాత్రమే. ఇది జనంసాక్షి ఊహాజనిత మాత్రం కాదు. అయితే పుల్కల్ సహకార సంఘంలో ఎరువు మందులు తీసుకొని రసీదులు లేకుండా తీసుకెళ్లారని రైతులు ఆరోపిస్తున్నారు. అంతే కాకుండా సొసైటీలో రైతులు జమ చేయబడిన డబ్బులు సుమారుగా 25 లక్షలు రైతులకు, డైరెక్టర్ లకు, తెలియకుండా ఓ బడా కాంగ్రెస్ నాయకుడు సహకార సంఘం నిధులు వాడుకున్నాడని రైతులు ఆరోపిస్తున్నారు. కాగా వారం రోజుల క్రితం రైతులు, డైరెక్టర్ లు సహకార సంఘంలో సమావేశం అయ్యారని, ఈ సమావేశంలో రైతులు సహకార సంఘం నిధుల గురుంచి అడగగా సొసైటీ చైర్మన్ సమాధానం చెప్పకుండా వెళ్లిపోయారని ప్రజల నుంచి వచ్చిన సమాచారం. అంతేగాకుండా అట్టి సమావేశంలో అసలు విషయం గాకుండా రుణమాఫీపై రభస జరిగిందని డైరెక్టర్‌లు పేర్కొన్నారు. ఈ విషయం పై పూర్తి సమాచారం కాంగ్రెస్ బడా నాయకుడికి తెలుసని సమాధానం ఇచ్చారని రైతులు ఆరోపిస్తున్నారు. అయితే ఈ విషయం ఎమ్మెల్యే కనుసన్నలలో జరిగిందా లేదా ఎమ్మెల్యేకు తెలియకుండానే జరిగిందా అనే విషయంపై ప్రజలు సందిగ్ధంలో ఉన్నారు. అయితే ఈ ఆరోపణపై వాస్తవాలు ఏమిటో డైరెక్టర్ లు, సహకార సంఘం చైర్మన్, ఓ కాంగ్రెస్ బడా నాయకుడు రైతులకు నిరూపించుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ ఆరోపణపై పత్రిక విలేకరులపై కక్ష పూరిత రాజకీయాలు చేయకుండా, రాజకీయ నాయకులు పత్రిక స్వేచ్ఛను హరించకుండా రైతులకు ఆరోపణలపై వాస్తవాలు చెప్పి వారి నిజాయితీని నిరూపించుకోవాల్సిందిగా ప్రజలు కోరుతున్నారు. అంతేగాకుండా అయితే బడా కాంగ్రెస్ నాయకుడు సుమారుగా రూ.25 లక్షలు ఎవరికి తెలియకుండా వాడుకున్నారని, నిధులు సహకార సంఘంలో ఉండాలి కాంగ్రెస్ నాయకుడు వాడుకోవడం ఏంటని, మేము కూడా సంఘం నిధులు వాడుకుంటామని డైరెక్టర్లు ఆందోళన చేసారని రైతులు ఆరోపిస్తున్నారు.

# కార్మికుల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ

- ఓసీపీ-5 క్యాంటీన్‌లో భోజన సదుపాయం ప్రారంభించిన జీఎం లలిత్‌కుమార్



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి రామగుండం ఏరియా-1 జీడీకే.ఓసీపీ-5లో మొదటిసారిగా ఉద్యోగులకు భోజన సదుపాయాన్ని ఆర్‌జీ-1 ఏరియా జీఎం డి.లలిత్‌కుమార్ చేతులమీదుగా సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని జనరల్ మేనేజర్ డి.లలిత్‌కుమార్ మాటాడుతూ సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్.బలరాం కార్మికుల సంక్షేమం, గనులలో కార్మికుల అవసరాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామన్నారు.ఇందులో భాగంగా గతంలో జిడికే. ఓసీపీ-5ఉద్యోగుల కోసం ప్రస్తుతం ఉన్న పాతక్యాంటిన్ ఆధునీకరించి సుమారు రూ.13 లక్షల వ్యయంతో ప్రారంభించామన్నారు. అదేవిధంగా కార్మికుల, యునియన్ విజ్ఞప్తి మేరకు క్యాంటిన్‌లో భోజన సదుపాయాన్ని ప్రారంభించామని జీఎం తెలిపారు.కార్మికుల సంక్షేమానికి ఎల్లపుడు అవసరమైన వసతులు, సదుపాయాలను కల్పించటంలో కంపెనీ ముందు ఉంటుందని అన్నారు.భోజన సదుపాయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు.క్యాంటిన్‌లో భోజన సదుపాయం కల్పించిన జీఎంను జీడీకే.ఓసీపీ-5 ఉద్యోగులు, యునియన్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏటియుసి గుర్తింపు సంఘం డిప్యూటీ జనరల్ సెక్రెటరీ మడ్డి ఎల్లయ్య, పర్సనల్ మేనేజర్ కిరణ్‌బాబు, పిఓ చంద్రశేఖర్, సిఎంఓఏఐ సింగరేణి వైస్ ప్రెసిడెంట్ పోనుగోటి శ్రీనివాస్, ఎస్ఓఎం రమేష్‌బాబు, ఏటియుసి పిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్, వైస్ ప్రెసిడెంట్ మాదన మహేష్, ఉద్యోగులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# భద్రాద్రిలో "ఉప ఎన్నికలపై" చర్చ

● బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రేగా కాంతారావు...! ● హైకోర్టు తీర్పుతో వేడెక్కిన రాజకీయాలు...





**భద్రాచలం సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** తెలంగాణ హైకోర్టు సోమవారం పార్టీలు మారిన ఎమ్మెల్యేల అనర్హతపై నాలుగు వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు ఆదేశం ఇవ్వడం జరిగింది.పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల జాబితాలో దానం నాగేందర్, కడియం శ్రీహరి తోపాటు భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకటరావు ఉన్నారు. దీంతో భద్రాచలం నియోజకవర్గం లో ఉప ఎన్నికలపై జోరుగా చర్చలు నడుస్తున్నాయి.

**భద్రాచలం రాజకీయాల్లోకి రేగా ఎంట్రీ....!**

గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగ కాంతారావు భద్రాచలం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేయడానికి సిద్ధం అవ్వగా....! కాంగ్రెస్ పార్టీ నుండి తిరిగి వెంకటరావు బిఆర్ఎస్ పార్టీలోకి రావడంతో.. రేగ కాంతారావు తన సిట్టింగ్ స్థానమైన పినపాక నియోజకవర్గం నుండి పోటీ చేసికాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు చేతిలో ఓటమిపాలైన విషయం తెలిసిందే. సోమవారం పార్టీ ఫిరాయింపులపై హైకోర్టు నాలుగు వారాల్లో అనర్హతపై నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ కార్యాలయానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. దీంతో భద్రాద్రిలో ఉప ఎన్నిక జరగనుందా అని చర్చ నడుస్తుంది. ఒకవేళ జరిగినట్లయితే బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ అభ్యర్థి గా రేగ కాంతారావు పోటీకి సిద్ధమవుతున్నట్లు పలువురు మాట్లాడు కుంటు న్నారు. తెల్లం వెంకటరావును "ఢీ" కొట్టాలంటే రేగ కాంతారావు లాంటి సీనియర్ నాయకుడిని దింపడానికి అధిష్టానం సైతం మక్కువ చూపొచ్చు. ఉప ఎన్నిక జరిగినట్లయితే ఇరువురి మధ్య హోరాహోరీ పోటి తథ్యం.

**జోరు మీదున్న ఎమ్మెల్యే వెంకటరావు**

నియోజకవర్గంలో వెంకటరావు గెలిచిన నాట నుండి ఆహ్వానం అందిన ప్రతి కార్యక్రమానికి హాజరవుతున్నారు. కాలనీలో తిరుగుతూ సమస్యలపై ప్రజలు అడిగి తెలుసుకుంటున్నారు. ఇటీవల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో అత్యవసర పరిస్థితుల్లో బాలింతకు వైద్యం అందించి, తల్లి బిడ్డను రక్షించారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రశంసలు పొందారు. స్థానికంగా బలమైన ప్రత్యర్థులు లేకపోవడంతో పాటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండడం, పొంగులేటి కి శిష్యుడుగా వెంకటరావుకి ప్రత్యేక గుర్తింపు సానుకూల అంశం. కాగా గత ఎన్నికల్లో వెంకటరావు గెలుపుకి కృషిచేసిన వారిలో పలువురు నాయకులను పక్కన పెట్టడం జీర్ణించుకోలేకపోతున్నారు. అదేవిధంగా ఉప ఎన్నికలు జరిగినట్లయితే మాజీ ఎమ్మెల్యే పోదాం వీరయ్య వర్గీయులు వెంకటరావుకి మద్దతిస్తారా లేదా అనే అంశం హాట్ టాపిక్ గా మారింది.

**పోటీలో తెలుగుదేశం పార్టీ కూటమి....!**

నియోజకవర్గంలో ఉప ఎన్నిక చర్చ మొదలవడంతో ఈసారి ఎన్నికల్లో బిజెపి, జనసేన పార్టీల మద్దతుతో తెలుగుదేశం పార్టీ పోటీకి సిద్ధమవు తున్నట్లు సాంకేతికాలు ఇస్తుంది.కూటమి అభ్యర్థిగా జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే సిద్ధంగా ఉన్నట్లు సమాచారం. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పటిష్టమైన ఓటు బ్యాంకు కలిగి ఉంది. గత ఎన్నికల్లో తెలుగు తమ్ముళ్లు కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్యకు బహిరంగంగా మద్దతు ఇచ్చిన విషయం తెలిసిందే.

## ప్రజల్లో చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయులు కాళోజీ

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రజల్లో సామాజిక, రాజకీయ చైతన్యాన్ని తీసుకువచ్చిన మహనీయుడు కాళోజి కృషి మరువలేనిదని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టర్ ఛాంబర్ నందు కాళోజి నారాయణ రావు జయంతిని నిర్వహించిన సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి కాళోజి నారాయణ రావు చిత్రపటానికి పూల మాలలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కాళోజి రచనల స్ఫూర్తి ఇమిడి ఉందని,అందుకే కాళోజి జయంతిని తెలంగాణ భాష దినోత్సవంగా జరుపుకోవటం జరుగుతుందని అన్నారు.కాళోజి గ్రంధాలయం ఉద్యమంలో పాల్గొన్నారని, నిజాం పాలనలో ప్రజల తరుపున ప్రశ్నించి ప్రజల మనస్సులు పొందారని అన్నారు.తెలంగాణతో కాళోజికి విడదీయరాని సంబంధం ఉందని, కాళోజి సేవలను గుర్తించి భారత ప్రభుత్వం పద్మ విభూషణ్ పురస్కారంతో సత్కరించిందని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, సిపిఓ కిషన్,సంక్షేమ అధికారులు అనసూర్య, శంకర్, లత, జగదీశ్వర్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటిలో గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయవద్దు

సాగర్, శ్రీరామ్ సాగర్ కెనాల్ లో నిమజ్జనం చేయవద్దు

స్థానికంగా ఉన్న చెరువులు, కుంటలలో నిమజ్జనం చేసుకోవాలి

ప్రమాదాలకు దూరంగా ఉండాలి

జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలకు పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, ప్రతి మండపాన్ని గ్లోబల్ జియో ట్యాగింగ్ చేసి పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తెలిపారు.త్రాగునీటి అవసరాల కోసం ఉపయోగించే నీటిలో గణేష్ విగ్రహాలు నిమజ్జనం చేయవద్దని, ముఖ్యంగా సాగర్ కాల్వ, శ్రీరామ్ సాగర్ కాల్వల్లో విగ్రహాలు నిమజ్జనం చేయవద్దని కోరారు.గణేష్ విగ్రహాల తయారీలో ఉపయోగించే పీఓపీ,రంగుల వల్ల నీరు కలుషితమై ప్రజల ఆరోగ్యాలకు హని కలిగే అవకాశం ఉందన్నారు.గ్రామాలు, పట్టణాలు, కాలనీల్లో ఏర్పాటు చేసే గణేష్ విగ్రహాలను స్థానికంగా అందుబాటులో ఉండే చెరువులు, కుంటలలో నిమజ్జనం చేసుకోవాలని కోరారు. నిమజ్జనం కోసం వాహనాల్లో ఎక్కువ దూరం ప్రయాణం చేయడం కూడా ప్రమాదకరమైందని అన్నారు. నిమజ్జనం సమయంలో పిల్లలను, మహిళలను, వృద్ధులను వాహనాల్లో ఎక్కించవద్దని, డిజేలు ఉపయోగించవద్దని, బాణాసంచా కాల్చవద్దని అన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా స్థాయి అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలి



**నలగొండ బ్యూరో,సెప్టెంబరు 9, (జనంసాక్షి):** ప్రజావాణి ఫిర్యాదుల పరిష్కారానికి జిల్లా అధికారులు ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి కోరారు.ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ముందుగా ప్రజాకవి కాలోజి నారాయణరావు జయం తి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.అనంతరం ప్రజల వద్ద నుండి పీర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధికారులకు ప్రజావాణిపై కలెక్టర్ సూచనలు చేస్తూ ఎప్పటి ఫిర్యాదులు అప్పుడే పరిష్కరించా లని,ఫిర్యాదులు పెండింగ్లో ఉంచవద్దని అన్నారు.ఒకవేళ సమస్య పరిష్కారం కానట్లయితే ఆ విషయాన్ని ఫిర్యాదు దారుకు స్పష్టంగా తెలియజేయాలని, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో పరిష్కారం అయ్యేవాటిని రాష్ట్రస్థాయికి పంపించాలని చెప్పారు. సోమవారం నాటి ఫిర్యాదులలో వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్,డిఆర్ఓ రాజ్యలక్ష్మి,డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కాగా జిల్లా కలెక్టర్ ఫిర్యాదులు సమర్పించేందుకు వచ్చిన పిర్యాదుదారులతో వ్యక్తిగతంగా ముఖాముఖి మాట్లాడుతూ వారి సమస్యలను పరిష్కరించే చర్యలు తీసుకున్నారు . కొన్ని ఫిర్యాదులపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించారు.



## పోలీస్ గ్రీవెన్స్ డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ

హెూం గార్డ్ కుటుంబాలకు ఆర్థిక భరోసా



**నల్గొండటౌన్, సెప్టెంబర్ 09(జనంసాక్షి)** ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 40 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఏదైనా భూ సమస్యల,ఫైనాన్స్ సంబంధిత సమస్యలు ఉంటే చట్ట పరంగా చూసుకోవాలని అన్నారు. ఈ రోజు వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.జిల్లాలో పనిచేస్తున్న హెూం గార్డ్ ల సంక్షేమం కొరకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలో పనిచేస్తున్న 26 మంది హెూం గార్డ్ లకు వారి పిల్లలు చదువుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి మెరిట్ స్కాలర్షిప్ లు, పిల్లల పెళ్ళిలకు ఆర్థిక సహాయం, మెడికల్ రియం బర్స్మెంట్, మరియు విది నిర్వహణ లో మరణించిన హెూం గార్డ్ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ విది నిర్వహణే కాకుండా హెూంగార్డ్ల సంక్షేమం కొరకు కూడా ఎల్లపుడూ కృషి చేస్తామని వారి కుటుంబాలకు పోలీసు శాఖ అండగా నిలుస్తుందని అన్నారు.విది నిర్వహణలో క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ పోలీసు శాఖకు మంచి పేరు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రాములు నాయక్, యస్.బి డీయస్పి రమేష్,ఏ.ఆర్ డియస్పీ శ్రీనివాసులు, హెూం గార్డ్ ఆర్.ఐ నరేష్ మరియు హెూం గార్డ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి పవర్ ప్లాంట్ లో పటిష్ట భద్రత చేపట్టాలి..

ఎమ్మెల్యే బి ఎల్ ఆర్..



**మిర్యాలగూడ, సెప్టెంబర్ 09(జనంసాక్షి):** దామరచర్ల మండలంలోని యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ లో ఉన్నతాధికారుల సమావేశంలో మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజుతో కలసి పాల్గొన్న స్థానిక శాసనసభ సభ్యులు బిఎల్ఆర్ మాట్లాడుతూ థర్మల్ పవర్ ప్లాంట్ లో వరుసగా రెండోసారి చోరీ జరగడం పట్ల భద్రత లోపించడంతో అధికారుల వైఫల్యం చెందారన్నారని.దీనికి కారణం అయినా ప్రతి ఒక్కరిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని మరోసారి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా పటిష్ట భద్రత చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఖజానా అంటే ప్రజలదని, ప్రజాధనాన్ని ప్రజాధనాన్ని దోచుకోకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారుల పై ఉందన్నారు.గత ప్రభుత్వ పాలనలో జరిగిన పొరపాట్లు జరగకుండా బాధ్యతగా ఉండాలని,మరోసారి జరిగినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ తమ్మయ్య, సూపరింటెండింగ్ ఇంజనీర్ జీవ కుమార్, బీహెచ్ఈఎల్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కాశి రాజు, రూరల్ సీఐ వీరబాబు, ఎస్సై ఇరుగు రవి, బిహెచ్ఇఎల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం ఆశలకు 26 వేల కనీస వేతనం అమలు చేయాలి

● బి ఎల్ ఓ డ్యూటీలను రద్దు చేయాలి ● సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ



**నల్గొండటౌన్, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ఆశా వర్కర్లను కేంద్ర ప్రభుత్వం పర్మినెంట్ చేయాలని అప్పటివరకు 26వేల కనీస వేతనాలు ఇవ్వాలని, పీఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లాలో ఆశాలకు వేస్తున్న బీఎల్ఓ డ్యూటీలను రద్దు చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుదవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ మరియు డిఎం%డ%హెచ్ఓ ఆఫీస్ సూపరిండెంట్ లకు వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశా వర్కర్లు వైద్య ఆరోగ్యశాఖలో ప్రజలకు అనేక రకాల వైద్య సేవలు అందిస్తున్నారని కానీ వీరికి మాత్రం కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. 45,46 ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్ సిఫారసులను అమలు చేయాలని,ఎన్ హెచ్ ఎం ను ప్రభుత్వ ఆరోగ్య శాఖగా మార్చాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.ఆశా వర్కర్ల కు బి ఎల్ వో డ్యూటీ ల నుండి మినహాయింపు ఇవ్వాలని ఆయన కోరారు. పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ఇప్పటికే అనేక రకాల ఆరోగ్య సేవలు అందిస్తున్న ఆశలకు ఈ పనులు పక్కకు పెట్టి బిఎల్ ఓ లుగా డ్యూటీ వేయడం తగదని అన్నారు. అనేక ప్రాంతాల్లో విష జ్వరాలు వర్షాల వల్ల ప్రజలు అనారోగ్యానికి గురై తీవ్రమైన ఇబ్బందుల్లో ఉంటే ఆ పనులు చేయించకుండా బిఎల్ఓ డ్యూటీలు వేసి ఆశాలను ఇబ్బంది పెట్టడం సరికాదని విమర్శించారు. వెంటనే బిఎల్ఓ డ్యూటీ లో రద్దు చేయాలని కోరారు.అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలలో విధులు నిర్వహించిన ఆశాలకు డబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా,రిటర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని కోరారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీని నెరవేర్చాలని ఎగ్జామ్ పెట్టి నిర్ణయాన్ని రద్దు చేయాలని,ప్రసూతి సెలవులు కల్పిస్తూవెంటనే సర్కులర్ జారీ చేయాలన్నారు.సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య,యూనియన్ జిల్లా కార్యదర్శి తవిటి వెంకటమ్మ లు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుండి పెండింగ్ లో ఉన్న రిజిస్టర్ ను తొందరగా ప్రింట్ చేసి ఆశలకు అందించాలన్నారు. ఆశాలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ప్రమోషన్ సౌకర్యం కల్పించాలని, టెన్త్, ఓపెన్ టెన్త్, ఇంటర్ ఓపెన్, ఇంటర్, డిగ్రీ, టెట్, గ్రూప్ 1,2 తదితర ఎగ్జామ్స్ సందర్భంగా ఆశాలకు వేస్తున్న డ్యూటీలకు డబ్బులు చెల్లించాలన్నారు. ఆశాలకు పారితోషకాల గైడ్ లైన్స్ కు భిన్నంగా ఏ ఎన్ సి తదితర టార్గెట్స్ ఎక్కువ కేసులు నమోదు చేయాలని ఆశాలను వేధింపులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు పోలే సత్యనారాయణ, యూనియన్ జిల్లా నాయకులు టీ పార్వతమ్మ, ఎన్ పూలమ్మ, చింత వజ్రమ్మ, సుజాత, ప్రేమలత వీరభద్రమ్మ అనురాధ షమీమ్ గోపిక శోభారాణి, సిహెచ్ జానకి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి




**నల్గొండటౌన్, సెప్టెంబర్ 09(జనంసాక్షి):** కలెక్టరేట్ ఆవరణలో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో టీయూడబ్ల్యూజే( ఐజేయు) అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ, దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ సభ్యులకు సీఎం రేవంత్ రెడ్డి భూమి పట్టాలు అందజేశారని, ఇక రాష్ట్రవ్యాప్తంగా జిల్లా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పై దృష్టి పెడుతున్నారని, ఈ మేరకు ఇప్పటికే నల్గొండ జర్నలిస్టులకు ఫ్లాట్ల అంశాన్ని మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు. అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వ విధి విధానాలు రాగానే జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇస్తామని తెలియజేశారు. గతంలో 59 జీవో అడ్డుపెట్టుకొని తప్పుడు నివాస పత్రాలు, నకిలీ బిల్లులు పెట్టి కోట్ల రూపాయలు విలువ చేసే ప్రభుత్వ భూమిని రిజిస్ట్రేషన్ చేసుకున్న వారిపై చర్యలు తీసుకొని క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, జిల్లా కలెక్టర్ కు, జిల్లా ఎస్పీకు వినతిపత్రం అందజేయడం జరిగింది. వారు ఈ విషయములను రెండు రోజులలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు గార్లపాటి కృష్ణారెడ్డి,, దోసపాటి సత్యనారాయణ సూర్య బ్యూరో, కిరణ్ రెడ్డి ఐ న్యూస్, అశోక్ రెడ్డి టీవీ5, చంద్రశేఖర్ రెడ్డి టెన్ టీవీ, సీవీఆర్ రాము, మాధురి యాదగిరి, పంచలింగం, గోలి విజయ్ కుమార్, మల్లేష్ యాదవ్,జుబేర్ హైమద్, అతిక్ హైమత్, అంజత్ ఖాన్, దోటి శ్రీను,ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు కెమెరామెన్స్ శంకర్,వెంకట్ ఎస్ఎండిఏ జిల్లా అధ్యక్షులు పిట్టల రామకృష్ణ, వెనమల రమేష్ బాబు, అశోక్ నరసింహ స్వామి, జాజాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్ మందులపై జీఎస్టీ తగ్గింపు!

• తేల్చిచెప్పిన ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** క్యాన్సర్ రోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. క్యాన్సర్ చికిత్సలో ఉపయోగించే మందుల ధరలపై జీఎస్టీని తగ్గిస్తున్నట్లు ప్రకటించింది. జీఎస్టీ కౌన్సిల్ 54వ సమావేశం సోమవారం జరిగింది. అనంతరం నిర్మలా సీతారామన్ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను విలేకరుల సమావేశంలో వెల్లడించారు. క్యాన్సర్ మందులతో పాటు స్నాక్స్‌పై జీఎస్టీ రేట్లను తగ్గిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అనుబంధ విద్యాసంస్థలను జీఎస్టీ నుంచి మినహాయించినట్లు తెలిపారు. వాణిజ్య ఆస్తులను అద్దెకు ఇవ్వడం రివర్స్ ఛార్జ్ మెకానిజం కిందకు తీసుకువస్తామని ఆర్థిక మంత్రి చెప్పారు. క్యాన్సర్ మందులపై జీఎస్టీని 12శాతం నుంచి 5శాతానికి తగ్గించామని.. దాంతో ఖర్చును మరింత తగ్గించేందుకు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.

ఎంపిక చేసిన స్నాక్స్‌పై పన్నును 18శాతం నుంచి 12శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించిందని చెప్పారు. ఇక ఆన్‌లైన్ గేమింగ్ ఆదాయం ఆరు నెలల్లో 412శాతం పెరిగి రూ.6,909 కోట్లకు చేరుకుందని తెలిపారు. రేట్ల హేతుబద్ధీకరణపై జీఓఎం స్టేటస్ రిపోర్టును సమర్పించాల్సి ఉందని ఆర్థిక మంత్రి తెలిపారు. ఒకటి రియల్ ఎస్టేట్, మరొకటి రేట్ల హేతుబద్ధీకరణపై స్టేటస్ రిపోర్ట్‌ను సమర్పించాల్సి ఉందన్నారు. ఆన్‌లైన్ గేమింగ్, క్యాసినోల స్థితిగతులను సైతం కౌన్సిల్ సమావేశంలో ప్రదర్శించినట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. క్యాసినో ఆదాయం 30శాతం పెరిగిందని తెలిపారు. ఆరోగ్య బీమాపై మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదికను సమర్పిస్తామని ఆర్థిక మంత్రి తెలిపారు. జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆరోగ్య బీమాపై జీఎస్టీని ఎత్తివేసే నిర్ణయం తీసుకోలేదని, నిర్ణయాన్ని ప్రస్తుతానికి వాయిదా వేశామన్నారు. ఆరోగ్య బీమాపై రేటును అంచనా వేయడానికి జీఎస్టీ కౌన్సిల్ మంత్రుల బృందాన్ని ఏర్పాటు చేసింది.

ఈ మంత్రుల బృందం అక్టోబర్ చివరి నాటికి నివేదిక అందజేస్తుందని వివరించారు. అంతేకాకుండా మతపరమైన తీర్థయాత్రల కోసం హెలికాప్టర్ సేవల నిర్వహణపై పన్నును ఐదు శాతానికి తగ్గించాలని జీఎస్టీ కౌన్సిల్ నిర్ణయించింది. ఈ విషయాన్ని ఉత్తరాఖండ్ ఆర్థిక మంత్రి ప్రేమ్ చంద్ అగర్వాల్ సోమవారం వెల్లడించారు. ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేదార్‌నాథ్, బద్రీనాథ్ తదితర తీర్థయాత్రలకు భక్తులను తీసుకెళ్లే హెలికాప్టర్ సేవలపై పన్ను 18శాతం నుంచి 5శాతానికి తగ్గించారు. ఇంతకు డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా రూ.2వేల వరకు చిన్న డిజిటల్ లావాదేవీల కోసం బిల్‌డెస్క్, సీసీ ఎవెన్యూ తదితర చెల్లింపు అగ్రిగేటర్లపై 18 శాతం జీఎస్‌టి విధించే అంశాన్ని కౌన్సిల్ సిఫార్సు కమిటీకి సూచించిందని అగర్వాల్ చెప్పారు. ప్రస్తుతం, అగ్రిగేటర్లు రూ.2వేల కంటే తక్కువ లావాదేవీలపై జీఎస్టీ మినహాయించారు.

| నెక్ గుడ్ల ధరలు | ఫామ్‌గేట్ | డజన్ |
|---|---|---|
| హైదరాబాద్ | ₹ 472 | ₹ 56 |
| వరంగల్ | ₹ 472 | ₹56 |

**బంగారం ధరలు (10 గ్రాములు)**
**హైదరాబాద్**

| | |
|---|---|
| ₹72,870 (24 క్యారెట్లు) | ₹ 66,800 (22 క్యారెట్లు) |


**చెన్నై**

| | |
|---|---|
| ₹66,800 (22 క్యారెట్లు) | ₹72,870 (24 క్యారెట్లు) |

**వెండి ధరలు (కేజీ)**
హైదరాబాద్
₹ 89,500




# మళ్లీ పుంజుకున్న మార్కెట్లు



• కాపాడింది ఆ రెండు రంగాలే..

**ముంబై, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** ఉదయం నష్టాలతో ఒడిదొడుకుల మధ్య ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు చివరికి ఊహించని లాభాలను నమోదు చేశాయి. ప్రధానంగా ఇంట్రాడేలో ఎఫ్‌ఎంసీజీ, బ్యాంకింగ్ రంగాలకు చెందిన షేర్లు మార్కెట్ల పురోగతికి దోహదపడ్డాయి.

మార్కెట్ల ముగింపు సమయంలో బెంచ్ మార్క్ సూచీ సెన్సెక్స్ 376 పాయింట్ల పెరుగుదలను చూడగా, మరో కీలక సూచీ నిఫ్టీ 84 పాయింట్ల మేర గెయిన్ అయ్యింది. ఇదే క్రమంలో బ్యాంక్ నిఫ్టీ సూచీ 541 పాయింట్ల భారీ పెరుగుదలను నమోదు చేసింది. ఇక చివరిగా నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ మాత్రం 155 పాయింట్ల నష్టాన్ని చవిచూసింది. నేడు ఇంట్రాడేలో ఆయిల్ అండ్ గ్యాస్ కంపెనీల షేర్లు మార్కెట్లో నష్టాలతో సూచీలను కిందకు లాగాయి. ఈ సమయంలో స్మాల్ అండ్ మిడ్ క్యాప్ సూచీలు ఇన్వెస్టర్లను నష్టాల్లో ముంచాయి. ప్రాఫిట్ బుకింగ్ దీనికి కారణంగా నిపుణులు సూచిస్తున్నారు.

ఎన్‌ఎస్‌ఈలో హిందుస్థాన్ యూనీలివర్, శ్రీరామ్ ఫైనాన్స్, ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, బ్రిటానియా, కోటక్ బ్యాంక్, టాటా కన్జూమర్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, దివీస్ ల్యాబ్, సిప్లా, నెస్లే, గ్రాసిమ్, అల్ట్రాటెక్ సిమెంట్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఎస్బీఐ, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఆటో, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఫిన్ సర్వ్ కంపెనీల షేర్లు లాభాలతో టాప్ గెయినర్లుగా కొనసాగుతున్నాయి.

ఇదే క్రమంలో ఓఎన్జీసీ, టెక్ మహీంద్రా, బీపీసీఎల్, టాటా స్టీల్, ఎన్టీపీసీ, హిందాల్కో, టాటా మోటార్స్, విప్రో, అపోలో హాస్పిటల్స్, కోల్ ఇండియా, టైటాన్, పవర్ గ్రిడ్, హెచ్డీఎఫ్సీ లైఫ్, హెచ్సీఎల్ టెక్నాలజీస్, సన్ ఫార్మా, మారుతీ, అదానీ ఎంటర్ ప్రైజెస్, అదానీ పోర్ట్స్, డాక్టర్ రెడ్డీస్, ఐషర్ మోటార్స్ కంపెనీల షేర్లు నష్టాలతో టాప్ లూజర్లుగా నేడు తమ ప్రయాణాన్ని ముగించాయి.

# జెప్టోకు ఆర్డర్లపై ఆర్డర్లు




**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** దేశీయంగా క్విక్ కామర్స్ యాప్స్ ప్రస్తుత కాలంలో వేగంగా ప్రజాధరణ పొందుతున్నాయి. పండుగ ఏదైనా, అవసరం ఎలాంటిదైనా కేవలం నిమిషాల్లో ఆర్డర్లు పెట్టడం నుంచి వేగంగా వాటిని డెలివరీ వరకు ఈ రంగంలోని కంపెనీలు వ్యాపారం చేస్తున్నాయి. పైగా ఇంటి వద్దకే క్షణాల్లో కోరుకున్నది రావటంతో వీటిపై వినియోగదారులకు మక్కువ పెరుగుతోంది. ప్రముఖ క్విక్ కామర్స్ ప్లాట్‌ఫారమ్ జెప్టో గత ఏడాదితో పోలిస్తే ఈ గణేష్ చతుర్థికి వినాయకుడి విగ్రహాల అమ్మకాల్లో 10 రెట్లు పెరుగుదలను చూసింది. డిమాండ్‌లో పెరుగుదల సంప్రదాయ, అనుకూలమైన పండుగ పరిష్కారాల వైపు విస్తృత ధోరణిని ప్రతిబింబిస్తుందని కంపెనీ తెలిపింది. అమ్మకాల గణాంకాలను పరిశీలిస్తే.. రెడీమేడ్ మోడక్‌లు గంటకు 1,500 చొప్పున ఆర్డర్లు అందుకోగా, మోడక్ అచ్చులు గంటకు 500 స్థిరమైన ఆర్డర్లు అందుకున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఇక పండుగ నాడు స్వీట్స్ ఆర్డర్ల విషయంలో బెంగళూరు నగరం మొదటి స్థానంలో నిలిచింది. ఇది మొత్తం స్వీట్స్ ఆర్డర్లలో 25 శాతాన్ని కలిగి ఉంది. ఇదే క్రమంలో మిగిలిన నగరాలను పరిశీలిస్తే మొత్తం ఆర్డర్లలో ముంబయి 18%, ఢిల్లీ ఎన్‌సీఆర్ 17%, హైదరాబాద్ 12%, చెన్నై 6% కలిగి ఉన్నాయి. అలాగే జెప్టో 2024 గణేష్ చతుర్థికి దేశమంతటా 10,000 మట్టి విగ్రహాలను విక్రయించింది. 100% పర్యావరణ అనుకూల విగ్రహాలలో ప్రత్యేకత కలిగిన స్వస్తితో భాగస్వామ్యంతో జెప్టో 100 మందికి పైగా స్థానిక కళాకారులను శక్తివంతం చేసింది. జెప్టో పండుగ సందర్భంగా గడచిన 24 గంటల సమయంలో మొత్తం 70,000కు పైగా స్వీట్లను విక్రయించింది. మోదక్ అమ్మకాల్లో ముంబై ముందంజలో ఉంది. ఇక బెంగుళూరు పెడాస్‌కు ప్రాధాన్యతనివ్వగా, ఢిల్లీ-ఎన్‌సీఆర్, హైదరాబాద్ ప్రాంతాల్లోని ప్రజలు లడ్డూల కొనుగోలుకు ఆర్డర్లు పెట్టారు. దీంతో జెప్టోలో మోడక్‌లు 5 రెట్ల పెరుగుదలను, లడ్డూలు 2.5 ఎక్స్ ఆర్డర్ల వృద్ధిని చూసింది. ఇక పూజా అవసరాలకు ఆర్డర్లు కూడా 2 రెట్లు పెరిగాయి. కంపెనీ తన సేవలతో దేశంలోని క్విక్ కామర్స్ కంపెనీల్లో వేగంగా వృద్ధి చెందుతున్న ఇంటర్నెట్ వ్యాపార సంస్థగా నిలిచింది.




# తొలి ట్రిలియనీర్ ఎలన్ మస్క్ !




• రేసులో గౌతం అదానీ

**న్యూయార్క్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** స్పేస్ ఎక్స్, టెస్లా కంపెనీ సీఈవో ఎలన్ మస్క్ ప్రపంచంలోనే తొలి ట్రిలియనీర్‌గా నిలవనున్నారు. 2027 నాటికి ఆయన ట్రిలియన్ డాలర్లు కలిగిన వ్యక్తిగా రికార్డుల్లోకి ఎక్కనున్నట్లు ఇన్‌ఫార్మా కనెక్ట్ అకాడమీ తెలిపింది. ప్రతి ఏడాది మస్క్ ఆదాయం పెరుగుతున్న గణాంకాల ఆధారంగా ఈ అంచనా వేశారు. మస్క్ వార్షిక సంపద వృద్ధి సుమారు 109.88గా ఉన్నట్లు భావిస్తున్నారు. సోషల్ మీడియా ఎక్స్ ఓనర్ అయిన మస్క్.. ప్రస్తుతం 237 బిలియన్ల డాలర్లతో ప్రపంచంలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా మొదటి స్థానంలో నిలిచారు. ఇప్పటి వరకు మస్క్ .. ఆరు కంపెనీలకు ఫౌండర్‌గా ఉన్నారు. ఎలక్ట్రిక్ కార్ల తయారీ సంస్థ టెస్లా, స్పేస్ ఎక్స్ దీంట్లో ఉన్నాయి. టెస్లా కంపెనీ మార్కెట్ విలువ 669.28 బిలియన్ డాలర్లుగా ఉన్నది. ఆ కంపెనీ విలువ ట్రిలియన్ డాలర్లకు వచ్చే ఏడాది చేరే అవకాశాలు ఉన్నాయి.

ప్రపంచ సంపన్నుల్లో ట్రిలియనీర్లు కాబోనున్న ఇతర వ్యాపారవేత్తలను కూడా అంచనా వేశారు. ట్రిలియనీర్ క్లబ్‌లో చేరనున్న వారిలో భారతీయ వ్యాపారి గౌతమ్ అదానీ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ఆ జాబితాలో ఎన్విడియా సీఈవో జెన్‌సెన్ హువాంగ్, ఇండోనేషియా మ్యాగ్నెట్ ప్రజోగో పంగెస్టు కూడా ఉన్నారు. 2028 వరకు ఈ ముగ్గురూ ట్రిలియనీర్లు అయ్యే ఛాన్సు ఉన్నట్లు ఇన్‌ఫార్మా కనెక్ట్ అంచనా వేసింది. ఫ్రెంచ్ వ్యాపారవేత్త, లూయిస్ విట్టాన్ ఓనర్ బెర్నార్డ్ అర్నాల్ట్.. 2030 వరకు ట్రిలియనీర్ అయ్యే అవకాశాలు ఉన్నట్లు భావిస్తున్నారు.

ఎలన్ మస్క్ తొలి సారి ఫోర్బ్సు బిలియనీర్ల జాబితాలో 2012లో కనిపించారు. అప్పుడు ఆయన ఆస్తి రెండు బిలియన్ల డాలర్లు. 2021లో తొలిసారి ఆయన ప్రపంచ కుబేరుల్లో బేజోస్‌ను వెనక్కి నెట్టి ఫస్ట్ ప్లేస్‌లో నిలిచాడు. 2022 డిసెంబర్‌లో ఆయన కొన్నాళ్లు ఆ స్థానాన్ని కోల్పోయారు. మళ్లీ ఆర్నెళ్ల తర్వాత ఫస్ట్ ప్లేస్ కొట్టేశాడు.

# టైఫూన్ యాగి బీభత్సం..

• నదిలో కూలిన బ్రిడ్జ్



**యెన్‌బాయి, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** వియత్నాంలో టైఫూన్ యాగి తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఉత్తర వియత్నాంలో ఉన్న ఓ బిజీ బ్రిడ్జ్ .. ఆ తుఫాన్ ధాటికి కూలిపోయింది. దీంతో బ్రిడ్జ్ మీద ఉన్న పది కార్లు, రెండు స్కూటర్లు ఆ నీటిలో కొట్టుకుపోయాయి. ఎరుపు నదిలో ఆ బ్రిడ్జ్ కూలినట్లు ప్రధాని హెూ డుక్ ఫోక్ తెలిపారు. ఫూ తూ ప్రావిన్సులో ఉన్న ఆ బ్రిడ్జ్‌ను ఫాంగ్ చావు బ్రిడ్జ్‌గా పిలుస్తారు. ముగ్గుర్ని రక్షించగా, మరో 13 మంది మిస్సింగ్‌లో ఉన్నారు. దాదాపు 375 మీటర్ల పొడుగు ఉన్న ఆ బ్రిడ్జ్‌లో ఇంకా కొంత భాగం అలాగే ఉన్నది. బ్రిడ్జ్‌ను వీలైనంత త్వరగా నిర్మించాలని ఆర్మీని ఆదేశించినట్లు ప్రధాని హెూ తెలిపారు.

టైఫూన్ యాగి.. ఈ ఏడాది ఆసియాను తాకిన అత్యంత శక్తివంతమైన తుఫాన్‌గా రికార్డుకెక్కింది. శనివారం ఆ తుఫాన్ వియత్నంలోకి ఎంటర్ అయ్యింది. ఇప్పటి వరకు 59 మంది మరణించారు. సుమారు 203 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తున్నాయి. తుఫాన్ కాస్త అల్పపీడనంగా మారినా.. వరదలు, కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నట్లు అధికారులు హెచ్చరించారు. యెన్ బాయి ప్రావిన్సులో మూడు ఫీట్ల ఎత్తును నీరు ప్రవహిస్తున్నది. వియత్నాం తీరు ప్రాంత ప్రజలను సుమారు 50 వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. 12 ప్రావిన్సుల్లో స్కూళ్లను తాత్కాలికంగా మూసివేశారు.

# భారత్‌తో సత్సంబంధాలనే కోరుకుంటున్నాం

• బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వం



ఢాకా, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) భారత్‌తో బంగ్లాదేశ్ సత్సంబంధాలు కొనసాగించాలని కోరుకుంటోందని ఆ దేశ తాత్కాలిక ప్రభుత్వ చీఫ్ మహమ్మద్ యూనస్ తెలిపారు. ఇటీవలే ఆ దేశంలో జరిగిన ఉద్యమాల్లో పాల్గొన్న విద్యార్థులు, ఇతర వర్గాలతో యూనస్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ యూనస్ ఈ విధంగా స్పందించినట్లు ప్రభుత్వ ఆధ్వర్యంలోని బీఎస్ఎస్ వార్తా సంస్థ నివేదించింది. 'మేం భారత్‌తో మంచి సంబంధాలను కొనసాగించాలని భావిస్తున్నాం. అయితే అవి కచ్చితంగా సమానత్వం, పారదర్శకంగా ఉండాల్సిన అవసరం ఉంది' అని యూనస్ నొక్కి చెప్పినట్లుగా ఆయన సహాయకుడు మహ్ఫూజ్ ఆలంని ఊటంకిస్తూ బీఎస్ఎస్ నివేదించింది. పొరుగు దేశాలతో సంబంధాలకు బంగ్లాదేశ్ పరస్పర గౌరవం ఇస్తుందన్నారు. సార్క్ (సౌత్ ఏషియన్ అసోసియేషన్ రీజనల్ కోపరేషన్)ను పునరుద్ధరించాలని యూనస్ నొక్కి చెప్పినట్లు ఆలం తెలిపారు.

మరోవైపు హింస ప్రజ్వరిల్లడంతో దేశం నుంచి పారిపోయి భారత్‌లో తలదాచుకున్న ఆ దేశ మాజీ ప్రధాని షేక్ హసీనాను స్వదేశానికి రప్పించేందుకు చర్యలు చేపడుతున్నట్టు ఆ దేశానికి చెందిన 'ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్' ఆదివారం ప్రకటించింది. విద్యార్థుల ఆందోళనను అణచివేయడానికి సామూహిక హత్యాకాండకు పాల్పడ్డారని హసీనా సహా పలువురిపై తాత్కాలిక ప్రభుత్వం కేసుల్ని నమోదు చేసింది. వీటి విచారణ కోసం ఆమెను రప్పించేందుకు ప్రయత్నాలు చేపట్టింది. 'హసీనా సహా పరారీలో ఉన్న వారందరికీ అరెస్టు వారెంట్ జారీ చేయాలంటూ ట్రిబ్యునల్‌కు దరఖాస్తు చేయబోతున్నాం. ఇరు దేశాల మధ్య నిందితుల అప్పగింతపై ఒప్పందం ఉంది' అని ట్రిబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ తాజుల్ ఇస్లామ్ చెప్పారు.

# భారత్‌లోకి మంకీపాక్స్ ఎంట్రీ

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. కొన్నేళ్ల క్రితం కరోనా మహమ్మారితో వణికిన ప్రపంచాన్ని మంకీపాక్స్ అనే వైరస్ చుట్టుముడుతోంది. ఇప్పటికే ఆఫ్రికా, యూరోపియన్ దేశాల్లో వ్యాపించిన ఈ వైరస్‌కు సంబంధించి సోమవారం తొలి కేసు నమోదైనట్లు కేంద్రం ప్రకటించింది. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేసింది. భారత్‌లో తొలి మంకీ పాక్స్ కేసు నమోదైనట్లు కేంద్ర ఆరోగ్యశాఖ ప్రకటించింది. ఢిల్లీలో ఒకరికి వ్యాధి లక్షణాలను గుర్తించినట్లు పేర్కొంది.

అతడిని పాజిటివ్‌గా నిర్ధారించినట్లు ఆరోగ్య శాఖ తెలిపింది. పరీక్ష ఫలితాల్లో రోగిలో వెస్ట్ ఆఫ్రికన్ క్లాడ్ 2 ఎంపాక్స్ వైరస్ ఉన్నట్లు గుర్తించామని చెప్పింది. అయితే ఈ ఏడాది మంకీ పాక్స్ సంబంధించి భారత్‌లో ఒక్క కేసు మాత్రమే నమోదైందని.. తొలిసారి దేశంలో 2022లో 30కిపైగా కేసులు వెలుగు చూశాయని అధికారులు తెలిపారు.

ఈ కేసు.. 2022లో నమోదైన 30 కేసుల మాదిరిగానే అంత ప్రమాదకారి కాదని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని చెబుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం.. ఎంపాక్స్ క్లాడ్ 1 ఆరోగ్య అత్యవసర స్థితికి సంబంధించిన వైరస్ కాదని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ వివరించింది. అయితే ఇది సోకిన వ్యక్తి ఎంపాక్స్ తీవ్రతను ఎదుర్కొంటున్న దేశం నుంచి ఇటీవల ప్రయాణించిన ఓ యువకుడని తెలిసింది. ప్రస్తుతం అతడిని ఐసోలేషన్‌లో ఉంచినట్లు అధికారులు చెప్పారు. ప్రస్తుతం రోగి పరిస్థితి నిలకడగా ఉందని.. ఆరోగ్య సమస్యలేవీ లేవని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ తన ప్రకటనలో వివరించింది.

**కేంద్రం కీలక ఆదేశాలు..**

ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తున్న ఎంపాక్స్ వ్యాధిపై కేంద్రం సోమవారం కీలక ఆదేశాలు జారీ చేసింది. అనుమానిత వ్యక్తులందరికీ స్క్రీనింగ్, టెస్టింగ్, కాంటాక్ట్ ట్రేసింగ్ చేయాలని సూచించింది. అనుమానిత, ధ్రువీకరించిన వ్యాధిగ్రస్థులకు చికిత్స చేయడానికి ఐసోలేషన్ కేంద్రాలను సిద్ధం చేయడానికి ఆసుపత్రులను గుర్తించాలని రాష్ట్రాలను కోరింది. అలాగే.. ప్రతిరోజూ ప్రజారోగ్య సంసిద్ధతపై సీనియర్ అధికారులతో సమీక్షించాలని కేంద్రం ఆదేశించింది.ప్రపంచ ఆరోగ్య సంస్థ వివరాల ప్రకారం.. జనవరి 2022, ఆగస్టు 2024 మధ్య 120 దేశాల్లో ఎంపాక్స్ కేసులు వెలుగు చూశాయి. దాదాపు లక్షకుపైగా కేసులు నమోదుకాగా.. 220 మరణాలు సంభవించాయి.

# కాంగ్రెస్‌తో పొత్తు లేదు..



• తొలి జాబితా విడుదల: ఆప్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** వచ్చే నెలలో హరియాణా అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తుపై ఆమ్ ఆద్మీ పార్టీ స్పష్టత ఇచ్చింది. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో పొత్తు పెట్టుకోవడం లేదని స్పష్టం చేసింది. రాష్ట్రంలో మొత్తం అసెంబ్లీ స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులను బరిలో నిలుపుతామని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రకటించింది. సోమవారం మధ్యాహ్నం హరియాణా ఆమ్ ఆద్మీ పార్టీ మాజీ చీఫ్ సుశీల్ గుప్తా విలేకర్లతో మాట్లాడుతూ.. పొత్తు విషయాలను వెల్లడించారు.

బలమైన కాంగ్రెస్‌తో కలిసి పొత్తు పెట్టుకోని అసెంబ్లీ ఎన్నికల్లో వెళ్లాలని తాము వేచి చూశామన్నారు. ఆ క్రమంలో తాము సహనంతో వేచి చూశామని చెప్పారు. అనంతరం తమ పార్టీ అభ్యర్థులతో జాబితాను విడుదల చేసేందుకు సిద్ధమయ్యామని వివరించారు. అయితే తాము జాతీయ స్థాయిలో ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్నామన్న విషయం మరవరాదని ఈ సందర్భంగా సుశీల్ గుప్తా పేర్కొన్నారు. ఆ కొద్ది సేపటికే 20 మంది అభ్యర్థులతో తొలి జాబితాను ఆప్ విడుదల చేసింది. మరికొన్ని గంటల్లో మిగిలిన అభ్యర్థుల జాబితాను సైతం ప్రకటిస్తామని పార్టీ స్పష్టం చేసింది.


ఈ ఎన్నికల్లో బీజేపీని గద్దె దించేందుకు కాంగ్రెస్, ఆప్ పొత్తు పెట్టుకోంటాయని ఓ ప్రచారం అయితే బలంగానే సాగింది. ఆ క్రమంలో ఇరు పార్టీలు పలు దఫాలుగా చర్చలు సైతం జరిపాయి. కానీ సీట్ల సర్దుబాటులో ఈ రెండు పార్టీలు ఏకాభిప్రాయానికి రాలేకపోయాయనే ఓ చర్చ సైతం సాగుతుంది. మొత్తం 90 అసెంబ్లీ స్థానాల్లో పలు సీట్ల కోసం ఆప్ పట్టు పట్టగా.. అందుకు కాంగ్రెస్ పార్టీ ససేమీరా అందని సమాచారం. దీంతో మీకు మీరే.. మాకు మేమే అన్నట్లుగా ఈ రెండు పార్టీల వైఖరి స్పష్టమైంది. ఇక హరియాణా అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థుల నామినేషన్ వేసేందుకు తుది గడువు సెప్టెంబర్ 12వ తేదీ సాయంత్రంతో ముగియనుంది. అలాగే ఇటీవల సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో హరియాణాలో కాంగ్రెస్, ఆప్ పార్టీలు కలిసి మొత్తం 10 స్థానాల్లో పోటీ చేశాయి. 9 స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను నిలపగా.. ఆప్ పార్టీ ఒక్క స్థానంలో అభ్యర్థిని బరిలో దింపింది. కాంగ్రెస్ పార్టీ 5 ఎంపీ స్థానాలను గెలుచుకోగా.. ఆప్ పార్టీ మాత్రం ఒక్క స్థానంలో పోటీ చేసి.. ఆ స్థానంలో సైతం ఓటమి పాలైంది. దీంతో హరియాణాలో ఆప్ పార్టీ ప్రభావం చాలా బలహీనంగా ఉందని కాంగ్రెస్ పార్టీ భావిస్తుంది. అందులోభాగంగానే ఆప్‌తో పొత్తుపై కాంగ్రెస్ వెనకడుగు వేసిందనే ఓ ప్రచారం సైతం సాగుతుంది.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 సెప్టెంబర్ 2024
తెలంగాణ

# హైడ్రా పేరుతో 'హైడ్రా'మా..

## హామీలు అమలు చేయలేక నాటకాలు ఆడుతున్న కాంగ్రెస్

- పేదల జోలికొస్తే ఊరుకునే ప్రసక్తే లేదు..
- సభ్యత్వ నమోదులో కరీంనగర్ టాప్ ఉండాలి..
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్..
- కరీంనగర్ క్లాక్ టవర్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం లో సంజయ్ హాట్ కామెంట్స్..



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడంపట్ల ప్రజల్లో వస్తున్న వ్యతిరేకతను దారి మళ్లించేందుకు 'హైడ్రా' పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రామాలాడుతోందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మండి పడ్డారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...గత కొద్దిరోజులుగా హైడ్రా వ్యవహరిస్తున్న తీరును చూస్తుంటే విశ్వాసం పోతోందన్నారు. సామాన్యులను ఇబ్బంది పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మొదట హైడ్రాకు సపోర్ట్ చేసిన, పెద్దలు అక్రమంగా కట్టుకున్న భవనాలను, విల్లాలను, ఫాంహౌజ్ లను కూలిస్తే సమర్ధించిన, కానీ పొట్టకూటి కోసం వ్యాపారం చేసుకునే షాపులను, పేదల ఇండ్లను కూలుస్తున్నారని ఇకపై ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. హైడ్రా వ్యవహరిస్తున్న తీరు సరికాదని ఎందుకీ హైడ్రామాలు? అక్రమ భవనాలకు, ఎఫ్ టీఎల్, బఫర్ జోన్లలో కడుతున్న ఇండ్లకు పర్మిషన్ ఎందుకు ఇచ్చారు? ఇప్పుడెందుకు కూలుస్తున్నారో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు.

బీజేపీ కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బండి సంజయ్ తోపాటు ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్, జిల్లా అధ్యక్షులు గంగడి క్రిష్ణారెడ్డి, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, బీజేపీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు ఆంటోనీ రెడ్డి దేశం, సమాజం కోసం పనిచేసే ఏకైక పార్టీ బీజేపీ మాత్రమే అని 18 కోట్ల సభ్యత్వ నమోదు చేసి ప్రపంచ రికార్డు సృష్టించిన పార్టీ బీజేపీ అని ఈసారి మరో 10 కోట్ల మందిని సభ్యులుగా చేర్చాలని హైకమాండ్ నిర్ణయించిందన్నారు. తెలంగాణలో 77 లక్షల మంది పార్లమెంట్ ఎన్నికల్లో ఓటేశారు. వాళ్లందరినీ బీజేపీ సభ్యులుగా చేర్చాలిన అవసరం ఉందని అదే విధంగా సభ్యత్వ నమోదులో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గం అగ్రభాగాన ఉండాలని అది జరగాలంటే ప్రతి పోలింగ్ బూత్ లోనూ అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేయాలి. అత్యధిక సభ్యత్వాన్ని నమోదు చేసిన పోలింగ్ బూత్ కమిటీలను సన్మానిస్తానని తెలిపారు.

బిఆరెస్ అవుట్ డేటెడ్ పార్టీ రాష్ట్ర ప్రజలంతా బీఆర్ఎస్ కు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు. కేసీఆర్ ఎన్ని యాగాలు చేసినా ఉపయోగం లేదని బిడ్డ జైలు నుంచి బయటకు రాగానే యాగం చేస్తున్నాడని చేతనైతే వరదలవల్ల నష్టపోయిన వారి కోసం కేసీఆర్ యాగాలు చేయాలని రాష్ట్రమంతా భారీ వర్షాలు, వరదలతో అతలాకుతలమవుతుంటే కేసీఆర్ కనీసం ఎందుకు స్పందించడం లేదు? ప్రధాన మంత్రి మోదీ, హెూంమంత్రి అమిత్ షా సీఎంతో మాట్లాడారు. కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి రాష్ట్రంలో ఏరియల్ సర్వే చేశారు. కానీ ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ వరద బాధితులను పరామర్శించలేదు? కనీసం ఎందుకు స్పందించడం లేదు? అందుకే ప్రజలంతా ఆయనకు నో ఎంట్రీ బోర్డు పెట్టేశారు.

పాయల శంకర్ ఆదిలాబాద్ ఎమ్మెల్యే మాట్లాడుతూ...దేశం ఫస్ట్...పార్టీ నెక్స్ట్... వ్యక్తి లాస్ట్ అనే నినాదంతో పనిచేస్తున్న బీజేపీలో ప్రతి ఒక్కరూ చేరాల్సిన అవసరముందని సభ్యత్వ నమోదులో కార్యకర్తలు ముందుండాలని ప్రజా సమస్యలపై పోరాడుతున్న ఏకైక పార్టీ బీజేపీ పార్టీ మాత్రమే అని జైనూర్ లో ఆదివాసీ మహిళపై లైంగికదాడి చేసి హత్యాయత్నం చేసిన గూండాలను ఎంఐఎం సమర్ధిస్తుండటం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా సంఘం డైరీ విస్తరణ పనులు

**ఆందోళన చెందుతున్న పరిసర గ్రామాల ప్రజలు**

**ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు**

**మిర్యాలగూడ,సెప్టెంబర్ 9 ( జనంసాక్షి)** మిర్యాలగూడ మండల పరిధిలోని తుంగపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన సంఘం డైరీ నిబంధనలకు విరుద్ధంగా తమ తయారి సామర్థ్యాన్ని నాలుగు రెట్లు పెంచుకునే విధంగా ప్రణాళికలు సిద్ధం చేస్తుందని దీనితో పర్యావరణ కాలుష్యం పెరిగే ప్రమాదం ఉందని ప్లాంట్ పరిసర ప్రాంతాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు శ్రీనివాస్ నగర్ గ్రామ ప్రజలు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేశామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామ ప్రజలు మాట్లాడుతూ శ్రీనివాస్ నగర్ పరిసర ప్రాంతంలో వీటి డైరీ సంస్థ గతంలో 50 వేల లీటర్ల సమర్థ్యంతో పాల ఉత్పత్తికి సంబంధించి అనుమతులు పొంది వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిందని, సంస్థలో లోపాలు, నిర్వహణ సమస్యల వల్ల ఏర్పడ్డ ఆర్థిక ఇబ్బందులను అధిగమించలేని పరిస్థితిలో రుణాలు అందించిన బ్యాంకు అధికారులు చేసిన మోసం కారణంగా వీటి డైరీ ఫ్యాక్టరీని సంగం డైరీ సంస్థ బ్యాంకు వేసిన వేలంపాటలో అతి తక్కువ ధరకు వీటి డైరీ ని అక్రమ మార్గంలో స్వాధీనం చేసుకున్నారని గ్రామస్తులు ఆరోపించారు. ఇటీవల ప్రారంభించిన నూతన యజమాన్యం ఇప్పటికే రెడ్ జోన్ లో ఉన్నప్పటికీ సంఘం డైరీ కాలుష్య నివారణ బోర్డు నుండి ఎలాంటి అనుమతులు పొందకుండా ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 50 వేల లీటర్ల నుండి 2. 5 లక్షల లీటర్ల వరకు పెంచే విధంగా విస్తరణ కార్యక్రమాలను చేపడుతున్నారని, దింతో కాలుష్యం మరింత పెరిగే అవకాశం ఉందని గ్రామ ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ డైరీ కి సమీపంలోనే తుంగపాడు బంధం ఉందని, డైరీ నుండి విడుదలయ్యే వ్యర్థ వృధా నీరు తుంగపాడు బంధంలో కలుపుతున్నారని, అంతే కాకుండా పాలశీతలీకరణ సమయంలో ఉపయోగించే రసాయనాలు భూమిలో ఇంకి పరిసర ప్రాంతాలగ్రామాల భూగర్భ జలాలు విషపూరితమయ్య ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఈ ఫ్యాక్టరీ పరిసరాల్లోనే 800 విద్యార్థులు విద్యాభ్యాసం చేసే గురుకుల పాఠశాల, ఢిల్లీ పబ్లిక్ స్కూల్, ఒక నూతన రెసిడెన్షియల్ వెంచర్ లు ఉన్నాయని వీటితోపాటు సుమారు ఐదు గ్రామాలు ఈ డైరీ వెదజల్లే పొల్యూషన్ వలన ఇబ్బంది పడే ప్రమాదం ఉందని వెంటనే సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసుకోని, విస్తరణ నిర్మాణ పనులు నిలిపివేయాలని కలెక్టర్ కు సమర్పించిన వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిధంగా కాలుష్య నివారణ అధికారి కి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెం పాటి కి ఈ విషయంపై ఫిర్యాదు చేసినట్టు గ్రామస్తులు పేర్కొన్నారు.

# గుర్తింపు పత్రం అందుకున్న ఏఐటీయూసీ..

**• ఎమ్మెల్యే, ఏఐటీయూసీ గౌరవ అధ్యక్షులు సాంబశివరావు..**



**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి ఎనిమిది నెలల తర్వాత యాజమాన్యం సోమవారం హైదరాబాద్ సింగరేణి భవన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గుర్తింపు పత్రాన్ని సింగరేణి కాలరీస్ వర్కర్స్యూనియన్ (ఏఐటియుసి) గౌరవ అధ్యక్షులు, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో పాటు యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతా రామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ కు సింగరేణి సి అండ్ ఎండి బలరాం అందించారు. ఈ సందర్భంగా యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం ఏఐటియుసికి గుర్తింపు పత్రం ఇవ్వడంతో భాధ్యత తీరినట్లు కాకుండా కార్మికుల పెండింగ్ సమస్యలను పరిష్కరించేందుకు యాజమాన్యం గుర్తింపు సంఘంతో సమావేశాలు ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వై.వి. రావు, ఎల్ ప్రకాశ్, కే.స్వామి, కందుకూరి రాజారత్నం, ఆరెల్లి పోషం, పదకొండు ఏరియాల సెంట్రల్ ఆఫీస్‌బేరర్సు,బ్రాంచికార్యదర్శులు పాల్గొన్నారు.

# జనగామను సందర్శించిన ఎమ్మెల్యే మక్కాన్..



**గోదావరిఖని, జనంసాక్షి :** జనగామ గ్రామంలో ఉన్న సమస్యలు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ రోడ్డు, స్ట్రీట్ లైట్స్, మంచి నీటి సదుపాయం,కనీస సదుపాయాల గురించి ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు.వర్షాకాలం కావడంతో గ్రామంలో ఉన్న సమస్యల గురించి గ్రామ ప్రజలను అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు, స్ట్రీట్‌లైట్స్, మంచినీటి సదుపాయం తదితర కనీస సదుపాయాల గురించి ఇంటింటికి వెళ్లి తెలుసుకున్నారు. ప్రధానంగా సీజనల్ వ్యాధులు రాకుండా జాగ్రత్తగా ఉండాలన్నారు.కార్పొరేషన్ తరఫున శానిటేషన్ విధులను ఎప్పటికప్పుడు జరిగే విధంగా చూసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజలకు ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే స్థానిక ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో సంప్రదించి, తగిన చికిత్స తీసుకోవాలన్నారు.ఎవరికి ఎలాంటి ఇబ్బందులున్నా నేరుగా తనను సంప్రదించాలన్నారు.గ్రామంలో పెండింగ్ పనులు ఉంటే వెంటనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.కాంగ్రెస్ పార్టీ హయాంలో ప్రజాపాలన కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలకు సమస్యలు ఉంటే ఎలాంటి సంకోచం లేకుండా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తామని అన్నారు.అంతేకాకుండా జనగామ గ్రామాన్ని ఆధ్యాత్మికంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ కార్పోరేటర్లు, నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

# నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు..



**రామగుండం, జనంసాక్షి :** తెలంగాణ రాష్ట్ర టీపీసీసీ నూతన అధ్యక్షులుగా ఎన్నికైన బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను రామ గుండం సీనియర్ కాంగ్రెస్ నాయకులు బంధారపు మల్లికార్జున్‌గౌడ్, చిన్నబుగ్గ రాములుగౌడ్ హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని ఆకాంక్షించారు.

# నవాబ్‌పేట గ్రామ సమస్యలు పరిష్కరించండి..



**రామగిరి, జనంసాక్షి :** మండలంలోని నవాబుపేట గ్రామంలో గల వివిధ సమస్యలను పరిష్కరించాలని కాంగ్రెస్ నాయకులు రొడ్డ కుమార్ సోమవారం రాష్ట్ర ఐటీ పారిశ్రామిక శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకు వెళ్లారు. సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు మంథనికి వచ్చిన సందర్భం గా మర్యాద పూర్వకంగా కలిసి సమస్యలను విన్నవించారు. గ్రామ సమస్యలను తెలిపిన వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి అన్ని సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు గ్రామస్తుల తరఫున కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

# వరద ముప్పు ప్రభావిత ప్రాంతాల్లో పునరుద్ధరణ పనులు చేపట్టాలి

- హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలను ప్రత్యేక అధికారులు సందర్శించాలి
- ప్రజావాణి దరఖాస్తులు త్వరగతిన పరిష్కరించాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
- కలెక్టరేట్ సిబ్బంది అందరూ బయోమెట్రిక్ హాజరు విధానాన్ని పాటించాలి





**సూర్యాపేట ప్రతినిధి (జనంసాక్షి):** వరద ముప్పు ప్రభావిత ప్రాంతాలలో జిల్లా అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి యుద్ధప్రాతిపదికన పునరుద్దరణ పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సోమవారం కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి ప్రజవాణిలో పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.జిల్లాలో అతి భారీ వర్షం నమోదు కావటంతో అధికారులు అందరు అప్రమత్తత అవ్వటంతో పెద్ద ప్రమాదం నుండి బయట పడ్డామని అన్నారు.వరదతో తెగిపోయిన కాలువ కట్టలు, చెరువులు, దెబ్బ తిన్న రోడ్లు, కరెంట్ స్తంబాలు, ట్రాన్సపార్మర్లకు మర మ్మతులు చేపట్టాలన్నారు. అధికారులు వరదతో మునిగిన పంట పొలాలు,మరణించిన పశువులపై, కూలిన ఇండ్లపై నివేదికలు అందించా లని, తదుపరి ప్రభుత్వం ప్రజలకు నష్ట పరిహారం అందిస్తుందని అన్నారు. సంక్షేమ హాస్టల్స్, రెసిడెన్సియల్ పాఠశాలలకు కేటాయించిన ప్రత్యేక అధికారులు సందర్శించి సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా శానిటేషన్ చేపించాలని అన్నారు. హాస్టల్స్ కి, పాఠశాలలకి సంబంధించి నివేదికలు అందజేయాలని ఆదేశించారు.మహాత్మా జ్యోతి బాపూలే ప్రజా భవన్ నుండి వచ్చే రాష్ట్ర స్థాయి ప్రజావాణి దరఖాస్తులు, జిల్లా ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు.హైదరాబాద్ లోని మహాత్మా జ్యోతి బాపూలే ప్రజాభవన్ లో జరిగే ప్రజావాణి కార్యక్రమం రేపటికి వాయిదా వేయటం జరిగిందని, ప్రజలు ఈ విషయాన్ని గమనించి బుధవారం ప్రజావాణికి వెళ్లాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్ సిబ్బంది అందరు తప్పకుండా బయోమెట్రిక్ ద్వారానే హాజరు నమోదు చేసుకోవాలని, లేనిచో చర్యలు తీసుకోవటం జరుగుతుంద న్నారు. ప్రతి నెల పూర్తవ్వగానే సంబంధిత జిల్లా అధికారులకు కార్యాలయ సిబ్బంది హాజరు వివరాలు అందజేయాలనీ అన్నారు.జాతీయ స్థాయిలో అందించే 9 రకాల పంచాయతీ రాజ్ అవార్డులకు గ్రామ పంచాయతీ లు దరఖాస్తు చేయాలని పంచాయతీ అధికారులకు సూచించారు.ప్రజావాణిలో భూ సమస్యలకి సంబంధించి 43 దరఖాస్తులు,జిల్లా సంక్షేమ అధికారికి 7 దరఖాస్తులు,జిల్లా పంచాయతీ అధికారికి సంబంధించి 6 దరఖాస్తులు, డిఆర్డిఓకి సంబంధించి 5 దరఖాస్తులు, మొత్తం 84 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డిఎఫ్ఓ సతీష్ కుమార్, డిఈఓ అశోక్, డిఎంహెచ్ఓ డాక్టర్ కోట చలం,సంక్షేమ అధికారులు శంకర్, లత, అనసూర్య, జగదీశ్వర్ రెడ్డి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు శోభన్‌రావు..



**రామగిరి, జనంసాక్షి :** రామగిరి మండలం కల్వచర్ల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్ మాస్టర్‌గా పనిచేస్తున్న తూం శోభన్‌రావు జాతీయస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులు గురుబ్రహ్మ అవార్డు–2024 అందుకున్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 136వ జయంతి, టీచర్స్ డే పురస్కరించుకుని జిసియస్ వల్లూరి ఫౌండేషన్ వారు పలురంగాలలో సేవలందించిన పలువురిని ఎంపిక చేసి ఈ అవార్డును అందజేశారు. ఆదివారం హైద్రాబాద్ లోని రవీంద్రభారతిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సంఖ్యాశాస్త్ర నిపుణులు శ్రీదైవజ్ఞశర్మ చేతుల మీదుగా అవార్డు జ్ఞాపిక, ప్రశంసపత్రము అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి, శోభన్ రావు సభ్యసమాజంలో చాలామంది చిరంజీవులకు సంస్కారాన్ని, యోగ్యత నేర్పినటువంటి గౌరవనీయులని, వారి సేవలను కొనియాడారు. సీనియర్ నటులు సుమన్, తిరుపతి దొరైస్వామి, మల్లికార్జున్ గౌడ్, ఆర్.వి.జోగమణి అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు జేయస్ మూర్తి, చంద్రశేఖర్ రెడ్డి, డి.వనజ, జి.సత్యనారాయణ, కె.వెంకటేశం, కే.సత్యవతి, రమాదేవి, ఆండాలు, సతీష్, రవి, జి.దేవేందర్, యం.శంకర్, వేణుగోపాల్, ఆకుల శ్రీనివాస్ లతోపాటు పురప్రముఖులు గంట వెంకటరమణరెడ్డి, కొలిపాక సారయ్య, కొట్టె సందీప్, వేము కనకయ్య, మేకల మారుతి, సౌమిత్రి తిరుమలాచారి, గ్రామస్తులు అభినందనలు తెలిపారు.



# ఓసీపీ-5 సందర్శించిన జీఎం (సీపీపీ) రమేష్..

**గోదావరిఖని, జనంసాక్షి :** సింగరేణి ఆర్జీ-1 పరిధి జీడీకే.ఓసీపీ-5ను జీఎం సీపీపీ జక్కం రమేష్ సోమవారం సందర్శించారు.వ్యూ-పాయింట్ నుంచి ఓసీపీ-5 స్థితిగతులు తెలుసుకున్నారు.వార్షిక ప్రొడక్షన్ టార్గెట్ చేధించడానికి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్, ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్రశేఖర్, స్టాట్యూటరీ మేనేజర్ రమేష్‌బాబు, యాక్టింగ్ మేనేజర్ పి.శ్రీనివాస్, సర్వే ఆఫీసర్ చంద్రమౌళి, గంధం రాములు, రవికుమార్, శైలేందర్, అధికారులు పాల్గొన్నారు.

# వరద బాధిత విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, బ్యాగులు ప్రభుత్వం ఇవ్వాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**ఖమ్మం, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)** వరద బాధిత విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌తో పాటు బ్యాగులు ప్రభుత్వమే విద్యాశాఖ ద్వారా అందించాలని సిపిఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆగస్టు 31, సెప్టెంబర్ 1న వచ్చిన భారీ వర్షాలు, వరదలకు ఖమ్మం నగరంతోపాటు అనేక గ్రామాలు ముంపుకు గురైనాయి. 22 వేల కుటుంబాలకు పైగా వరద బారిన పడినాయి. ప్రాథమిక తరగతుల నుండి ఉన్నత విద్య వరకు చదువుతున్న విద్యార్థుల పాఠ్య పుస్తకాలు, నోట్‌బుక్స్, బ్యాగులు అన్నీ పూర్తిగా తడిసి బురదలో కలిసిపోయినాయి. ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికపై విద్యార్థులకు వారు కోల్పోయిన వాటిని అందించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామన్నారు. ఇప్పటికే ఈ విషయమై జిల్లా అధికారుల దృష్టికి తెచ్చామని నున్నా తెలియజేశారు.

**ఆర్టీసి కార్మికులకు సహాయం:**
ఖమ్మం నగరంలోని అకాల వర్షాల వలన ముంపుకు గురైన ఆర్టీసి కార్మికులకు సిపిఎం జిల్లా కమిటి నుండి 100 మందికి కిట్లు అందించడం జరిగింది. సోమవారం ఖమ్మం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నందు సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు కార్మికులకు వరద సహాయక కిట్లు అందజేశారు. ఖమ్మం నగరంలో భారీ వర్షాలు వచ్చి వారం రోజులు దాటిపోతున్నా ఇంకా కాలనీలలో వరదమయంలో వున్నాయని, ఇళ్ళలో బురద, నీళ్ళతో వస్తువులు వున్నాయని, ప్రజలు అనేక అవస్థలు పడుతూ జీవనం సాగిస్తున్నారని, వారిని ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన సహాయం అందించి ఆదుకోవాలని నున్నా కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు తుమ్మ విష్ణు, ఎస్.కె.బషీరుద్దీన్, నాయకులు వై.శ్రీనివాసరావు, నెల్లూరి వీరబాబు, ఎస్.కె.అఫ్జల్, జె.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి



**కొండమల్లేపల్లి, సెప్టెంబర్ 9 ( జనంసాక్షి ) :** హైదరాబాద్ రవీంద్రభారతిలో ఆదివారం ఏర్పాటు చేసిన జవహర్ లాల్ నెహ్రూ సొసైటీకి సంబంధించిన జర్నలిస్టులకు సంబంధించిన ఇళ్ల పట్టాలను సీఎం రేవంత్ రెడ్డి అందజేశారు. అనంతరం ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలిపిన మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి కుటుంబ సభ్యులు.

# చంద్రుడిపై భారత్, పాకిస్థాన్ మ్యాచ్..!




ప్రపంచ క్రికెట్‌లో కొన్ని మ్యాచ్‌లు గొప్ప సమరంగా చరిత్రలో నిలిచిపోతాయి. వాటిలో భారత్, పాకిస్థాన్ మ్యాచ్ ఒకటి. అందుకనే చిరకాల ప్రత్యర్థులు మైదానంలో దిగితే చూడాలని అభిమానులు ఆశగా ఎదురుచూస్తారు. చిరకాల ప్రత్యర్థులు 'నువ్వానేనా' అన్నట్టు తలపడుతుంటే అభిమానులు కంటి రెప్ప కూడా వాల్చరు. అయితే.. గత కొంత కాలంగా భారత్, పాక్ జట్ల మధ్య మ్యాచ్‌లు బొత్తిగా తగ్గిపోయాయి. ఈ నేపథ్యంలో పాక్ మాజీ స్పిన్నర్ సయీద్ అజ్మల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. చంద్రుడిపై ఆడినా సరే.. ఇండో -పాక్ మ్యాచ్‌పై ఉండే క్రేజ్ మాత్రం తగ్గదని అజ్మల్ అన్నాడు. వచ్చే ఏడాది పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనున్న చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఆడుతుందా? లేదా? అనేది ఇంకా స్పష్టం కాలేదు. ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకున్న అజ్మల్.. 'భారత్, పాకిస్థాన్‌ల మధ్య క్రికెట్ సంబంధాలు మెరుగుపడాలని ఆకాంక్షించాడు. భారత్, పాక్ జట్ల మధ్య ఎక్కువ మ్యాచ్‌లు జరగాలి. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు నిర్వహించాలి. ఎందుకంటే.. రెండు దేశాల మధ్య ఎంతో ప్రేమ ఉంది. ఒకవేళ భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లను చంద్రుడిపై పెట్టినా సరే.. ఇసుమంత కూడా ఆదరణ తగ్గదు' అని తెలిపాడు.

### 2012-13లో చివరి సిరీస్

సరిహద్దు వివాదాల కారణంగా భారత్, పాకిస్థాన్‌ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు రద్దయ్యాయి. దాంతో, ప్రస్తుతానికి ఐసీసీ టోర్నీల్లోనే దాయాది జట్లు తలపడుతున్నాయి. ఇరుజట్ల మధ్య 2012-13లో చివరి ద్వైపాక్షిక సిరీస్ జరిగింది. ఇక.. భారత జట్టు చివరిసారిగా 2008లో పాకిస్థాన్ గడ్డపై కాలు మోపింది. అప్పటినుంచి భద్రతా కారణాల వల్ల టీమిండియాను పంపేందుకు బీసీసీఐ ఇష్టపడడం లేదు. నిరుడు ఆసియా కప్ కోసం పాకిస్థాన్‌కు వెళ్లేది లేదని బీసీసీఐ సెక్రటరీ జై షా తేల్చిచెప్పాడు. దాంతో, దిగొచ్చిన ఐసీసీ.. ఆసియా కప్‌ను హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించింది. ఇప్పుడు పాక్ గడ్డపై జరుగబోయే చాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టు ఆడడంపై సందేహాలు నెలకొన్నాయి. ఒకవేళ టీమిండియా వెళ్లకుంటే టోర్నీని యూఏఈకి తరలిస్తారనే వార్తలు ప్రచారమవుతున్నాయి.

# అటాకింగ్ గేమ్ అదుర్స్..!

## భారత్‌కు రెండో విజయం



ఒలింపిక్స్‌లో వరుసగా రెండో కాంస్యంతో చరిత్ర సృష్టించిన భారత పురుషుల హాకీ జట్టు జైత్రయాత్ర కొనసాగిస్తోంది. ఆసియా చాంపియన్స్ ట్రోఫీ తొలి మ్యాచ్‌లో చైనాను మట్టికరిపించిన బోణీ కొట్టి రోజైనా గడువలేదు.. 'మెన్ ఇన్ బ్లూ' జట్టు మరో విజయాన్ని రుచి చూసింది. సోమవారం జరిగిన మ్యాచ్‌లో జపాన్‌పై టీమిండియా ఘన విజయం సాధించింది. విశ్వ క్రీడల్లో పతక విజేతగా ఆడుతున్న తొలి టోర్నీలో టీమిండియా పంజా విసురుతోంది. వరుస పెట్టి ప్రత్యర్థులను ఓడిస్తూ వస్తోంది. డిఫెండింగ్ చాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ ఆరంభ పోరులో 3-0తో చైనాకు చెక్ పెట్టింది. ఇక జపాన్‌పై కూడా హర్మన్‌ప్రీత్ సింగ్ బృందం అదే జోరు కనబరిచింది. అటాకింగ్ గేమ్‌తో ప్రత్యర్థి ఆటగాళ్ల ఎత్తులను చిత్తు చేసి.. 5-1తో జయభేరి మోగించింది. తొలి అర్థ భాగంలోనే జపాన్ గోల్‌పోస్ట్‌పై భారత ఆటగాళ్లు దాడిచేసి సఫలం అయ్యారు. ఆఖరి అర్ధ భాగంలో జపాన్ ఎట్టకేలకు ఒక్క గోల్ చేయగలిగింది. అప్పటికే సంపూర్ణ అధిపత్యం కలిగిన భారత్ వరసగా రెండో విజయం నమోదు చేసింది. భారత్ తరఫున సుఖ్‌జీత్ రెండు, అభిషేక్(మూడో గోల్), సంజయ్(17వ నిమిషం), ఉత్తమ్ సింగ్(54వ నిమిషం)లు తలా ఒక గోల్ సాధించారు. సెప్టెంబర్ 11న జరిగే తదుపరి మ్యాచ్‌లో మలేషియాతో భారత జట్టు తలపడనుంది.

# తడిసిముద్దైన స్టేడియం..!

### ఒక్క బంతి పడకుండానే మ్యాచ్ రద్దు

ఏకైక టెస్టుకోసం భారత్‌లో అడుగుపెట్టిన న్యూజిలాండ్, అఫ్గనిస్థాన్ జట్లకు పెద్ద షాక్. ఒక్క బంతి కూడా పడకుండానే తొలి రోజు ఆట రద్దయ్యింది. భారీ వర్షాల కారణంగా గ్రేటర్ నోయిడాలోని స్టేడియం తడిసిముద్దైంది. ఔట్ ఫీల్డ్ పూర్తిగా తడిగా ఉండడంతో అంపైర్లు టాస్ వేయకుండానే తొఒలి రోజు ఆటను రద్దు చేశారు. దాంతో, రెండో రోజు ఔట్ ఫీల్డ్ పొడిగా మారితే షెడ్యూల్ ప్రకారం ఉదయం 10 గంటలకు మ్యాచ్ మొదలవ్వనుంది. తాలిబాన్ల రాజ్యం ఏర్పడ్డాక అఫ్గనిస్థాన్‌లో క్రికెట్‌కు ప్రోత్సాహం కరువైంది. అంతర్జాతీయ మ్యాచ్‌ల నిర్వహిణకు అనువైన స్టేడియాలు అఫ్గన్‌లో లేవు. అందుకనే న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరగాల్సిన ఏకైక టెస్టు కోసం అఫ్గనిస్థాన్ క్రికెట్ బోర్డు.. బీసీసీఐని ఆశ్రయించింది. అందుకు బీసీసీఐ పచ్చజెండా ఊపింది. దాంతో, కివీస్, అఫ్గన్ జట్లు గ్రేటర్ నోయిడా చేరుకున్నాయి. కానీ, గత వారం



రోజులగా కురుస్తున్న వర్షాల కారణంగా స్టేడియమంతా నీళ్లతో నిండింది. సోమవారం వాన లేకున్నా సరే ఔట్‌ఫీల్డ్ తడిగానే ఉండడంతో సిబ్బంది సూపర్ సాపర్స్ ద్వారా నీటిని తోడేశారు. అయినా సరే ఔట్ ఫీల్డ్ పూర్తిగా సిద్ధమవ్వలేదు. దాంతో, అంపైర్లు మ్యాచ్ నిర్వహించేందుకు ఆసక్తి చూపలేదు

# పంత్ అత్యుత్తమ టెస్టు ఆటగాడు

భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ మళ్లీ టెస్టు జెర్సీ వేసుకోబోతున్నాడు. కారు యాక్సిడెంట్ కారణంగా ఏడాదిన్నర తర్వాత టెస్టు జట్టుకి ఎంపికైన అతడు బంగ్లాదేశ్‌పై సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతున్నాడు. ఇక సుదీర్ఘ ఫార్మాట్‌లో ఒంటిచేత్తో మ్యాచ్ స్వరూపాన్ని మార్చేయగల పంత్‌పై మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'నా దృష్టిలో పంత్ టెస్టుల్లో అత్యత్తమ ఆటగాడు' అని దాదా అన్నాడు. 'నా దృష్టిలో భారత అత్యుత్తమ టెస్టు ఆటగాడు పంత్. సుదీర్ఘ ఫార్మాట్‌లో అతడు నిజంగా ఆల్‌టైమ్ గ్రేట్. అయితే.. అతడు గతంలో మాదిరిగా తన దూకుడును కొనసాగిస్తేనే బెస్ట్ బ్యాటర్ అవుతాడు. ఇక.. పంత్ వన్డేల్లో, టీ20ల్లో మరింత మెరుగవ్వాల్సి ఉంది. అతడిలో చాలా ప్రతిభ ఉంద. రాబోయే రోజుల్లో పంత్ భారత దేశపు అత్యుత్తమ ఆటగాడు అవుతాడని నా ప్రగాఢ నమ్మకం' అని గంగూలీ తెలిపాడు. అంతేకాదు బంగ్లాదేశ్‌తో తొలి టెస్టుకు ఎంపికైన స్క్వాడ్‌లో ప్రధాన పేసర్ షమీ లేకపోవడంపై దాదా స్పందించాడు.



'గాయం నుంచి కోలుకుంటున్న షమీ బంగ్లా సిరీస్‌కు దూరం అయ్యాడనేది నాకు తెలుసు. అయితే.. అతడు త్వరలోనే జట్టులోకి వస్తాడు. ఎలాగూ ఆస్ట్రేలియా పర్యటన ఉందిగా. షమీ జట్టుతో కలిస్తే పేస్ బౌలింగ్ యూనిట్ ప్రమాదకరంగా మారుతుంది. ఇక బెంగాల్ పేసర్ ఆకాశ్ దీప్ విషయానికొస్తే.. అతడొక అద్భుతమైన యువ పేసర్. వేగంగానే కాదు ఎక్కువ స్పెల్స్ బౌలింగ్ చేయగల సత్తా అతడికి ఉంది. అతడు బెంగాల్ తరఫున ఆడడం.. వికెట్లు తీయడం నేను చూశాను. సిరాజ్, షమీల మాదిరగానే ఆకాశ్ కూడా 140 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేయగలడు' అని గంగూలీ వెల్లడించాడు. భారత జట్టు గొప్ప కెప్టెన్లలో ఒకడైన గూంగూలీ వీడ్కోలు అనంతరం బీసీసీఐ అధ్యక్షుడిగా సేవలందించాడు. ప్రస్తుతం దాదా ఐపీఎల్‌లో ఢిల్లీ క్యాపిటల్స్ ఫ్రాంచైజీకి డెరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా కొనసాగుతున్నాడు. ఇదే జట్టుకు రిషభ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తున్న విషయం తెలిసిందే.




# నిశాంక శతకమోత..!

### మూడో టెస్టులో లంక అద్భుత విజయం


మూడో టెస్టులో శ్రీలంక అద్భుత విజయం సాధించింది. వరుసగా రెండు టెస్టుల్లో ఓటమిని దిగమింగి భారీ విజయంతో ఇంగ్లండ్‌కు షాకిచ్చింది. కెన్సింగ్‌టన్ ఓవల్‌లో ఇంగ్లండ్ బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న పథుమ్ నిశాంక (127 నాటౌట్: 124 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు) శతకంతో గర్జించాడు. సీనియర్ ఆల్‌రౌండర్ ఏంజెలో మాథ్యూస్(32 నాటౌట్) పట్టువదలని విక్రమార్కుల్లా పోరాడాడు. దాంతో, తొలి రెండు టెస్టుల్లో ఓటమికి లంక బదులు తీర్చుకుంది. 8 వికెట్ల తేడాతో జయభేరి మోగించి సిరీస్‌లో బోణీ కొట్టింది. ఇంగ్లండ్ పర్యటనలో శ్రీలంక వైట్‌వాష్ తప్పించుకుంది. తొలి రెండు మ్యాచుల్లో కనీస పోటీ ఇవ్వలేకపోయిన లంక మూడో మ్యాచ్‌లో చెలరేగింది. బ్యాటింగ్, బౌలింగ్, ఫీల్డింగ్.. మూడు విభాగాల్లో ఆతిథ్య జట్టును తోసిరాజని సంచలన విజయం నమోదు చేసింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్‌ను 325కే కట్టడి చేసిన లంక.. రెండో ఇన్నింగ్స్‌లో పంజా విసిరింది. ఆతిథ్య జట్టును 156 పరుగులకే ఆలౌట్ చేసింది. లహిరు కుమార(4/21), విశ్వ ఫెర్నాండో(3/40)లు సూపర్ స్పెల్‌తో ఇంగ్లండ్ బ్యాటర్ల ఆట కట్టించారు. దాంతో, లంక మ్యాచ్‌పై పట్టు బిగించింది. స్వల్ప ఛేదనలో లంక ఓపెనర్ పథుమ్ నిశాంక(127 నాటౌట్: 124 బంతుల్లో 13 ఫోర్లు, 2 సిక్సర్లు) సాధికారిక ఇన్నింగ్స్ ఆడాడు. కుశాల్ మెండిస్(39), ఏంజెలో మాథ్యూస్(32 నాటౌట్)తో కలిసి జట్టును విజయ తీరాలకు చేర్చాడు. తొలి రెండు టెస్టుల్లో గెలుపొందిన ఇంగ్లండ్ 2-1తో సిరీస్ కైవసం చేసుకుంది. అద్భుత శతకంతో లంకను గెలిపించిన పథుమ్ నిశాంక 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్'గా ఎంపికయ్యాడు. లార్డ్స్ టెస్టులో రెండు సెంచరీలతో చెలరేగిన జో రూట్, కమిందు మెండిస్‌లు 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు అందుకున్నారు.

# 'ఒలింపిక్స్‌కు అర్హత సాధించాకే మాట్లాడండి'



### విమర్శకులకు సైనా కౌంటర్

ఒలింపిక్ విజేతగా ఓ వెలుగు వెలిగిన భారత బ్యాడ్మింటన్ స్టార్ సైనా నెహ్వాల్ ఈ మధ్య తరచూ వార్తల్లో నిలుస్తోంది. ఆరేండ్లుగా అంతర్జాతీయ పోటీలకు దూరైమైన సైనా తాను ఆర్థరైటిస్ సమస్యతో బాధ పడుతున్నాని ఈమధ్యే చెప్పింది. అంతకంటే ముందు 'భారత్‌లో క్రికెట్‌కు ఉన్న ఆదరణ చూస్తే అసూయ వేస్తోంది' అంటూ ఆమె విమర్శల పాలైంది. అప్పటి నుంచి ఎవరోఒకరు సైనాను సోషల్ మీడియాలో టార్గెట్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆమె విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చింది. ఈమధ్య కొందరు సైనా నెహ్వాల్ ప్రతిభను, కష్టాన్ని తక్కువ చేస్తూ మాట్లాడతున్నారు. పారిస్ ఒలింపిక్స్ సమయంలో కొందరు 2012 ఒలింపిక్స్‌లో కాంస్య పతకం ఆమెకు అదృష్టవశాత్తూ.. బహుమతిగా దొరికిందంటూ సోషల్ మీడియాలో పిచ్చి పిచ్చి కామెంట్లు పెడతున్నారు. దాంతో, చిర్రెత్తుకొచ్చిన సైనా వాళ్లకు గట్టిగా బుద్ధి చెప్పాలనుకుంది. 'ముందుగా ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించండి. ఆ తర్వాత నన్ను విమర్శించండి' అంటూ ఆమె సవాల్ విసిరింది. సైనా నుంచి ఊహించని స్పందన రావడంతో విమర్శకుల నోళ్లకు తాళం పడినట్టు అయింది. దాదాపు ఆరేండ్లుగా ఆటకు దూరమైన సైనా ఈ మధ్య రాష్ట్రపతి భవన్‌లో ప్రెసిడెంట్ ద్రౌపది ముర్ముతో సరదాగా బ్యాడ్మింటన్ ఆడింది. అనంతరం 'మై స్టోరీ-హర్ స్టోరీ' సిరీస్‌లో ఆమె పలు విషయాలు మాట్లాడింది. అయితే.. క్రికెట్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలు ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. బ్యాడ్మింటన్ బదులు టెన్నిస్ ఆడి ఉంటే బాగుండు అని తనకు అప్పుడప్పుడు అనిపించేదని సైనా అంది. అంతేకాదు 'టెన్నిస్, బ్యాడ్మింటన్ కంటే క్రికెట్ ఏమంత కష్టమేమీ కాదు. మనదేశంలో క్రికెట్‌కు ఉన్న ఆదరణ చూస్తే అసూహ వేస్తుంది. ఎందుకంటే.. క్రికెట్‌కు మాత్రమే క్రేజ్ ఉంటే భారత్ క్రీడా దేశం ఎలా అవుతుంది?. ఒలింపిక్స్‌లో చైనాతో పోటీ పడి పతకాలు ఎలా గెలవగలం' అని అంది.



# ఇంట్లోనే గణపయ్య నిమజ్జనం

### సచిన్ భావోద్వేగ పోస్ట్

భారతదేశమంతా వినాయకుడి భజనలతో మార్మోగిపోతోంది. సెలబ్రిటీలు తమ ఇండ్లలో విఘ్నేశ్వరుడికి భక్తి శ్రద్ధలతో పూజలు చేస్తూ మురిసిపోతున్నారు. భారత దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ కూడా వినాయక చతుర్థి వేడుకలను ఘనంగా చేసుకున్నాడు. ముంబైలోని బాంద్రాలో ఉన్న తన ఇంట్లో మూడు రోజుల పాటు మాస్టర్ బ్లాస్టర్ గణపయ్యను పూజించాడు. కుటుంబంతో కలిసి లంబోదరుడి ఆశీర్వాదాలు తీసుకున్న సచిన్ సోమవారం నిమజ్జనం చేశాడు. ఒక పెద్ద బకెట్లో నీళ్లు పోసి.. అందులో వినాకుడి ప్రతిమను వేశాడు. తమ ఇంటి విఘ్నేషుడి విగ్రహాన్ని నిమజ్జనం చేస్తున్న ఫొటోను సచిన్ అభిమానులతో పంచుకున్నాడు.

# సాహితీ రంగానికి కాళోజజీ సేవలు మరువలేనివి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ బ్యూరో, సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**

తెలుగు సాహితీ రంగానికి ప్రజాకవి కాళోజీ చేసిన సేవలు మరువలేనివని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. కాళోజి110 వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లుతో కలిసి ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కాళోజి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి జయంతిని ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించినట్లు తెలిపారు. తెలంగాణ ప్రాంతంలోని ఎంతో మంది కవులకు స్ఫూర్తినిచ్చిన దార్శనీకుడు కాళోజీ నారాయణ రావు అని, తెలంగాణ భాషా పరిరక్షణకు కృషి చేయడంతో పాటు తన



కవితల ప్రజల్లో ఉద్యమ చైతన్యం నింపిన మహనీయుడుగా అభివర్ణించారు. భారత దేశ అత్యున్నత పురస్కారం పద్మవిభూషణ్ తో సన్మానింప బడిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. కాళోజి నారాయణరావు స్ఫూర్తిని ప్రజలు కొనసాగించాలని కోరారు. తెలంగాణ భాష, యాస వేళాకోళానికి గురైతే బాధపడి, ప్రత్యేక తెలంగాణను సమర్థించి పోరాటం చేశారన్నారు. కాళోజి గొప్ప మానవతావాది, వైతాళికుడని, స్వచ్ఛమైన మనిషి అని కొనియాడారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి నాగరాజుగౌడ్ ముఖ్య ప్రణాళిక అధికారి మాన్య, తెలంగాణ రచయితల సంఘం మెదక్ జిల్లా అధ్యక్షురాలు కవిత, సెక్రెటరీ సంతోష్ అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# దివ్యాంగులకు వెంటనే పత్రాలు ఇవ్వాలి

### జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):**

అర్హులైన దివ్యాంగులకు పరీక్షలు నిర్వహించి వెంటనే సర్టిఫికెట్లు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ ఛాంబర్ హాల్లో సదరన్ క్యాంప్ నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటివరకు 2128 దరఖాస్తులు రాగా వాటిలో లోకమోటార్ 1067 ఉన్నాయని డిఆర్డిఏ అధికారిని ప్రశ్నించారు. ఈ నెల10 నుండి క్యాంపులు నిర్వహిస్తున్నట్లు ప్రతి బుధ, శుక్రవారాలలో తప్పనిసరిగా సదరన్ క్యాంపులు నిర్వహించాలన్నారు. సదరం సర్టిఫికెట్లను మున్సిపల్ కమిషనర్లు అందజేయాలన్నారు. మెడికల్ కళాశాల చెందిన ఇద్దరు డాక్టర్లు సదరన్ సర్టిఫికెట్లు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలన్న కళాశాల ప్రిన్సిపాల్ రామ్ కిషన్‌ను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ రామ్ కిషన్ డిఎంహెచ్వో సౌభాగ్య లక్ష్మి, డిఆర్‌డిఏ. మొఘలాప్ప, డాక్టర్ మల్లికార్జున, ఈడిఎస్‌సి కార్పొరేషన్ ఖలీల్, కమిషనర్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం



### డిఆర్‌డిఓ జ్యోతి

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (జనం సాక్షి)**

మహిళల ఆర్థిక అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని సంగారెడ్డి డిఆర్‌డిఓ జ్యోతి పేర్కొన్నారు. సోమవారం పటాన్చెరు మండలంలోని ఇస్నాపూర్ చౌరస్తాలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ద్వారా మహిళా సంఘాలు ఆర్థికంగా బలపడతారని ఆమె అన్నారు. ఇస్నాపూర్ చౌరస్తాలో ప్రారంభించిన ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ రూ. 7లక్షలతో ఏర్పాటు చేయడం జరిగిందని, రూ. నాలుగు లక్షలు బ్యాంకు రుణం రూ. 2 లక్షలు సిఏఎఫ్ ద్వారా లక్ష రూపాయలు మహిళా సంఘాల సొంత నిధులతో క్యాంటీన్ ప్రారంభించడం జరిగిందన్నారు. చిట్కుల్ గ్రామానికి చెందిన భరత మాత వెలుగు గ్రామైక్య సంఘం చెన్నకేశవ గ్రూపు నుండి 6 మంది సభ్యులు క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశం సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఆమె కోరారు. కార్యక్రమంలోఅదనపు డిఆర్‌డిఓ జంగారెడ్డి, డిపిఎం జయశ్రీ, ఏపిఎం శ్రీనివాస్, సీసీలు నవీన్, రాధిక పాల్గొన్నారు.

# వ్యక్తిని కొట్టి చంపిన కేసులో ఇద్దరు అరెస్టు

**తూప్రాన్ సెప్టెంబర్ 9 (జనం సాక్షి):**

దొంగతనం చేయడానికి వచ్చాడని అనుమానంతో ఒక వ్యక్తిని కొట్టి బైక్‌పై తీసుకెళ్తున్న క్రమంలో పారిపోతు చనిపోయిన సంఘటనలో ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శివంపేట మండలం గోమారం గ్రామంలో గత కొద్ది రోజులుగా గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని దొంగతనం చేయడానికి వచ్చాడని అనుమానంతో ఈనెల 4 న రాత్రి అదే గ్రామానికి చెందిన గంగిరెడ్డి తిరుపతిరెడ్డి వంటిముక్కల మణికంఠ గౌడ్ల అనుమానాస్పద వ్యక్తిని తీవ్రంగా కొట్టి దొంగతనాలు ఎక్కడెక్కడ చేశావంటూ బైక్పై అతని తీసుకెళ్తున్న క్రమంలో బైక్‌పై నుండి దూకడంతో తీవ్ర గాయాలు చనిపోయాడు. ఈ సంఘటనలో గంగిరెడ్డి తిరుపతిరెడ్డి వంటిముక్కల మణికంఠ గౌడ్‌లను అరెస్టు చేసి రిమాండ్కు పంపినట్లు ఎస్పీ చెప్పారు. విలేకరుల సమావేశంలో తూప్రాన్ డిఎస్పి వెంకట్ రెడ్డి సిఐ రంగాకృష్ణులు పాల్గొన్నారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
10 సెప్టెంబర్ 2024

# మారనున్న ఆలయ, పట్టణ రూపురేఖలు

- ఆలయ విస్తరణ పనుల అనుమతి కోసం శృంగేరి వెళ్లిన విప్
- రహదారి వెడల్పు కోసం గెజిట్ జారీ చేసిన ప్రభుత్వం





**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి/వేములవాడ, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** రాష్ట్రంలోనే అతి పెద్ద శైవ క్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయం అభివృద్ధి,రహదారి వెడల్పుతో రూపురేఖలు త్వరలోనే మారనున్నాయి. రాష్ట్ర బడ్జెట్లో ఆలయ అభివృద్ధి పనుల కోసం రూ. 50 కోట్లు కేటాయించగా పనులు చేపట్టడంలో భాగంగా శృంగేరి పీఠం అనుమతుల కోసం ప్రభుత్వం అది శ్రీనివాస్, ఆలయ ఈవో, స్తపతి, సీఎం ఓఎస్డితో కలసి శృంగేరి వెళ్లారు. మూలవాగు నుండి ఆలయ ప్రధాన రహదారి వెడల్పు కోసం ప్రభుత్వం రెండు రోజుల క్రితం గెజిట్ జారీ చేసింది. ఆలయ,పట్టణ అభివృద్ధి 2 సమాంతరంగా జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో రాజన్న ఆలయానికి రాజకీయ ప్రముఖులు, విఐపిలు, రావాలంటే తమ పదవులు పోతాయన్న భావనతో ఇటువైపు కన్నెత్తి చూసేవారు కాదు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా పిదప తొలి సిఎం గా కెసిఆర్ స్వామి వారిని దర్శించుకున్న అనంతరం, రాజకీయ ప్రముఖులు, విఐపిల తాకిడి పెరిగిపోయింది. మాజీ సిఎం రాజన్న ఆలయంతో పాటు పట్టణ అభివృద్ధికి ఏట బడ్జెట్ లో రూ100 కోట్లు కేటాయిస్తనని, అనుబంధ ఆలయమైనా నాంపల్లి గుట్ట అభివృధి చేస్తానని రాజన్న సాక్షిగా హామీ ఇచ్చారు. రాజన్న ఆలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో ఆలయం విస్తరణ కొరకు 35 ఎకరాల గుడి చెరువును పూడ్చివేచి చెరువు నిర్మాణం కొరకు రైతుల భూములు కొనుగోలు చేశారు.బద్ది పోచమ్మ ఆలయం ఇరుకుగా వుందని ఆలయం చుట్టు వున్న 36 ఇండ్ల స్థలం ఎకరం సేకరించారు.ఆనాటి ప్రభుత్వం ఆలయ,పట్టణ అభివృధి కొరకు విటీడీఏ ను ఏర్పాటు చేసినప్పటికి దానికి నిధులు కేటాయింపు చేయకపోవడంతో అభివృధి ఆమడ దూరంలోనే ఆగిపోయింది.

**ఆలయ, పట్టణ అభివృద్ధిపై విప్ ఆది ప్రత్యేక దృష్టి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం రాజన్న ఆలయ,పట్టణ అభివృధిపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు.ఆలయం,పట్టణం సమాంతరంగా అభివృద్ధి చెందే విధంగా ప్రణాళికలు రూపొందించుకున్నారు. ఉమ్మడి జిల్లా మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు ల సహకారంతో ఇటీవల జరిగిన రాష్ట్ర బడ్జెట్లో రూ.50 కోట్లు కేటాయింపు చేయించారు. ముందుగా రాజన్న ఆలయ విస్తరణ పనులు చేపట్టేందుకు శృంగేరి పీఠాధిపతుల సూచనల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో నమూనా చిత్రాలు తీసుకొని విప్ శృంగేరి వెళ్లారు. మూలవాగు బ్రిడ్జీ నుండి రాజన్న ఆలయం వరకు మొదటి దశలో రహదారి విస్తరణ త్వరలో జరగనుంది. ప్రస్తుతం ఆలయం వరకు ప్రధాన రహదారి 20 నుండి 30 ఫీట్లు ఉండడంతో పాదచారులకు, వాహనదారులు పలు ఇబ్బందులు పడుతున్నారు. రహదారి విస్తరణ 86 ఫిట్లుగా చేయడం కోసం గెజిట్ ప్రచురించారు. రహదారి ఇరుపక్కల ఇండ్ల యజమానులకు ప్రభుత్వ నిబంధనల మేరకు నష్ట పరిహారం చెల్లించన్నున్నారు. రహదారి విస్తరణతో భక్తుల, వాహనదారుల ఇబ్బందులు తొలగనున్నాయి.

**ప్రారంభమైన పోచమ్మ ఆలయ పనులు..**

రాజన్నను దర్శించుకున్న భక్తులు అధిక శాతం శ్రీ బద్దిపోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం ఆనవాయితీ. అమ్మవారికి భక్తులు బోనాల మొక్కులు సమర్పించడం జరుగుతున్న క్రమంలో ఆలయం ఇరుకుగా ఉండడంతో పలు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని ఉద్దేశంతో గత ప్రభుత్వము ఎకరం స్థలము భూ సేకరణ చేయగా ఇటీవల రూ .20 కోట్ల నిధులు విప్ మంజూరు చేయించారు. దీంతో పోచమ్మ ఆలయ అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయి.

**ఆలయ,పట్టణ అభివృద్ధి పై విప్ ప్రత్యేక దృష్టి**

రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రత్యేక దృష్టి సారించారు. రాజన్నలయానికి భక్తుల రద్దీ పెరుగుతున్న క్రమంలో భక్తులకు సరైన సౌకర్యాలు లేకపోవడం,గత కాంగ్రెస్ ప్రభుత్వంలో రెండు మార్లు ఆలయ చైర్మన్ గా వ్యవహరించిన ప్రభుత్వ విప్ శ్రీనివాస్ రాజన్న ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. గత ప్రభుత్వం రంగురంగుల బ్రోచర్లతో హంగామ చేసినప్పటికీ అభివృద్ధి మాత్రం జరగకపోవడం వల్ల ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా జిల్లా మంత్రుల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆలయ అభివృద్ధికి నిధులు తీసుకురావడంలో సఫలీకృతమయ్యారు. ఇప్పటికే ఆలయంలో విఐపి బ్రేక్ దర్శనాలు ఏర్పాటు చేయగా కార్తీకమాసం నుంచి నిత్యాన్నదాన ట్రస్ట్ ప్రారంభించేందుకు మంత్రి పొన్నం,విప్ ఆది సిద్ధమయ్యారు. రాజన్న ఆలయ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అంటూ విప్ ముందు కు వెళుండటంతో రాజన్న భక్తులు పట్టణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**మరిన్ని నిధులు కేటాయిస్తేనే...**

రాజన్న ఆలయ, పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్లో రూ.50 కోట్లు కేటాయించినప్పటికీ మరిన్ని నిధులు కేటాయింపు చేస్తేనే అభివృద్ధి అనుకున్న స్థాయిలో త్వరితగెత్తిన పూర్తవుతున్న భావన భక్తులు, పట్టణ ప్రజలలో నెలకొంది.యాదాద్రి ఆలయాన్ని అభివృద్ధి తరహాలో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి చేసే విధంగా చొరవ తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

## రాజన్న ఆలయ అభివృద్ధి పనులకు శృంగేరి వెళ్లిన ప్రభుత్వ విప్, సీఎంవో ఓఎస్డి

**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** వేములవాడ శ్రీ రాజ రాజేశ్వరస్వామి వారి ఆలయ అభివృద్ధి విస్తరణ పనుల అనుమతులకు శృంగేరి పీఠం శ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వామి, పీఠాధిపతి శ్రీ విధిశేఖర భారతి స్వాముల వార్లను సోమవారం ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, సీఎంవో ఓఎస్డి వేముల శ్రీనివాసులు,ఆలయ ఈవో వినోద్ రెడ్డి పీఠాధిపతులను కలిసి వారి ఆశీర్వాదం తీసుకొని ఆలయ అభివృద్ధి నమూనా చిత్రపటాలను చూపించారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ గత రెండు నెలల క్రితం శృంగేరి పీఠనికి వెళ్ళిన క్రమంలో ఆలయ విస్తరణపై పీఠాధిపతులతో చర్చించినపుడు ఆలయ నమూనాతో రావాలని వారు తెలుపగా సోమవారం శృంగేరి పీఠం శ్రీ జగద్గురు భారతి తీర్థ మహా స్వాముల వారికి, పీఠాధిపతి శ్రీ విధుశేఖర భారతి స్వామివారిని కలిసి వారికి ఆలయ విస్తారణ నమూనాలను చూపెట్టి వారి సూచనలు,సలహాల అనుగుణంగా ఆగమ శాస్త్రాన్ని అనుసరించి విస్తరణ చేపట్టడం కోసం అనుమతులు కోరామన్నారు.వారు పలు సందేహాలకు తగు సూచనలు సలహాలను ఇస్తూ శుభమని ఆలయ విస్తరణకు ముందుకు వెళ్లాలని ఆదేశాలించరన్నారు. త్వరలోనే శ్రీ జగద్గురులు శ్రీ రాజ రాజశ్వర ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ఆలయంలోని ఇతరత్ర అభివృద్ధి పనులకు అక్కడికక్కడే తగు సూచనలు సలహాలు ఇస్తామన్నారు.వారి వెంట దేవాదాయ శాఖ స్థపతి వల్లీనాయకం,శృంగేరి పీఠం తెలంగాణ భాధ్యులు రాధాకృష్ణ ,రాజన్న ఆలయ ఈఈ రాజేష్,ఆలయ ప్రధాన అర్చకులు నమలికొండ ఉమేష్ శర్మ, చంద్రగిరి శరత్ శర్మ,డిఈ రఘునందన్, అసిస్టెంట్ స్థపతి గణేష్ ,ఇంజనీర్ అసిస్టెంట్ జి అంజయ్య పాల్గొన్నారు.

## ట్యాపింగ్ భుజంగరావుపై మరో కేసు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ అదనపు ఎస్పీ భుజంగరావుపై మరో కేసు నమోదైంది. కూకట్పల్లిలోని ఓ భూమి వివాదంలో కలుగజేసుకున్నారని భుజంగరావుపై ఆరోపణలున్నాయి. కూకట్పల్లి ఏసీపీగా ఉన్నప్పుడు తమని బెదిరించారని ఆయనపై కొందరు సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతిని కలిసి ఫిర్యాదు చేశారు. సీపీ ఆదేశాలతో ఈవోడబ్ల్యూ పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపడతామని చెప్పారు.

## 4 కోట్ల రూపాయల యూపిఐ సైబర్ మోసాల పాల్పడిన
# 13 సభ్యుల ముఠా అరెస్ట్




**శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి) :** బజాజ్ ఎలక్ట్రానిక్ సంస్థను నిలువునా ముంచేస్తూ యూపిఐ క్యూఆర్ కోడ్ ను బాసటగా చేసుకొని సైబర్ నేరాలకు పాల్పడుతున్న 13 సభ్యులు ఉన్న రాజస్థాన్ ముఠాను సైబరాబాద్ పోలీసు అధికారులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించిన ఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. క్రైమ్ విభాగం డిసిపి కె. నరసింహ వెల్లడించిన వివరాల ప్రకారం... సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తూ సైబర్ నేరాలలో ఆరితేరిన కొందరు రాజస్థాన్ యువకులు హైదరాబాద్ కు విచ్చేసి వివిధ ప్రాంతాలలోని బజాజ్ ఎలక్ట్రానిక్స్ షోరూంలను సందర్శించి అత్యంత ఖరీదైన ఎలక్ట్రానిక్ ఉపకరణాలను ధర చేసి అనంతరం రాజస్థాన్ లోని తమ అనుచరుల ద్వారా షోరూం క్యూఆర్ కోడ్కు అమౌంట్ ను ట్రాన్స్ఫర్ చేసి సదరు ఎలక్ట్రానిక్ ఉపకరణాన్ని బయటకి తీసుకెళ్లి నచ్చిన ధరకు అమ్మేసి వచ్చిన సొమ్మును ముఠాలోని సభ్యులంతా తలా కొంత పంచుకున్నారు. అనంతరం ఫ్రాడ్ లెంట్ కంప్లైంట్ రిక్వెస్ట్ క్రింద కంప్లైంట్ ను రిజిస్టర్ చేసి చెల్లించిన సొమ్మును తిరిగి తమ ఖాతాలోకి మళ్లించుకోవడం జరుగుతుంది. ఈ తతంగమంతా ఒక పక్కా ప్రణాళిక ప్రకారం కొనసాగిస్తూ ఇప్పటికే సైబరాబాద్, హైదరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో ఎన్నో సైబర్ నేరాలకు పాల్పడడం.. సైబరాబాద్ కు సంబంధించి ప్రధానంగా కెపిహెచ్బి, మాదాపూర్, నార్సింగి పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు బజాజ్ ఎలక్ట్రానిక్ షో రూంలను ఇదే తరహా మోసం చేస్తూ పలు కేసులలో కీలక భూమిక ను పోషించిన ముఠాకు సంబంధించి వేర్వేరు ప్రాంతాలలో ఒకే రకమైన కేసులు నమోదు కావడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో శంషాబాద్ సిసిఎస్ పోలీసు అధికారులు కేపిహెచ్బి, మాదాపూర్ పోలీసులతో కలిపి పలు బృందాలను ఏర్పాటు చేసి కేసు వివరాలను సమీకరించగా ఇందులో లభించిన విశ్వసనీయ సమాచారం మేరకు 13 మంది నిందితులను అదుపులోకి తీసుకొని విచారించగా తీగలాగితే డొంకంతా కదిలినట్లు కేసు గుట్టు రట్టయిందన్నారు. అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన వారిలో సోమ్ రాజ్, సునీల్, లక్రాం, శర్వాన్, సోమ్ రాజ్, శివలాల్, రమేష్, శర్వాన్, పప్పురాం, శర్వాన్, రాకేష్, రమేష్, అశోక్ కుమార్ తదితరులు ఉండగా వారి వద్ద నుండి 1.62 లక్షల రూపాయల నగదు, 50 లక్షల రూపాయల విలువచేసే ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకోవడంతోపాటు ఇప్పటివరకు వివిధ సైబర్ నేరాల ద్వారా 4 కోట్ల రూపాయల కుంభకోణాలకు పాల్పడినట్లు డిసిపి నరసింహ వెల్లడించారు. ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకొని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి పర్యవేక్షణ మేరకు క్రైమ్ విభాగం డిసిపి నరసింహ నేతృత్వంలో సిసిఎస్ విభాగం ఏసిపి లు శశాంక్ రెడ్డి, కలింగరావు మార్గదర్శకంలో శంషాబాద్ సిసిఎస్ విభాగం డిఐ పవన్, కెపిహెచ్బి డిఐ, నార్సింగ్ డిఐ లు ప్రత్యేక చొరవతో కేసును పోలీసులు చేదించడం జరిగిందని, ఇందుకు వారిని సైబరాబాద్ సిపి అవినాష్ మహంతి ప్రత్యేకంగా అభినందించడం జరిగిందని డిసిపి వివరించారు.

## దళిత బాలికలపై కిడ్నాప్, అత్యాచారానికి గురైన కేసులో డిఐజి చౌహాన్ విచారణ




**గద్వాల నడిగడ్డ, సెప్టెంబర్ 9 (జనం సాక్షి) :** రెండు రోజుల క్రితం దళిత కులానికి ఇద్దరు మైనర్ బాలికపై కిడ్నాప్, అత్యాచారానికి గురైన కేసులో సోమవారం డిఐజి చౌహాన్ పరిశోధన అధికారిగా విచారణ జరిపి నిందితులకు శిక్ష పడేలా చేయాలని అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన డీఐజీ జిల్లాలో పోలీస్ అధికారులతో కేసు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈనెల 6న జరిగిన త్రివరమైన లైంగిక అత్యాచారం కేసును సమీక్షించారు. ఈ కేసులో ఇప్పటివరకు జరిగిన పురోగతిని జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు డిఐజికి వివరించారు. గద్వాల రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ తో కూడిన ఒక రేప్, ఫోక్సో కేసు నమోదు అయిందని ఇందులో ఇద్దరు యువకులు గద్వాల పట్టణంలో నీ ప్రైవేటు ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు మైనర్లను వారి గ్రామ పరిసరాల నుండి మోటార్ సైకిల్ పై కిడ్నాప్ చేసిన తర్వాత పట్టణంలోని ఒక గదిలో బంధించి అత్యాచారాన్ని పాల్పడ్డారని అలాగే మరుసటి రోజు వారు మరో నలుగురితో కలిసి గ్రామంలో సంచరించి బాధితుల తల్లిదండ్రులను తీవ్ర భయాందోళన గురి చేశారని అందుకు సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదయింది. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ కేసు యొక్క సున్నితత్వం త్రీవ్రత దృశ్య కేసును సూక్ష్మంగా పరీక్షించాలని పకడ్బందీగా లోతైన దర్యాప్తు కోసం విజయవంతమైన ప్రాసిక్యూషన్ నిర్ధారిస్తూ వేధింపులకు పాడిపడిన వారికి వీలైనంత త్వరగా శిక్ష పడేందుకు కేసు దర్యాప్తు అధికారి డిఎస్పీ సత్యనారాయణ కు సూచనలు చేశారు. మల్దకల్ మండలం బిజ్జారం గ్రామానికి చెందిన వడ్డే తిరుమలేష్, చౌదర్పల్లి కి చెందిన పిల్లి రంజిత్ కుమార్, కోరి గోపాల్, రెండవ రైల్వే గేట్ కు చెందిన తెలుగు నరేష్, షేర్ అల్లి వీధికి చెందిన కమ్మరి నరసింహ, భవాని నగర్ కు చెందిన వడ్ల అభిషేక్ లను నిందితులుగా గుర్తించినట్లు, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చేసి అటువంటి నేరాలకు పాల్పడిన వారిని కఠిన శిక్షల యొక్క తీవ్రత ద్వారా వారి గుండెల్లో గుబులు పుట్టించడం జరుగుతుందని డిఐజి జోహాన్ తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు 'అల్ఫోర్స్' నరేందర్‌రెడ్డి వాటర్ డిస్పెన్సర్ బహూకరణ



**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** సమాజంలో సేవచేయడం వల్ల తృప్తి తో పాటు గుర్తింపు లభిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా. వి. నరేందర్ రెడ్డి ముకరాంపురలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వాటర్ డిస్పెన్సర్ బహుకరించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవ చేయడం చాలా గొప్పగుణమని ఇతరులకు చేయుతనివ్వచ్చని, తోటి వారికి సహాయం అందించినట్లవుతుందని తెలిపారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సేవా భావానికి సమయం కేటాయించాలని ప్రతి ఒక్కరు కనీస కర్తవ్యంగా సమాజానికి బాసటగా నిలచి అభివృద్ధి పర్చాలని కోరారు. అల్ఫోర్స్ విద్యాసంస్థలు నాణ్యతమైన విద్యతో పాటు అంకితభావంతో సేవలను అందిస్తున్నదని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. ఇందుకు నిదర్శనం పలు సేవా కార్యాక్రమాలని ప్రతిఒక్కరు ఎటువంటి భేదాభావం లేకుండా సమాజాహితానికి ముందుండాలని కోరారు. అందులో భాగంగానే సోమవారం రోజు కరీంనగర్ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వాటర్ డిస్పెన్సర్ ను బహుకరించడం జరిగిందని తెలిపారు. ఈ సేవతో విద్యార్థులకు పరోక్షంగా సేవను అందించిన వారవుతామని తెలిపారు. త్వరలో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, అదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలలో బరిలో ఉంటున్నారని పట్టభద్రుల సంక్షేమమే లక్ష్యంగా ఈ ఎన్నికలలో పోటీ చేస్తున్నామని అదేవిధంగా పరిష్కారం కాని సమస్యలు ఎన్నో ఉన్నాయని ముఖ్యంగా జీవనోపాధి సమస్య, కనీస వేతనం, మౌలిక సదుపాయలు తదితర అంశాలు ప్రధానంగా ఉన్నాయని తెలిపారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సత్యవర్ధన్ మాట్లాడుతూ అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి సేవాభావ విషయంలోనూ అగ్రస్థానంలో ఉంటానని సహాయం చేస్తుంటారని ప్రశంశించారు. మొట్టమొదటి సారిగా ఎన్నికల రణరంగంలోకి పోటీలో నిలబడుతున్న వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ.. ఘనవిజయం సాధించాలని ఆక్షాంక్షించారు. విద్యార్థుల పట్ల ఉదార స్వభావాన్ని చూపిన నరేందర్ రెడ్డి ని ప్రిన్సిపాల్, సిబ్బంది ఆప్యాయంగా సన్మానించి ముందస్తుగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.



## బీసీ కమిషన్ చైర్మన్‌గా నిరంజన్ బాధ్యతలు

**హైదరాబాద్, సెప్టెంబర్ 9 (జనంసాక్షి) :** బీసీ కమిషన్ చైర్మన్‌గా కాంగ్రెస్ సీనియర్ నేత నిరంజన్ బాధ్యతలు తీసుకున్నారు. సభ్యులుగా రాపోలు జయప్రకాశ్, తిరుమలగిరి సురేందర్, బాలలక్ష్మిలు సోమవారం ప్రమాణ స్వీకారం చేశారు. ఖైరతాబాద్ లోని కమిషన్ కార్యాలయంలో జరిగిన ఈ పదవీ ప్రమాణ స్వీకారానికి రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తోపాటు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వీ.హనుమంత రావు, బీసీ కమిషన్ అధికారులు హాజరయ్యారు. వీరిని మంత్రి తదితరులు అభినందించారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన సిపి ఆనంద్

**హైదరాబాద్, సెప్టెంబర్ 9(జనంసాక్షి) :** హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన సివి ఆనంద్ సిఎం రేవంత్ రెడ్డిని సోమవారం కలిశారు. మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ కలిశారు. బాధ్యతలు తీసుకునేముందు కలియడం విశేషం. ఇటీవలే ఆయన కమిషనర్‌గా నియమితులయ్యారు. ఇంతకాలం ఎసిబి డిజిగా ఉన్నారు.

## పారమిత హెరిటేజ్ పాఠశాలలో ఘనంగా క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావోత్సవ వేడుకలు




**కరీంనగర్ బ్యూరో, సెప్టెంబర్ 09 (జనం సాక్షి) :** కొత్తపల్లి మండలంలోని పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలలో సోమవారం రోజు క్రీడా సాంస్కృతిక గృహాల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. పాఠశాల క్రమశిక్షణ లో భాగంగా విద్యార్థులను ఆజాద్, బోస్, ఝాన్సీ, తిలక్ అనే నాలుగు గృహాలు గా విభజించి వాటికి హౌస్ మాస్టర్, కో హౌస్ మాస్టర్, కెప్టెన్, వైస్ కెప్టెన్లను నియమించి విద్యార్థులను వాటిలో భాగం చేసి హౌస్ వారిగా పోటీలను నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు గృహాల వారిగా కవాతు ను నిర్వహించి, అతిధులకు గౌరవ వందనం చేశారు. హౌస్ మాస్టర్స్ గృహాల వారిగా పతాకాలను ఎగరవేసి, వారి బృందాన్ని పరిచయం చేశారు. విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ క్రీడాగృహాలు విద్యార్థులలో క్రమశిక్షణ, బృందాలుగా కలిసి పనిచేయడం, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా. ఇ. ప్రసాదరావు తెలిపారు. పాఠశాల డైరెక్టర్ టి.యస్.వి. రమణ నూతనంగా ఎన్నికైన హౌస్ కెప్టెన్, వైస్ కెప్టెన్లచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ ప్రసూన, రశ్మిత, అనుకర్ రావు, వి.యు.యం.ప్రసాద్, రమణ, వినోద్ రావు, హన్మంతరావు, ప్రోగ్రాం హెడ్ గోపీకృష్ణ, సమన్వయకర్తలు రబీంద్ర పాత్రో, భవాని, సరిత, హౌస్ కన్వీనర్స్ పావని, యస్.రాజు , సాంస్కృతిక సమన్వయకర్త సుష్మ, హౌస్ మాస్టర్లు, హౌస్ కెప్టెన్లు. పి.ఈ.టి.లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

GAYATRI BANK गायत्रि बैंक గాయత్రి బ్యాంక్
THE GAYATRI CO-OPERATIVE URBAN BANK LTD.
(Regd. No. MSCS/CR/1290/2019, RBI License No. UBD: Hyd.AP/26P/24-05-2000) Multi State Co-Operative Bank
# 7-1-72,73,74, Gayatri Towers, Near Tahasil Chowrasta, Jagtial-505 327 (Dist.) Telangana State.

AUDITED FINANCIAL STATEMENT OF BALANCE SHEET FOR THE YEAR 2023-24. FORM - 'A'
Amount in Rupees

| LIABILITIES | SCHEDULE NO | AS ON 31-03-2024 | AS ON 31-03-2023 |
|---|---|---|---|
| Paid up share Capital | 1 | 66,12,10,514.00 | 58,34,39,317.00 |
| Reserves & Surplus | 2 | 62,23,79,038.33 | 53,32,03,156.84 |
| Deposits | 3 | 1475,95,26,283.39 | 1321,65,49,072.41 |
| Borrowings | 4 | 0.00 | 0.00 |
| Other Liabilities & Provisions | 5 | 61,25,19,164.27 | 62,82,04,502.18 |
| TOTAL LIABILITIES | | **1665,56,34,999.99** | **1496,13,96,048.43** |

| ASSETS | SCHEDULE NO | AS ON 31-03-2024 | AS ON 31-03-2023 |
|---|---|---|---|
| Cash Balance | 6 | 53,49,89,574.00 | 52,85,88,666.00 |
| Balances with Banks & Call Money | 7 | 69,15,42,516.90 | 71,11,48,759.89 |
| Investments | 8 | 433,52,65,237.00 | 363,02,52,056.00 |
| Loans & Advances | 9 | 1050,80,54,653.70 | 947,44,31,833.71 |
| Fixed Assets | 10 | 31,30,39,086.91 | 26,34,13,522.21 |
| Other Assets | 11 | 27,27,43,931.48 | 35,35,61,210.62 |
| TOTAL ASSETS | | **1665,56,34,999.99** | **1496,13,96,048.43** |
| Off-Balance Sheet Items | 12 | 21,04,24,659.93 | 16,32,97,525.33 |
| Significant Accounting Policies and Notes Accounts forming part of Financial Statements | 18 &19 | | |

PROFIT & LOSS ACCOUNT FOR THE YEAR 2023-24. FORM - 'B'
Amount in Rupees

| INCOME | SCHEDULE NO | 2023-24 | 2022-23 |
|---|---|---|---|
| Interest Earned | 13 | 131,95,77,964.59 | 116,03,87,116.44 |
| Other Income | 14 | 15,92,08,670.46 | 14,74,58,155.90 |
| TOTAL | | **147,87,86,635.05** | **130,78,45,272.34** |

| EXPENDITURE | SCHEDULE NO | 2023-24 | 2022-23 |
|---|---|---|---|
| Interest expended | 15 | 80,32,97,885.46 | 69,97,34,849.50 |
| Operating expenses | 16 | 38,42,96,878.10 | 37,10,83,281.65 |
| Provisions and contingencies | 17 | 6,67,48,000.00 | 4,61,30,000.00 |
| TOTAL | | **125,43,42,763.56** | **111,69,48,131.15** |
| Profit Before Tax | | 22,44,43,871.49 | 19,08,97,141.19 |
| Provision for taxation/ Tax Liability | | 7,03,78,738.00 | 6,65,71,409.00 |
| Net Profit For The year (After tax) | | 15,40,65,133.49 | 12,43,25,732.19 |
| Add Profit balance brought forward from previous year | | - | - |
| Balance of Profit carried forward to Balance Sheet for appropriation | | **15,40,65,133.49** | **12,43,25,732.19** |

Sd/- Chief Executive Officer, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Director, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Director, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- Chairman, The Gayatri Co-Op Urban Bank Ltd.,
Sd/- D.Siva Nageswara Rao & Co., Chartered Accountants

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370